అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సోమవారం 27-01-2025

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 338 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50

అరుణపతాకమా..రెడ్ సెల్యూట్



సీపీఐ(ఎం) జెండాను ఎగురవేసిన మాజీ ఎంపీ మిడియం బాబురావు

12లో..

ఆకట్టుకున్న చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బీవీ రాఘవులు





బీజేపీ మనుగడ హిందూత్వ..కార్పొరేట్లపైనే

సరళీకరణ విధానాలు, సామాజిక అణచివేతపై పోరు

కాషాయ కుయుక్తులను ఐక్యంగా తిప్పికొట్టాలి

- స్వతంత్ర బలాన్ని పెంచుకోవాలి
- వామపక్షాల ఐక్యత కీలకం : సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో పార్టీ సమన్వయకర్త ప్రకాశ్ కరత్

సంగారెడ్డి నుంచి బి.వి.యన్.పద్మరాజు

హిందూత్వ సిద్ధాంతం, కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడటమనే రెండు స్థంభాల మీద ఆధారపడి బీజేపీ మనుగడ సాగిస్తోందని సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, ఆ పార్టీ సమన్వయకర్త ప్రకాశ్ కరత్ వ్యాఖ్యానించారు. విశాల ప్రజా ఉద్యమాల ద్వారా వాటిని ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. వీటితోపాటు సరళీకరణ ఆర్థిక విధానాలు, సామాజిక అణచివేత, కుల వివక్షపై పోరాడాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. స్వతంత్ర బలాన్ని పెంచుకోవటంతోపాటు వామపక్షాల ఐక్యత కోసం కృషి చేయాలని సూచించారు. సంగారెడ్డి పట్టణం (సీతారాం ఏచూరి నగర్, మల్లు స్వరాజ్యం ప్రాంగణం)లో కొనసాగుతున్న సీపీఐ (ఎం) నాలుగో రాష్ట్ర మహాసభలు ఆదివారం నాటికి రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా జి.నాగయ్య, పోతినేని సుదర్శన్, టి.జ్యోతి, జాన్‌వెస్లీ, ఎమ్‌డీ అబ్బాస్ అధ్యక్షవర్గంగా నిర్వహించిన ప్రతినిధుల సభలో ప్రకాశ్ కరత్ ప్రారంభోపన్యాసం చేశారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను ఆయన ఈ సందర్భంగా సోదాహరణంగా వివరించారు. గత మూడేండ్లుగా అంతర్జాతీయ స్థాయిలో పలు మార్పులు సంభవించాయని తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధాలను ప్రస్తావించారు. ఇతర దేశాలు, ప్రజలందరూ శాంతిని కోరుకుంటున్న ప్రస్తుత తరుణంలో అమెరికా మాత్రం ఇజ్రాయిల్‌కు మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో మన భారత ప్రభుత్వం కూడా ఇజ్రాయిల్‌కు మద్దతునివ్వటం శోచనీయమని అన్నారు. ఇప్పుడు అమెరికాలో అధికారాన్ని చేపట్టిన ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అనే నినాదాన్ని ఇవ్వటం ద్వారా ఆర్థికంగా, రాజకీయంగా, వాణిజ్యపరంగా ఇతర దేశాలపై ఆధిపత్యాన్ని చెలాయించేందుకు ప్రయత్నిస్తున్నారని ...12లో



ప్రశ్న ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుంది

ప్రాణత్యాగాలు చేసేదివారే..

రోజుకోపార్టీ మారే వాళ్లు విమర్శిస్తే భయపడాల్సిన అవసరం లేదు 12లో.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సౌహార్ద సందేశం


CPIM

కార్మికుల విరాళాలతోనే మహాసభ

భవిష్యత్ ఉద్యమాల కోసం స్కీం వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికుల చందాలు

చారిత్రాత్మక వేతన ఒప్పందాలు చేయడంలో విజయవంతం 12లో.

ఆహ్వాన కమిటీ చైర్మెన్ చుక్కరాములు




హిందూత్వ అంటే.. హిందువుల సంక్షేమం కాదు

బీజేపీ భావజాలాన్ని నిరోధించాలి

మూఢ విశ్వాసాన్ని పెంచేలా కుట్రలు

కాషాయపార్టీ ప్రమాదాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఐక్య పోరాటాలు : సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో కార్యదర్శి తమ్మినేని



సంగారెడ్డి నుంచి బొల్లె జగదీశ్వర్

అఖిల భారత స్థాయిలో బీజేపీ ప్రమాదకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా బీజేపీతోనే ప్రమాదమని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ఎనిమిది ఎమ్మెల్యే సీట్లు, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది ఎంపీ సీట్లు గెలిచిందని గుర్తు చేశారు. బీజేపీని ఫాసిస్టు ఆర్‌ఎస్‌ఎస్ నడుపుతున్నదని చెప్పారు. అది మన దేశాన్ని హిందూత్వ దేశంగా మార్చాలని భావిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక పోరాటం చేస్తామన్నారు. సంగారెడ్డి పట్టణంలోని సీతారాం ఏచూరి నగర్, మల్లు స్వరాజ్యం ప్రాంగణం (గోకుల్ గార్డెన్స్)లో కొనసాగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభల్లో రెండో రోజైన ఆదివారం తమ్మినేని రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి రావడం బీజేపీకి ఒక సాధనం మాత్రమేనని అన్నారు. ఇండియాను హిందూత్వ దేశంగా మార్చడమే ఆ పార్టీ అసలు లక్ష్యమన్నారు. మనుధర్మాన్ని, కులధర్మాన్ని, సనాతన ధర్మాన్ని అమలు చేయటం ద్వారా అది దేశాన్ని మధ్యయుగాల నాటికి తీసుకెళ్తుందని చెప్పారు. ప్రజల్లో మూఢవిశ్వాసాలు పెంచేలా కుట్రలు పన్నుతోందని అన్నారు. బీజేపీ చెబుతున్న హిందూత్వ అంటే హిందువుల సంక్షేమం గురించి ఆలోచించడం కాదని విశ్లేషించారు. ప్రజాతంత్ర ఉద్యమాలను ముఖ్యంగా కమ్యూనిస్టులను దెబ్బకొట్టడమే దాని లక్ష్యమని చెప్పారు. ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించడం తమ కర్తవ్యమని అన్నారు. అంతవరకే పరిమితం కాకుండా బీజేపీ భావజాలాన్ని ప్రజల్లోకి వెళ్లనీయకుండా సాంస్కృతిక రంగంలో విశేష కృషి ... 2లో

CPIM

ఓపెన్ వర్సిటీ విద్యార్థులకూ ఫీజు రీయింబర్స్‌మెంట్

త్వరలోనే అన్ని అధ్యాపక ఖాళీల భర్తీ

ప్రొఫెసర్ల రిటైర్‌మెంట్ వయసు 65కి పెంచే యోచన

రాష్ట్రాల హక్కుల్ని కాలరాస్తున్న కేంద్రం

యూజీసీ ద్వారా వీసీల నియామకానికి యత్నం

ఇది రాజ్యాంగంపై దాడే..పద్మ అవార్డుల్లోనూ రాష్ట్రానికి అన్యాయం : అంబేద్కర్ విగ్రహావిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదివే పేద విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపచేస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామనీ, త్వరలోనే అన్ని అధ్యాపక ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ఆదివారంనాడిక్కడి అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విశ్వవిద్యాలయంలో నాలుగు నూతన భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయస్సును 65 ఏండ్లకు పెంచడాన్ని పరిశీలిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తున్నదనీ, యూజీసీ ద్వారా యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్ల నియమించాలని ...11లో

దేశ ప్రజల చూపు చంద్రవంచ వైపు..

వ్యవసాయాన్ని పండుగగా మార్చాం

కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు : ముఖ్యమంత్రి

వివరాలు 2లో

ఘణతంత్రం



జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

జాతీయ యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శించిన ప్రధాని మోడీ

అమరవీరులకు నివాళి

వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ఢిల్లీలోని రాజ్‌పథ్‌లో (కర్తవ్య పథ్) ఘనంగా నిర్వహించారు. తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధాని మోడీ జాతీయ యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శించి, అమరవీరులకు నివాళులర్పించారు. ఆయనతో పాటు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సైనిక అధికారులు హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కూడా పాల్గొన్నారు. ఢిల్లీలోని వీధి మార్గంలో జరిగే ...11లో

హుస్సేన్‌సాగర్‌లో అగ్ని ప్రమాదం

11లో..

రెండు బోట్లలో చెలరేగిన మంటలు..

'భారతమాత ఫౌండేషన్' మహా హారతి కార్యక్రమంలో బాణసంచా పేలి ఘటన

కూటి కోసం వలసొచ్చి

ఒకే కుటుంబంలోని నలుగురు మృతి

ఆటోలను ఢీకొన్న లారీ

11లో..

వన్ షాట్.. టూ బర్డ్స్ | ఎలక్ట్రిక్ షాక్ | అటు ఆర్టీసీ.. ఇటు ఎలక్ట్రిసిటీ

మోడీ సర్కార్ మాయాజాలం సామాన్యంగా లేదు. ప్రభుత్వరంగ సంస్థల జోలికి వస్తే ప్రజా తిరుగుబాటు తప్పదని గ్రహించి, వాటిని అలాగే వదిలేసి, ప్రయివేటు, కార్పొరేట్లకు అనుకూలంగా విధాన నిర్ణయాలు తీసుకుంటున్నారు.

దేశంలో ఆర్టీసీలను అలాగే ఉంచేసి, వాటిలోకి విద్యుత్ అద్దె బస్సుల్ని ప్రవేశపెట్టి, కోట్ల రూపాయల సర్కారు సబ్సిడీలు ఇస్తూ దొడ్డి తోవలో ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలకు అప్పగించేస్తున్నారు. విద్యుత్ సంస్థల జోలికి వస్తే, ఉద్యోగుల మెరుపుదాడి తప్పదని గ్రహించి, వాటిని అలాగే ఉంచేసి, క్లీన్ అండ్ గ్రీన్ పునరుత్పాదక ఇంధనం పేరుతో కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. దీనికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తందానా అంటుంది. ఏకంగా దాదాపు లక్ష ఎకరాల భూమిని అప్పనంగా కార్పొరేట్లకు అప్పగించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేసింది. ఆర్టీసీలకు విద్యుత్ బస్సుల్ని తయారుచేసుకొనే అవకాశం ఇవ్వలేదు. టీజీజెన్‌కో వంటి ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు 'పునరుత్పాదక' అవకాశం ఇవ్వలేదు. రెంటి కథా ఒకటే. ఇప్పుడు ఆర్టీసీతో పాటు ప్రభుత్వ విద్యుత్ సంస్థల్ని కాపాడుకోవాల్సిన తక్షణ బాధ్యత ప్రజలు, ఉద్యోగుల ఐక్య పోరాటాలపైనే ఆధారపడి ఉంది. మరోసారి 2000 సంవత్సరం నాటి విద్యుత్ ఉద్యమ స్ఫూర్తిని పొందాల్సిన తరుణం ఆసన్నమైంది. ఉపేక్షిస్తే రెండు సంస్థల ఉనికీ ప్రశ్నార్థకంలోకి వెళ్లడం తథ్యం! అది ఇతర సంస్థలకు విస్తరించేందుకు ఎంతో సమయం పట్టదని గ్రహించడం అనివార్యం!!

విద్యుత్ బస్సులతో ఆర్టీసీకి ముప్పు

యుద్ధానికి సిద్ధమవుతున్న కార్మికసంఘాలు



విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రయివేటుపరం చేయొద్దంటూ ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆందోళనల బాట పట్టాయి. ఆర్టీసీలను నేరుగా ప్రయివేటీకరిస్తే, కార్మికులు, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నదని భావించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్య నియంత్రణ పేరుతో విద్యుత్ బస్సుల్ని తెరమీదికి తెచ్చాయి. ఈ బస్సుల్ని తయారుచేసేది వందశాతం ప్రయివేటు సంస్థలే. ఎలక్ట్రిక్ బస్సుల్ని ...11లో


ఎస్ఎస్ఆర్ శాస్త్రి

పొంచిఉన్న 'పునరుత్పాదక' ముప్పు

కాలుష్యం పేరుతో కార్పొరేట్లకు అప్పగించే యత్నం

సంఘటితంగా ఉన్న విద్యుత్‌రంగాన్ని విచ్ఛిన్నం చేయడం కేంద్రంలోని మోడీ సర్కారుకు సవాలుగా మారింది. ఆ శక్తిని ఎదుర్కోలేక దొడ్డితోవ మార్గాలను వెతుకుతోంది. ఆయాచితంగా 'పునరుత్పాదక ఇంధనం' అనే ఆయుధం లభించింది. ఇప్పుడున్న సిస్టంను టచ్ చేయకుండానే విద్యుత్‌రంగాన్ని మొత్తంగా కార్పొరేట్లకు అప్పగించేందుకు చకచకా పావులు కదులుతున్నాయి. రెండు ...11లో





పాలమూరును ఎండబెట్టింది నువ్వు కాదా..?

- పథకాలు ఇవ్వాలంటే దరఖాస్తులు అవసరమా ?
- కలెక్టర్లతో తమ్ముడికి సలాం కొట్టిస్తున్నావ్ : సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం

నవతెలంగాణ-గజ్వేల్

పాలమూరు జిల్లా ఎండిపోవడానికి సీఎం రేవంత్ రెడ్డి, మారిన పార్టీల ప్రభుత్వాలే కారణమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. 'కేసీఆర్ హయాంలో పాలమూరు ఎండిపోయిందని' సీఎం రేవంత్ రెడ్డి కొస్గి మండలం చంద్రవంకలో చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం ముగింపు అభినందన సభకు ఆయన హాజరై మాట్లాడారు. కొడంగల్‌లో ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని, దమ్ము ధైర్యం ఉంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీల వల్లనే పాలమూరు పూర్తిగా ఎండిపోయిందని, రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఆకుపచ్చగా పాలమూరును తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. ఈ విషయంలో పాలమూరులో దైవంగా కొలిచే గురుమూర్తి గుడి వద్దకు సీఎం రేవంత్ రెడ్డి వస్తే తాను కూడా వస్తానని, దీనిపై చర్చకు సిద్ధమని స్పష్టంచేశారు. కేసీఆర్ హయాంలో పాలమూరులో ప్రాజెక్టులు నిర్మించి ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించామన్నారు. రైతులకు బేడీలు వేయించి జైల్లో పెట్టించిన ఘనత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు సీఎంకు లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్తుంది తప్ప చేతలు కాదన్నారు. రైతు రుణమాఫీకి రెండు లక్షల కోట్లకు పైగా చెక్కును సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు అందించారని, డమ్మీ చెక్కులిచ్చిన చరిత్ర ఆయనకే దక్కిందని విమర్శించారు. రాష్ట్రంలో మరో 10 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. ప్రభుత్వ పథకాలను అందించేందుకు ధరఖాస్తులు తీసుకొని చేతులు దులిపేసుకుంటున్నారని, మళ్లీ మళ్లీ దరఖాస్తులు తీసుకుంటూ కార్యాలయాల చుట్టూ తిప్పుతూ జిరాక్స్ సెంటర్లకు గిరాకీ తెచ్చి పెడుతున్నారని ఆరోపించారు. ఒక్క ఇందిరమ్మ ఇల్లుగాని, ఒక రేషన్ కార్డ్ అయినా ఇచ్చావా అని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిపోయిందని చెప్తున్న సీఎం.. హైదరాబాద్‌కు ఎందుకు 20 టీఎంసీల నీరు తీసుకెళ్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో 400 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. సొంత తమ్ముడికి కలెక్టర్లతో సలాం కొట్టిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నా రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఆయన మంత్రా, ఎమ్మెల్యేనా, ఏమైనా జెడ్పీటీసీనా అని, మీ తమ్ముడు వస్తే కలెక్టర్లు వచ్చి ఎందుకు సమాధానం చెప్పాలన్నారు. 50 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్, టీడీపీ పాలనలో కేవలం ఐదు మెడికల్ కాలేజీలు వస్తే, పదేండ్ల కేసీఆర్ పాలనలో 32 మెడికల్ కాలేజీలు తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చెరువులో.. అదృశ్యమైన విద్యార్థి మృతదేహం

- 20న ఇంటి నుంచి హాస్టల్‌కు బయల్దేరిన విద్యార్థి
- హాస్టల్‌లో బ్యాగ్ పెట్టి గుట్టుచప్పుడు కాకుండా బయటికి..

నవతెలంగాణ-మునిపల్లి

గురుకుల పాఠశాల నుంచి అదృశ్యమైన ఓ విద్యార్థి.. చెరువులో విగతజీవిగా కనిపించాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాలలో జరిగింది. మునిపల్లి ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ మండలం అంతసాగర్ గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి చిన్న కుమారుడు మహేందర్ రెడ్డి లింగంపల్లి గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ (బైపీసీ) రెండో సంవత్సరం చదువుతున్నాడు. కాగా, సంక్రాంతి పండుగ సెలవుల్లో ఇంటికి వచ్చిన మహేందర్.. ఈనెల 20న తిరిగి హాస్టల్‌కు వెళుతున్నానని ఇంట్లో చెప్పి బయలుదేరాడు. లింగంపల్లి హాస్టల్‌కు వచ్చి గుట్టుచప్పుడు కాకుండా వెంట తెచ్చుకున్న లగేజ్ బ్యాగ్ హాస్టల్‌లోని తన రూమ్‌లో పెట్టి ఎవ్వరికి చెప్పకుండా హాస్టల్ నుంచి వెళ్ళిపోయాడు. రెండ్రోజుల తర్వాత ఓ అధ్యాపకుడు మహేందర్‌రెడ్డి తండ్రికి ఫోన్‌చేసి పరీక్షలు ఉన్నాయి మీ అబ్బాయిని హాస్టల్‌కు పంపండి అని చెప్పాడు. దాంతో ఆ విద్యార్థి తల్లిదండ్రులు షాక్‌కు గురై.. జనవరి 20నే తమ కుమారుడు హాస్టల్‌కు వచ్చాడని.. మీరు రాలేదని ఎలా అంటున్నారని అధ్యాపకులను ప్రశ్నించారు. వెంటనే లింగంపల్లి గురుకుల పాఠశాలకు చేరుకొని హాస్టల్ రూమ్‌లో పరిశీలించగా.. వెంట తెచ్చుకున్న బ్యాగ్ హాస్టల్లోనే ఉన్నది. దాంతో బంధుమిత్రులకు ఫోన్లు చేసి ఆరా తీయగా ఆచూకీ లభించలేదు. ఈక్రమంలో ఈనెల 23న మునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విద్యార్థి ఆచూకీ కోసం తనిఖీలు చేపట్టే క్రమంలో సదాశివపేట పట్టణంలోని ఓ చెరువులో ఆ విద్యార్థి మృతదేహం లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

హిందూత్వ అంటే.. హిందువుల సంక్షేమం కాదు

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని సూచించారు. ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోతే దాని భావజాలం ఓడినట్టు కాదన్నారు. ప్రజల్లో సనాతన ధర్మ భావజాలం ఉందని గుర్తు చేశారు. దాన్ని పోగొట్టేందుకు పార్టీ శ్రేణులు విస్తృతంగా పనిచేయాలని కోరారు. మతోన్మాదాన్ని ఎదుర్కొనేందుకు లౌకికవాదాన్ని సమర్థించే పార్టీలు, శక్తులు, సంఘాలు, మేధావులందర్నీ కలుపుకుని పోవాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అందుకవసరమైన విశాల ఐక్య వేదికను ఏర్పాటు చేయాలన్నారు. ఇది రాజకీయ కర్తవ్యంగా ఉండాలనీ, ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

నయా ఉదారవాద విధానాలపై పోరాడాలి

కేంద్రంతోపాటు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సరళీకృత ఆర్థిక విధానాలనే ఆయా ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని తమ్మినేని ఈ సందర్భంగా విమర్శించారు. ఆ రెండింటితోపాటు ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా ఆయా విధానాలను సంపూర్ణంగా సమర్థిస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్, వైసీపీ, టీడీపీ వంటి ప్రాంతీయ పార్టీలు రాజకీయ అవసరం కోసం వాటిని కొన్నిసార్లు సమర్థిస్తున్నాయనీ, మరికొన్ని సార్లు వ్యతిరేకిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నపుడు ప్రజా సమస్యలను పరిష్కరించని బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలు అంశాలపై విమర్శిస్తున్నదని చెప్పారు. లగచర్ల పోరాటంలో సీపీఐ (ఎం) విజయం సాధించిందన్నారు. ప్రజా సమస్యలపై కలిసి పని చేద్దామంటూ బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారనీ, అయితే ఆ పని చేయాలంటే బీజేపీ మతోన్మాదం పట్ల వారి వైఖరేంటో స్పష్టం చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు.. బీజేపీ విధానాలను విమర్శించకపోవడం రాష్ట్రానికి ప్రమాదమని హెచ్చరించారు. ఈ విషయాన్ని ఆ పార్టీలు గుర్తించడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రధాన శత్రువు బీఆర్ఎస్, బీఆర్ఎస్‌కు శత్రువు కాంగ్రెస్‌గా ఉందని చెప్పారు. బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను కలుపుకునిపోవడానికి, వాటిని ఒక వేదికమీదకు తేవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. బీజేపీని విమర్శించడంతోపాటు ప్రజాసమస్యలపై స్పందించే తీరు ఆధారంగానే కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్ల తమ వైఖరి ఉంటుందని వివరించారు. టీడీపీ, జనసేన బీజేపీతో కలిసి ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయన్నారు. ఇక్కడ కూడా ఆ మూడు పార్టీలు కలిసే ఉంటాయని చెప్పారు. బీఎస్పీ దేశంలో, ఇక్కడ ఐక్యంగా పనిచేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. మత ఘర్షణలను ఉపయోగించుకుని ఎంఐఎం ఏడు ఎమ్మెల్యే స్థానాలను గెలిచిందని అన్నారు. ముస్లిం మైనార్టీ మతోన్మాదం కూడా ప్రమాదమని వ్యాఖ్యానించారు. అయితే హిందూ మతోన్మాదంతో పోలిస్తే ముస్లిం మతోన్మాద ప్రమాదం తక్కువగా ఉంటుందని చెప్పారు. ముస్లింలు దేశంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. కానీ హిందూ మతోన్మాదం పేరుతో బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉందని అన్నారు. అందుకే బీజేపీ, ఎంఐఎంను ఒకే గాటన కట్టలేమని చెప్పారు. సీపీఐతో కలిసి పనిచేయాలని అనుకుంటున్నామని అన్నారు. అయితే ఎన్నికల సమయంలో కలిసి పోటీ చేసే పరిస్థితి ఉండడం లేదనీ, భవిష్యత్తులో అది నెరవేరాలని చెప్పారు. వామపక్ష ఐక్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కి చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను నిర్మించే దిశగా మహాసభల్లో చర్చించాలని పిలుపునిచ్చారు.

దేశ ప్రజల చూపు 'చంద్రవంచ' వైపు

- వ్యవసాయాన్ని పండుగగా మార్చాం
- పరిశ్రమలు వస్తుంటే బీఆర్ఎస్ కండ్లు మండుతున్నాయి
- విద్యా ఉద్యోగాల్లో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెడతాం
- సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు అంకితం
- కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు : ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి
- ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దేశ ప్రజల చూపు తెలంగాణ వైపు మళ్లేలా పథకాలను ప్రారంభించి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచామని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను, కొత్త రేషన్ కార్డులను లబ్దిదారులకు సీఎం అందజేశారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూ.11.80కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2023 దాకా కొడంగల్‌కు జరగాల్సిన స్థాయిలో న్యాయం జరగలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తమ చిత్తశుద్ధిని నిరూపించు కుంటున్నామని అన్నారు. పదేండ్లుగా పక్కా ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజాధనాన్ని లూటీ చేసి కోట్లాది రూపాయలను బీఆర్ఎస్ నాయకులు వెనకేసుకున్నారని విమర్శించారు. విద్యా ఉద్యోగాల కల్పనలో అగ్రభాగాన నిలిచా మని, అధికారంలోకి రాగానే 55,163 మందికిపైగా ప్రభుత్వ ఉద్యోగాలిచ్చినట్టు తెలిపారు. కొడంగల్ గడ్డమీది నుంచి గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తాను ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించాలని పని చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు కండ్లుమండి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమికి విత్తనం ఎంత అనుబంధమో.. రైతులకు సంక్షేమ పథకాలు సైతం అంతే అనుబంధంగా ఉంటాయని అన్నారు.

వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దే..

గిట్టుబాటు ధర, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని అన్నారు. గతేడాది ఆగస్టు 15న 25 లక్షల మంది ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేసినట్టు తెలిపారు. ఇలా రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదని అన్నారు. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచామని, ఏడాదికి ఎకరాకు రూ.12వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున రైతు భరోసాను చెల్లించ బోతున్నట్టు చెప్పారు. ఇవాళ ఆదివారం కాబట్టి రైతుభరోసా డబ్బులు జమకావని, అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని స్పష్టం చేశారు. అలాగే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు చొప్పున 10 లక్షల కుటుంబాలకు ఇవ్వనున్నట్టు తెలిపారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి

ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదని ఎన్నికల వాగ్దానాలను అమలుచేస్తూ నిరూపించు కున్నామని సీఎం తెలిపారు. గత పదేండ్లలో పేదలకు ప్రభుత్వ ఇండ్లు రాలేదని అన్నారు. గ్రామాల్లో ఎవరికైనా డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు వచ్చాయా అని ఆయన ప్రశ్నించారు. పేదలు ఇల్లు నిర్మించుకుంటే రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేండ్లపాటు రేషన్‌కార్డులు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. బడుగు,బలహీన వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించి పేదల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్ ధరలను నియంత్రిస్తూ రూ.500కే గ్యాస్ పంపిణీ చేసేలా నిర్ణయం చేశామన్నారు. ఆలయాలకు వెళ్ళాలన్నా, పోవాలన్నా రవాణా చార్జీలతో ఇబ్బందులు పడుతున్న మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా కోటి 23 లక్షల మందికి ప్రయాణ భారం తగ్గించామని తెలిపారు. ఆర్టీసీకి రూ.4000 కోట్లు చెల్లించామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అంటేనే కాంగ్రెస్ గుర్తుకు వస్తుందన్నారు. అందుకే రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకుపైగా నిర్మించి పేదల సొంతింటి కల నిజం చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ,మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ,తిరుపతిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కాళేశ్వరం మూడేండ్లకే కూలింది..

పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేయలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేండ్లకే కూలిందని అన్నారు. కాళేశ్వరం కూలిపోయినా..

ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. ప్రాజెక్టులు, పరిశ్రమల కోసం భూ సేకరణ చేస్తుంటే.. ప్రజలకు మాయమాటలు చెప్పి రెచ్చగొడుతున్నారని అన్నారు. కుటుంబం అంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదని స్పష్టంచేశారు. కేసీఆర్ తన కుటుంబానికి, బంధువులకు పదవులు ఇచ్చారని, కేసీఆర్ కుమార్తె ఎన్నికల్లో ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ చేశారని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రతిపక్ష నాయకునిగా ఉండి అసెంబ్లీకి రాని పరిస్థితి ఉందని, బాధ్యత నిర్వర్తించనప్పుడు ఆ పదవిలో ఎందుకని ప్రశ్నించారు.

కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

- పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలి
- రుణమాఫీ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ : సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వాహనాల ర్యాలీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొత్త వ్యవసాయ మార్కెట్ విధానం రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) తెలంగాణ కమిటీ డిమాండ్ చేసింది. పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టంతో పాటు రుణమాఫీ చట్టాన్ని చేయాలని కోరింది. ఈ డిమాండ్లతో ఎస్కేఎం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నుంచి ఇందిరాపార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభకు ఎస్కేఎం రాష్ట్ర కన్వీనర్ పశ్యపద్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానం పూర్తిగా రైతాంగాన్ని దెబ్బతీసేదిగా ఉందని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయ మార్కెట్లను తొలగించి భారీ ఎత్తున పంటలను సేకరించే కార్పొరేట్ కంపెనీలకు అవకాశం కల్పించడం ఈ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానం ఉద్దేశమని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ధ్వంసం చేసే ఆలోచనతో కేంద్ర పాలకులు తీసుకువచ్చిన విధానమిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక మూడు చట్టాలను తిరిగి దొంక తిరుగుడు పద్ధతుల్లో అమలు చేసేందుకే ఈ విధానాన్ని తీసుకొస్తున్నారని విమర్శించారు.

ఈ విధానంలో నెలకు 6 కిలోల బియ్యాన్ని రేషన్‌షాపుల ద్వారా అందించే ఆలోచన లేదని తప్పుపట్టారు. వ్యవసాయ మార్కెట్లను రైతుల దగ్గరకు తీసుకురాకుండా ఉన్న మార్కెట్లను తొలగించి అదానీ, అంబానీల ద్వారా ధాన్యం సేకరించాలనే ఆలోచన రైతు వ్యతిరేకమైందని చెప్పారు. కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కూడా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానాన్ని రద్దు చేసే వరకు అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలబడాలని కోరారు.

ఫిబ్రవరి 8, 9 తారీకులలో ఎంపీలకు విజ్ఞాపన పత్రాలు అందజేస్తూ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయటానికి పార్లమెంటులో చర్చించమని కోరుతామనీ, మార్చి 5 నుంచి 13 వరకు నిరంతర సామూహిక ధర్నాలను నిర్వహిస్తామని గ్రామస్థాయి వరకు ఉద్యమాన్ని తీసుకెళ్లటానికి ప్రయత్నాలను ముమ్మరం చేస్తామనీ దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని నిరంతరం కొనసాగించాలని జాతీయ కౌన్సిల్లో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కేఎం నాయకులు విస్సా కిరణ్, కన్నెగంటి రవి, ఎస్ వెంకట్ రెడ్డి, సంధ్య, అనురాధ, అరుణ, హరిత, నరేంద్ర ప్రసాద్, నరసింహులు, శంకర్, భిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.కాంతయ్య, కార్మిక సంఘాల నేత కొండల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి పర్యటనలో ఉద్రిక్తత

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఘర్షణ
- పోలీసుల లాఠీచార్జి
- ఎమ్మెల్యే పల్లాపై కోడిగుడ్లు, టమాటాలు, రాళ్లతో దాడి
- ఉద్రిక్తతతో కార్యక్రమానికి మంత్రి గైర్హాజరు

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణ సమీపంలోని ఎర్రకుంటతండాలో ఆదివారం నిర్వహించిన ప్రభుత్వ పలు పథకాల ప్రారంభోత్సవ సభలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణ తలెత్తి ఒకరిపై ఒకరు కుర్చీలతో దాడి చేసుకున్నారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. ఒక దశలో ఏం జరుగుతుందో తెలియని స్థితిలో పోలీసులు విచ్చలవిడిగా లాఠీని ఝులిపించారు. దాంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. దాంతో పరిస్థితి అనుకూలంగా లేదని తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాలేదని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఆదివారం జనగామ జిల్లా ఎర్రకుంటతండాలో నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొనాల్సి ఉంది. మంత్రి గ్రామానికి రానుండటతో ఆ గ్రామంలోని బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. కాగా, కార్యక్రమానికి మంత్రి రాకముందే స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తండాకు వచ్చారు. ఈ క్రమంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ శ్రేణులను విడిచిపెట్టాలని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. దాంతో అప్పటికే ఆ కార్యక్రమం వద్దనున్న కాంగ్రెస్ శ్రేణులు సైతం నినాదాలు చేశారు. ఆగ్రహించిన ఇరు పార్టీల శ్రేణులు కుర్చీలు విసిరి వేసుకోవడంతో ఘర్షణ మొదలైంది. దాంతో పోలీసులు వారిపై లాఠీచార్జి చేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు పోలీసులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. దాంతో అక్కడున్న మైక్‌ను తీసుకొని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడేందుకు ప్రయత్నిస్తుండగా.. ఆయనపై ఒక్కసారిగా కోడిగుడ్లు, టమాటాలు, రాళ్లు విసిరారు. ఈ దాడిలో ఎమ్మెల్యే తప్పించుకోగా అక్కడే ఉన్న ఒక జర్నలిస్టుకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుందని గమనించిన పోలీసులు.. ఎమ్మెల్యేను అక్కడినుంచి బలవంతంగా తీసుకెళ్లి కారులో పంపించేశారు. అనంతరం అక్కడున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అక్కడి నుంచి వెళ్లగొట్టడంతో పరిస్థితి సర్దుమణిగింది. ఈ ఉద్రిక్తత పరిస్థితుల్లో మంత్రి రాకపోవడంతో అక్కడున్న అధికారులు నామమాత్రంగా కార్యక్రమాన్ని నిర్వహించి ముగించారు.

మండలానికో ఊరంటే ఏడాదైనా పూర్తి కావు

- ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మండలానికో ఊరు పేరిట ప్రభుత్వ పథకాలను అమలు చేయడం ప్రజలను మోసం చేయడమేననీ, ఈ రీతిన అమలు జరిపితే 60 ఏండ్లైనా పూర్తికావని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. "మండలానికి ఒక గ్రామంలోనే మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచిందా? "అందరికీ అన్నీ" మాట మరిచి, నేడు "కొందరికే కొన్ని" పేరిట మభ్యపెడితే కాంగ్రెస్ నయవంచనను తెలంగాణ ప్రజలు క్షమించరు. ఎన్నికలప్పుడు అబద్ధపు హామీలను ప్రచారం చేసి "వన్ ఇయర్" తరువాత "వన్ విలేజ్" అనడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే. ప్రతిపక్షంగా ఇంకో నాలుగేండ్లు ఓపిక పట్టడానికి మేము సిద్ధం. కానీ ఏరు దాటక తెప్ప తగలేసే మీ ఏడాది దగా పాలన చూసిన తర్వాత ఆగడానికి ప్రజలు మాత్రం సిద్ధంగా లేరు. పథకాలు రాని గ్రామాల్లో ప్రజలు తిరగబడతారు" అని కేటీఆర్ హెచ్చరించారు.

మంద కృష్ణకు కేటీఆర్ శుభాకాంక్షలు

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. "అణగారిన వర్గాల ధిక్కారానికి ప్రతీకగా నిలిచి, తన రాజీలేని పోరాటంతో సామాజిక న్యాయ సాధన కోసం ఉద్యమిస్తున్న మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం ఆయా వర్గాలకు దక్కిన గౌరవం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

వెలువడినది

ఒకే దేశం ఒకే పరీక్ష
ఒకే దేశం ఒకే భాష
ఒకే దేశం ఒకే రేషన్
ఒకే దేశం ఒకే విద్య...
ఇవేగాక రాజకీయంగా ...
అదో పరంపర ఫార్ములా.
ఒకే దేశం - ఒకే మతం
ఒకే దేశం - ఒకే పార్టీ
ఫైనల్‌గా... ఒకే దేశం ఒకే నేత.. ఒకే మోడీ!!



జమిలి జపం - రాష్ట్రాలకు శాపం
తెలకపల్లి రవి
వెల: ₹15/- పేజీలు: 16

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్
సెల్: 9490099437, 9490099063
బ్రాంచీలు : హైదరాబాద్ - చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి (ఎస్.వి.కె), నల్గొండ, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్
For Online Purchase : Flipkart
website : www.navatelanganabooks.com
Fb Page : navatelanganapublishinghouse

రోల్‌మోడల్‌గా తెలంగాణ

- అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు
- 27 రోజుల్లో రూ.2 లక్షల రుణమాఫీ
- మహిళా సాధికారతకు సర్కార్ పెద్దపీట
- రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తితో ముందుకు : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నది. ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజాప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా నిలుస్తోంది. 2024 వర్షాకాలంలో రికార్డు స్థాయిలో 1.59 కోట్ల టన్నుల వరి ధాన్యం పండింది. దేశంలోనే తెలంగాణ అత్యధిక ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా నిలిచింది. ప్రభుత్వం తన మాటకు కట్టుబడి 27 రోజుల్లోనే రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసింది" అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం గవర్నర్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. "భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. రైతుల సంక్షేమం కోసం అవసరమైన సహాయ, సహకారాలు అందించడానికి వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోంది. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూర్చే రూ.500కే ఎల్పీజీ సిలిండర్ పథకం కింద రూ.433.2 కోట్ల సబ్సిడీని అందించింది. రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జీ) 1,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సంక్షేమ గురుకుల, హాస్టల్ విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచింది. దావోస్ సదస్సులో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ రికార్డు సృష్టించింది" అని గవర్నర్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రస్తావించారు. "స్వేచ్ఛ ప్రత్యేక హక్కుకాదు... అది బాధ్యత" అన్న అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, న్యాయం, సామరస్యం, అభివృద్ధి వైపు తెలంగాణ పయనిస్తోంది" అని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన పలువురు అధికారులకు ఈ సందర్భంగా గవర్నర్ పురస్కారాలు అందజేశారు.

అమరులకు సీఎం నివాళులు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సికింద్రాబాద్‌లోని అమరవీరుల సైనిక్ స్మారక్ వద్ద నివాళులర్పించి రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (హౌసింగ్) కార్యాలయం
నార్త్ డివిజన్, తెలంగాణ హౌసింగ్ బోర్డు, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్- 500038

సవరణ

నోటిఫికేషన్ నెం.114/ వేలం ప్రకటన/ఇఇ(ఎన్)/2025 తేది : 09.01.2025

ఇళ్ళు/ప్లాట్‌లకు అనుకుని ఉన్న 07 చిన్న విస్తీర్ణం/వాణిజ్య ప్లాట్ల డిస్పోజల్ కోసం 23-01-2025 తేదీన తెలుగు నవ తెలంగాణ దినపత్రిక (DIPR R.O. No.-9467-PP/CL/ADVT/1/2024-25, తేదీ: 22.01.2025)లో ప్రచురించబడిన వేలం నోటిఫికేషన్ కొనసాగింపుగా, వేలం కోసం పాక్షిక మార్పులు క్రింది విధంగా ఉన్నాయి.

క్ర. సం.	ప్రదేశం	ఇ.నెం./ప్లాట్ నెం.	స్థల విస్తీర్ణం చ.గ.లలో	అప్‌సెట్ ధర చ.గ.ల ప్రకారం
1	గచ్చిబౌలి	ఇ.నెం.49/ఎంఐజి దగ్గర, గచ్చిబౌలి	ఐటిపిలీ ఏరియా 95.62 సవరించిన ఏరియా 81.45 నివాసిత	1,50,000.00
2	కూకట్‌పల్లి	ఇ.నెం.651 ఐడబ్ల్యుఎస్ వెనుక వైపు, ఫేజ్-1 & 11 కెపిహెచ్‌బి	44.44 నివాసిత	1,25,000.00
3	బాలాజీనగర్	ఇ.నెం.ఎంఐజి 105 ఎదురుగా, ఓ.పి.నెం.4/7 & 4/8 బాలాజీనగర్	87.98 కమర్షియల్	1,25,000.00
4	బాలాజీనగర్	ఇ.నెం.ఎంఐజి 106 ఎదురుగా, ఓ.పి.నెం.5/9 & 5/10 బాలాజీనగర్	92.36 కమర్షియల్	1,25,000.00
5	భరత్‌నగర్	ఇ.నెం.113/హెచ్‌ఐజి/డూప్లెక్స్ దగ్గర, భరత్‌నగర్	94.44 నివాసిత	1,25,000.00
6	భరత్‌నగర్	ఇ.నెం.186/ఎంఐజి, 187/ఎంఐజి, 188/ఎంఐజి వెనుకవైపున, భరత్‌నగర్	55.25 నివాసిత	1,25,000.00
7	గచ్చిబౌలి	ఇంటి నెం.85, 86& 87 హెచ్‌ఐజి-ఏ ఎదురుగా, ఫేజ్-4, గచ్చిబౌలి	96.00 కమర్షియల్	1,50,000.00

DIPR R.O.No.9672-PP/CL/ADVT/1/2024-25, Dt: 26-01-2025

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (Hg)
నార్త్ డివిజన్: TGHB: హైదరాబాద్



ఐఅండ్‌పీఆర్ కమిషనర్ హరీశ్‌కు పురస్కారం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్. ఏస్.హరీశ్‌ను గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రత్యేక పురస్కారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనతోపాటు పలు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో విశేష కృషి జరిపినందుకు ఈ పురస్కారం అందజేశారు. అలాగే వివిధ విభాగాలలో అత్యుత్తమ సేవలందించిన 13 మంది అధికారులను గవర్నర్ సత్కరించారు. ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి, పలువురు సీనియర్ అధికారులు హరీశ్‌ను అభినందిచారు.



గవర్నర్ చేతుల మీదగా అవార్డును అందుకుంటున్న టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ.ముషారఫ్ ఫారూఖీ



ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను అభినందిస్తున్న ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా



రైల్వే రక్షక దళం నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

నిర్మలమ్మ ఏం చేస్తారో !?

బడ్జెట్‌లో ఊరట కోసం సామాన్యుల ఎదురుచూపులు



ధరాఘాతంతో బెంబేలెత్తుతున్న ప్రజానీకం
ఎదుగూ బొదుగూ లేని ఆదాయం
వెంటాడుతున్న నిరుద్యోగం
పన్నుల భారంతో కుదేలు

న్యూఢిల్లీ : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతుండగా సామాన్య ప్రజలు మాత్రం ఆమె ప్రకటించే 'ఊరట' చర్యల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. ఆకాశాన్ని తాకుతున్న ఆహార వస్తువులు...ముఖ్యంగా కూరగాయల ధరల్ని నేలకు దించాలని వారు కోరుకుంటున్నారు. అరకొర ఆదాయంతో బతుకు బండిని లాగుతున్న కుటుంబాలు ధరాఘాతంతో బాగా ఇబ్బంది పడుతున్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వారి వేతనాలు పెరగడం లేదు. మరోవైపు ఉద్యోగాల కోసం ఆశగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు నిరాశే ఎదురవుతుంది. చాలినన్ని ఉద్యోగాలు అందుబాటులో లేకపోవడమే దీనికి కారణం. గత కొద్ది నెలలుగా పేద, మధ్య తరగతి కుటుంబాలు వినియోగ వస్తువుల కొనుగోలును వాయిదా వేసుకోవడమో లేదా కుదించుకోవడమో చేస్తున్నాయి. ఫలితంగా కార్పొరేట్ సంస్థల ఆదాయం కూడా పడిపోతోంది.

దిగిరానంటున్న ద్రవ్యోల్బణం

బడ్జెట్‌లో పరిష్కారం చూపాల్సిన ఐదు కీలక అంశాలపై ఆర్థిక మంత్రి దృష్టి సారించాలని సామాన్యుడు కోరుకుంటున్నాడు. వాటిలో ముఖ్యమైనది ద్రవ్యోల్బణం. కూరగాయలు, వంట నూనెలు, పాల ధరలు పైపైకి ఎగబాకుతుండడంతో వంటింటి అవసరాలు తీరడం లేదు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా కూరగాయల ధరలు బాగా పెరుగుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం సుంకాలు పెంచడంతో వంట నూనెలూ సలసలా కాగిపోతున్నాయి. ఉత్పాదక వ్యయం పెరగడంతో పాలు కూడా ప్రియమయ్యాయి. పాల ధరను లీటరుకు ఒక రూపాయి మేర తగ్గిస్తున్నట్లు అమూల్ సంస్థ ఆదివారం చేసిన ప్రకటన కొంత ఊరట కలిగించేదే. బిస్కట్ల వంటి ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల ధరలు బాగా పెరగడంతో ఇటీవలి కాలంలో కుటుంబ బడ్జెట్ అంచనాలు తప్పుతోంది. ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల్లో పామాయిల్‌ను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఖర్చులు పెరగడంతో ధరలు పెంచక తప్పదని ఇప్పటికే పలు కంపెనీలు హెచ్చరించాయి. దిగుమతి సుంకాన్ని తగ్గిస్తే వంట నూనెల ధరలు కొంతమేర దిగివస్తాయి. కంపెనీల ఉత్పత్తి



వ్యయం కూడా తగ్గుతుంది.

పెరగని జీతాలు, వేతనాలు

కార్మికులు, జూనియర్ నుండి మధ్య శ్రేణి ఎగ్జిక్యూటివ్‌ల వరకూ వేతనాలు, జీతాల్లో పెరుగుదల నెమ్మదించడంతో వినియోగ వస్తువుల కొనుగోళ్లపై ఖర్చు తగ్గుతోంది. పట్టణ ప్రాంతాల్లో నెలవారీ జీతాలపై కాకుండా రోజువారీ వేతనాలపై ఆధారపడుతున్న వారి ఆదాయం గత 12 నెలల్లో కేవలం 3.4 శాతం మాత్రమే పెరిగిందని, అదే జీతాలు తీసుకునే వారి ఆదాయం 6.5 శాతం పెరిగిందని బ్రిటానియా సంస్థ తెలిపింది. పట్టణ కార్మికుల్లో రోజువారీ వేతనాలపై ఆధారపడే వారే సగం మంది కంటే ఎక్కువగా ఉంటారు. ఇంజినీరింగ్, తయారీ, ప్రాసెస్, మౌలిక సదుపాయాల కంపెనీల్లో పనిచేసే వారి వార్షిక ఆదాయ వృద్ధి రేటు 0.8 శాతం మాత్రమేనని ఫిక్కీ తెలిపింది. వినియోగ వస్తువుల అమ్మకాలు బాగా జరిపే పరిశ్రమల్లో పని చేసే వారి ఆదాయం 2019-23 మధ్య కేవలం 5.4 శాతం మాత్రమే పెరిగింది.

నెమ్మదించిన ఆర్థిక వృద్ధి

దేశాన్ని కుదిపేస్తున్న ఆర్థిక మాంద్యంపై కూడా నిర్మలా సీతారామన్ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మన దేశం 6.4 శాతం వృద్ధి రేటు సాధిస్తుందని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై (మూలధనపు వ్యయం) ప్రభుత్వం పెద్దగా ఖర్చు చేయకపోవడం కూడా ఆర్థిక వృద్ధి రేటు తగ్గడానికి కారణమవుతోంది. ప్రభుత్వం మూలధనపు వ్యయంపై నిధులు వెచ్చిస్తే సిమెంట్, స్టీల్, నిర్మాణ యంత్రాలకు డిమాండ్ పెరుగుతుంది. అప్పుడు ఫ్యాక్టరీల వినియోగ సామర్థ్యం పెరుగుతుంది. ఫలితంగా అవి మరిన్ని పెట్టుబడులు పెడతాయి. తయారీ, నిర్మాణ రంగంలో



ఉద్యోగాల కల్పన జరుగుతుంది.

ఉద్యోగాల కల్పనలో వైఫల్యం

దేశంలో ఉద్యోగ, ఉపాధి కల్పన కూడా నత్తనడక నడుస్తోంది. కోవిడ్ సమయంలో లక్షలాది మంది కార్మికులు తమ గ్రామాలకు వలస వెళ్లి వ్యవసాయ పనులు చేసుకున్నారు. వారంతా నేటికీ తిరిగి పట్టణాలు, నగరాలకు చేరలేదు. పట్టణ ప్రాంతాల్లో జీవన వ్యయం అధికంగా ఉండడం, పని దొరక్కపోవడం దీనికి ప్రధాన కారణం. లేబర్ ఫోర్స్‌లో చేరుతున్న వారికి ప్రభుత్వం సరైన ఉద్యోగాలు చూపలేకపోతోంది. మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడంతో పాటు ప్రైవేటు రంగం కూడా కార్మికులను ప్రోత్సహించే కార్యకలాపాలు చేపడితే పరిస్థితి మెరుగుపడుతుంది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మద్దతుగా కేంద్రం మరిన్ని ప్రోత్సాహకాలు అందించాల్సిన అవసరం కూడా ఉంది.

భారంగా మారిన పన్ను పోటు

స్వల్ప, మధ్య ఆదాయ వర్గాలపై పన్ను పోటు అధికంగా ఉంటోంది. జీఎస్టీ వంటి పరోక్ష పన్నుల విషయంలో ప్రభుత్వం పెద్దగా చేసేదేమీ ఉండదు. ఎందుకంటే వాటిపై కేంద్ర, రాష్ట్ర ఆర్థిక మంత్రులతో కూడిన జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకుంటుంది. కానీ వంట నూనెల వంటి అత్యవసరాలపై దిగుమతి సుంకాలను తగ్గించడం, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నుల్ని హేతుబద్ధీకరించడం వంటి చర్యల ద్వారా కొంత ఊరట కల్పించవచ్చు. దిగువ, మధ్య తరగతి వారిపై ఆదాయపన్ను భారాన్ని తగ్గించాల్సిన అవసరం కూడా ఉంది. ఈ డిమాండ్ ఎప్పటి నుండో వినిపిస్తోంది. ఆదాయపన్నును తగ్గిస్తే ప్రజల జేబుల్లో మరింత డబ్బు చేరుతుంది.

కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ కీలక అంశాలపై దృష్టి సారించి తమకు ఊరట కలిగించే చర్యలు చేపట్టాలని పేద, మధ్య తరగతి ప్రజలు కోరుకుంటున్నారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారి



లోకాయుక్త ఆఫీసులో..



టీజీపీఎస్సీలో..



టీఎన్జీఓలో..

అంతం కాదు ఆరంభం

భారమైనా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తాం

రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను అడ్డుకుంటాం
పదేండ్లు దోచుకుని ప్రజలను పట్టించుకోని బీఆర్ఎస్ :
నాలుగు సంక్షేమ పథకాల పంపిణీలో డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ-కొణిజర్ల/ ముదిగొండ

రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇది అంతం కాదని ఆరంభం మాత్రమేనని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో ప్రజాపాలన నాలుగు పథకాలు (ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు) ప్రారంభోత్సవ గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు పథకాలకు ప్రతేడాది రూ.45 వేల కోట్లు ఖర్చవుతాయని, భారమైనా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు వెనకడుగు వేయబోమని తెలిపారు. నాలుగు గోడల మధ్య కూర్చొని పథకాలు అమలు చేయబోమని, గ్రామ సభల ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. గ్రామ సభల్లో పేర్లు రాని లబ్దిదారులు అధైర్య పడొద్దని, సంక్షేమ పథకాలకు నిరంతరం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



పదేండ్ల పాటు పరిపాలించిన బీఆర్ఎస్.. ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేకపోకపోవడం సిగ్గు చేటన్నారు. పదేండ్లు ప్రజల నుంచి పన్నుల రూపంలో దోచుకొని దాచుకోవడం తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని తెలిపారు. పైగా మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని, అందరం కలిసి ఐక్యంగా అడ్డుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యంగానికి లోబడి ఉండాలని, రాజ్యంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలన్నారు.

పెండింగ్ రుణమాఫీ త్వరలోనే పూర్తి చేస్తాం

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రజలకిచ్చిన ప్రతి హామీని క్రమపద్ధతిలో అమలు చేస్తామని, పెండింగ్ రుణమాఫీ సైతం త్వరలో పూర్తి చేస్తామని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాలకు మోడల్ గ్రామంగా ఎంపికైన ముదిగొండ మండలం ఖానాపురంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ నాలుగు పథకాలను ఆయన లాంఛనీయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో.. పదేండ్ల నుంచి రేషన్ కార్డు లేక బియ్యాన్ని రూ.50 పెట్టి కొనుక్కుంటున్నామని గ్రామానికి చెందిన చెందిన ఓ మహిళ మంత్రి ముందు వాపోయారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డు లేని కుటుంబానికి తప్పకుండా కార్డులు అందజేస్తామని చెప్పారు. ఖానాపురం వంటి చిన్న గ్రామంలో నూతనంగా 107 ఇందిరమ్మ ఇండ్లు, 32 నూతన రేషన్ కార్డులు, 144 మంది రైతులకు రైతు భరోసా, 35 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందజేస్తున్నామన్నారు. ఉగాది నుంచి రేషన్ కార్డు లబ్దిదారులకు ప్రతి మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తామన్నారు.

భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన వెంటనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి రూ.15 వేలు పెట్టుబడి సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డా పి శ్రీజ, ఆర్డీవో నరసింహరావు, డీపీవో రాంబాబు, ట్రాన్స్ కో ఎస్ఈ సురేందర్, ముదిగొండ తహసీల్దార్ కె. సునీత ఎలిజిబెత్, ఎంపీడీఓ ఎస్.శ్రీధర్ స్వామి, ఖానాపురం గ్రామ మాజీ సర్పంచ్ మాలోజి ఉషా గోవింద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొట్ల నాగేశ్వరరావు, కొణిజర్ల పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిబద్ధ కమ్యూనిస్టు ఐలయ్య

ఆయన మరణం పార్టీకి తీరని నష్టం

కాసాని ఐలయ్య సంతాప సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్



నవతెలంగాణ-సుజాతనగర్

కాసాని కాదు.. కమ్యూనిస్టు ఐలయ్య అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, మాజీ ఎమ్మెల్యే సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సుదర్శన్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య శనివారం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ఆదివారం ఆయన మృతదేహాన్ని జిల్లాలోని సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. ఈ సందర్భంగా వెంకట్, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, సాయిబాబు తదితరులు ఆయన భౌతికకాయానికి నివాళు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో వెంకట్, జూలకంటి మాట్లాడారు. చరిత్రలో నిలిచిపోయే నాయకుల్లో కొద్దిమందికే స్థానం లభిస్తుందని, అందులో కాసాని ఒకరని అన్నారు. ఆయన మరణం ఈ ప్రాంత ప్రజలకే కాదు, పార్టీకీ తీరని లోటని తెలిపారు. 50 సంవత్సరాల్లో అనేక ఉద్యమాలు చేశారని, నేటి యువతకి ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. బతికున్నప్పుడు త్యాగం చేసినా, చనిపోయిన కూడా తన భౌతికకాయం ఏదో ఒక విధంగా ఉపయోగపడాలని మెడికల్ కళాశాలకు ఇవ్వటం కూడా అతి పెద్ద త్యాగమని చెప్పారు. ఇటువంటి నాయకులు నేటి సమాజానికి చాలా అవసరమని, నేటి రాజకీయ నాయకులు ఈయనను చూసి స్ఫూర్తి పొందాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. ఇండ్ల స్థలం, పోడు భూముల పోరాటాల్లో ఎనిమిది వేల ఎకరాలు భూమిని పేదలకు పంచారని గుర్తుచేశారు. సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు మాట్లాడుతూ.. నేటి తరంలో ఇలాంటి నాయకులు అరుదుగా కనిపిస్తారని, తన కోసం కాకుండా జీవితాంతం జనాల కోసం బతికిన ఒకే ఒక వ్యక్తి కాసాని అని అన్నారు. అనేక సమస్యలపై గుండె ధైర్యంతో పోరాడారని, తన మరణం కూడా జనాల కోసం పనిచేసే విధంగా ఉండాలని పరితపించిన వ్యక్తి అని కొనియాడారు. గొప్ప విప్లవకారుడని, నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా మాట్లాడుతూ.. ఈ ప్రాంతం లో పీడిత ప్రజల కోసం ఎల్లప్పుడూ జనం దగ్గరే ఉంటూ వ్యవసాయ కార్మికులు కూలి రేట్ల కోసం పోరాటాలు చేశారని అన్నారు. అనంతరం కాసాని ఐలయ్య భౌతికకాయంతో ప్రభుత్వ ఆస్పత్రి వరకు అంతిమయాత్ర నిర్వహించి ఆస్ప త్రిలో అప్పగించారు. ఈ సంతాప సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, అన్నవరపు కనకయ్య, గొర్రెల మేకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉడుత రవీందర్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతా రావు, వనమా రాఘవ, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, కంచర్ల చంద్రశేఖర్, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, జేబీ శౌరి, సొసైటీ డైరెక్టర్ మండే వీర హనుమంతరావు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, వీర్ల రమేష్, కొండపల్లి పవన్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కామన్వెల్త్ దేశాల్లో భారత్‌లోనే క్యాన్సర్ కేసులు అధికం



న్యూఢిల్లీ : కామన్వెల్త్‌లోని ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లోనే క్యాన్సర్ ఉనికి అధికంగా ఉంది. 2008-2018 మధ్య కాలంలో దేశంలో క్యాన్సర్ నిర్ధారణ అయిన రోగుల సంఖ్య 35 శాతం పెరిగింది. భారత్‌లో ప్రతి తొమ్మిది మందిలోనూ ఒకరు తన జీవితకాలంలో ఎప్పుడో ఒకప్పుడు క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము క్యాన్సర్లు సర్వసాధారణమై పోయాయి. ఇక్కడ ఆందోళన కలిగించే ముఖ్య విషయమేమంటే భారత్‌లో క్యాన్సర్ కేసుల సంఖ్య అంతర్జాతీయ సగటును కూడా దాటిపోయే అవకాశాలు కన్పిస్తున్నాయని లాన్సెట్ అంకాలజీలో ఇటీవల ప్రచురితమైన ఓ పత్రం తెలిపింది. 2020లో దేశంలో 1.39 మిలియన్లుగా ఉన్న క్యాన్సర్ రోగుల సంఖ్య ఈ ఏడాది చివరి నాటికి 1.57 మిలియన్లకు చేరుకుంటుందని పత్రం సహ రచయిత డాక్టర్ భావనా సిరోహీ తెలిపారు.మన దేశంలో క్యాన్సర్ కేసుల్లో సుమారు 40 శాతం వరకూ పొగాకు వినియోగం కారణంగా నమోదవుతున్నవే. పొగాకు వినియోగంతో ఊపిరితిత్తులు, నోరు, గొంతు క్యాన్సర్లు వచ్చే ప్రమాదం అధికంగా ఉంది. ఆహారం సరిగా తీసుకోకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల 10 శాతం కేసులు నమోదవుతాయని డాక్టర్ భావనా సిరోహీ చెప్పారు. ఆమె ఛత్తీస్‌గఢ్‌లోని నయా రాయపూర్‌లో వేదాంత మెడికల్ రిసెర్చ్ ఫౌండేషన్ వైద్య డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. యాభై ఆరు కామన్వెల్త్ దేశాల్లో క్యాన్సర్ మహమ్మారి ఉనికి కన్పిస్తోందని, 2008-2018 మధ్యకాలంలో ఈ దేశాల్లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య 35 శాతం పెరిగిందని కామన్వెల్త్‌లోని లాన్సెట్ అంకాలజీ కమిషన్‌లో ప్రచురితమైన పత్రం తెలియజేస్తూ ఇది ఆందోళన కలిగించే పరిణామమని చెప్పింది. ఆస్ట్రేలియా, కెనడా వంటి పెద్ద దేశాల్లోనూ, భారత్ వంటి అధిక జనాభా కలిగిన దేశాల్లోనూ, బార్బడాస్, బ్రూనై వంటి చిన్న దేశాల్లోనూ క్యాన్సర్ ఉనికి అధికంగా ఉందని, ఈ మహమ్మారిపై పోరాడేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఆ పత్రం సూచించింది.

120 మున్సిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదవీ కాలం ముగిసిన మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు సర్కార్ ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని 120 మున్సిపాల్టీలు, 9 కార్పొరేషన్లకు ఆదివారంతో పదవీకాలం ముగియనుండగా, కరీంనగర్ కార్పొరేషన్‌కు మాత్రం ఈనెల 28తో ముగుస్తుంది. కాగా నస్పూర్ మున్సిపాల్టీని మంచిర్యాలలో, కొత్తపల్లిని కరీంనగర్ కార్పొరేషన్ ప్రభుత్వం విలీనం చేసింది. ఈ క్రమంలో మిగతా 120 మున్సిపాల్టీలు, 10 కార్పొరేషన్లకు స్పెషల్ అధికారులను నియమించారు.. కొత్తగా ఎన్నికలు జరిగి, పాలక వర్గం అధికారం చేపట్టే వరకు వీరు ఆ పదవిలో కొనసాగనున్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి

తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి వీడియో సందేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాల ప్రారంభం సందర్భంగా ప్రజలకు సీఎం వీడియో సందేశమిచ్చారు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను పరిష్కరిస్తూ, ఇచ్చిన గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. పేద ప్రజలందరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను పెద్ద మనసుతో ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మినిమం చాలు మిత్రమా...

ఒక్కో బంధాన్ని
భుజం నుండి దింపేసుకోవాలి
ఎవరి దుఃఖాన్ని వారే
మోయడానికి అలవాటు పడాలిగా

ఒంటరి తనాన్ని
దేహం అంతా కప్పుకోవాలి
తడుము దామని వెతికినా
తన వారు దరికి రాని

రోజు వుండ వచ్చు

షాంపూ సాచెట్ దండలా వున్న
కాంటాక్ట్ లిస్ట్ ఖాళీ అయి
వెతికి వెతికి ఎంతో నొక్కినా
అందుబాటులో లేరని ఆన్సర్ రావొచ్చు

తెలికగా తేలిపోదాం

దిల్ కా తుకడాలను డిలీట్ చేయాలి
బాకీలు బంధాలు
మరో జన్మకు పోస్టింగ్ చేయలేం

మినిమలిజం నయా ఇజం
అతి తక్కువ అనుబంధాలతో
పొద్దు మాపును తోస్తూ

అంతిమ ప్రయాణానికి సిద్ధం అవ్వాలి


స్మాల్ పెగ్ చాలు మిత్రమా
నిద్రలో నిండా మునిగి పోతే
కొత్త కలలు మొలకెత్తు తాయి
మనసుకు మోహించడం
తగదు ఇంకా...

- దాసరి మోహన్, 9985309080




మత్స్యకార కులాల జీవన చిత్రణ

మత్స్యకార కులాలన్నీ చేపల వేటను వృత్తిగా చేసుకొని జీవిస్తున్నాయి. అలా చేపల వేట పైనే ఆధారపడ్డ కులాలు, వర్గాలు మన రాష్ట్రంలో చాలా ఉన్నాయి. ప్రాంతాలవారీగా గమనిస్తే అగ్నికుల క్షత్రియ, బెస్త, పల్లి, వాడబలిజ, జాలరి, గంగపుత్ర, వన్యకుల క్షత్రియ, బోయ, నెయ్యల, పట్టపుకాపు- ఇలా వివిధ పేర్లతో వీరిని పిలుస్తుంటారు. ఇందులో ఎవరికి వారికి ప్రత్యేకమైన జీవన విధానం, ఆచార వ్యవహారాలు, వృత్తిపరమైన అలవాట్లు, కట్టుబాట్లు ఉన్నాయి.



విశాఖపట్నం సముద్రతీరం అంతటా ఊళ్ళలో వాడబలిజలు ఎక్కువగా కనిపిస్తారు. వాళ్ల వృత్తి చేపలు పట్టడం. చేపలు పట్టే వాళ్ళని చాలా పేర్లతో పిలుస్తారు. ప్రధానంగా బెస్తలు, జాలర్లు అంటారు. వాడబలిజలు మాత్రం తమని తాము 'వాడోళ్లు' అనే చెప్పుకుంటారు. జాలర్లను వాళ్లకంటే కాస్త తక్కువ వాళ్ళుగా పరిగణిస్తారు. అనేక ఓడరేవులు, సువిశాలమైన సముద్ర తీర ప్రాంతంతో ఉన్న మన దేశంలో నౌకా నిర్మాణ కేంద్రాలు కూడా ఉండేటివి. ఆంగ్లేయుల నిర్బంధాలు- ఆంక్షల వల్ల అవన్నీ మూతబడ్డాయి. ఓడ నిర్మాణంలో పాలుపంచుకునే వాడబలిజలు నిరాశ్రయులై, గత్యంతరం లేక చేపలు పట్టుకునే వృత్తిలోకి మళ్లాల్సి వచ్చింది. అందుకే వారు "మేము పూర్వకాలంలో ఓడలు తయారు చేసే వాళ్ళం అనీ, ఏదో ఒక కాలంలో చేపలు పట్టుకునే వృత్తికి మారిపోయాం" అని అంటారు. ఒక విధంగా ఈ మారిన పరిణామ క్రమాన్ని ప్రసాద సూరి "మైరావణ" నవలలో చిత్రించడానికి ప్రయత్నం చేశారు.



కె పి అశోక్ కుమార్
9700000948

ఈ నవలలో పలు రకాల వలలు, అవి తయారు చేసే విధానం, వాటితో చేపలు పట్టడం, వలలో పడిన రకరకాల చేపల గురించిన వర్ణన ఉంది. అంతవరకు వెదురు బద్దలతో అల్లిన పుట్లలోనే చేపలు పట్టేవారు. ఇది మూడు నాలుగేళ్లు పని చేస్తుంది. తర్వాత మళ్లీ కొత్త పుట్టు చేయించుకోవాలి. మన్నిక- నాణ్యత కోసం మైరావుడు ఆలోచించి ఫైబర్‌తో పుట్టు చేయిస్తాడు. ఫైబర్ పుట్టు పనితనం బాగానే ఉండటం చూసి ఊర్లో జనాలు కూడా మెల్లమెల్లగా ఫైబర్ పుట్లు కట్టించుకోవడం మొదలెడతారు.


మైరావుడు అందరిలాగే వలతాళ్లు, పుట్టు, కత్తావలు చేసుకుని పాటోడ్డం మొదలెట్టాడు. పాటుపడటమే పాటోడ్డం. చేపలు పట్టడానికి వేటాడటం లాగే ఈ మాట కూడా ఎక్కువ వాడుతారు. అయితే పాటోడ్డటానికి అందరిలాగా మైరావుడు చేపలు కొనుక్కునే సేట్ల దగ్గర పెట్టుబడి తీసుకోలేదు. అది కొంతమందికి ఆశ్చర్యం అనిపించింది. మాచర్లలో మేదరి శీను దగ్గర ఓ మంచి దిట్టమైన గుండ్రటి బద్ద పుట్టు ఒకటి తయారు చేయించాడు. రెండు వాటమైన కత్తావలు, రెండు కుదురైన పుట్టుకర్రలు, నాలుగు వలమూటలు- అయన్ని ఏసుకొని మైరావుడు ఏటకు వెళ్తే చేపలు ఎదురువచ్చి వలలో పడిపోయేవి. ఊర్లో జనాలు మైరావుడి పాటుకు కుళ్ళుకునే వాళ్లు. పైగా చేపలు బాగా పడే జాగాలు అంజనం ఏసి చూసినట్టు పోయి అక్కడే వలలు ఏసివోడు. రాను రాను చేపలు పట్టడంలో కూడా కొత్త పద్ధతులు వచ్చాయి. బాంబులతో చేపలు పట్టడం మొదలుపెట్టారు.

> రామాయణం (అవాల్మీకం) లో కనిపించే జిత్తులమారి, సాహస వీరుడు మైరావణుడికి ఈనాటి సాంఘిక రూపమే "మైరావణ" నవల. ఈ నవలలో మైరావుడు చేసే పనులు, సాహసాలకు ప్రజలు కల్పనలు, అతిశయోక్తులు జోడించి అతన్ని ఒక జానపద కథానాయకుడిగా చెప్పుకునే విధానం ఇందులో కనిపిస్తుంది.

ఆ ఏడాది కాలవ పాటు ఇరుక్కుమేసింది. పుట్లు అన్నీ చేపల బరువుకి దండి (అంచులు) దాకా మునిగిపోయి ఒడ్డుకు వస్తున్నాయి. ఆడా మగా పిల్లా జెల్లా అంతా నీళ్లలోనే ఉన్నారు. రాత్రి వేసిన వలలు ఉదయం ఎత్తేసి, మళ్ళీ అప్పుడే ఏసేసి, పడిన చేపలు జీపు దగ్గర గుమాస్తాలకి జోకేసి, మధ్యాహ్నం అన్నాలు తినేసి, మళ్ళీ నీళ్లలోకి వెళ్లి ఉదయం వేసిన వలలు ఎత్తివేసేసి, సాయంత్రం మళ్లీ చేపలు జోకేస్తున్నారు. ట్రేలు సరిపోవడం లేదు. ఐస్ మిగలట్లేదు. చేపల జీపు ఎప్పటికప్పుడు మాచర్ల వెళ్లి రావాల్సి వస్తుంది. రవ్వలు, చిత్తర్లు ఇరగబడి తగిలేస్తున్నాయి. ఇళ్ల దగ్గర ఆడోళ్ళు కత్తిపీటల ముందు నుంచి లేవడం లేదు. ఉన్న చేపలు కోసి, ఉప్పు ఎట్టేలోపు బేసిన్ల కొద్దీ చేపలు వచ్చేస్తున్నాయి. ఐస్ లేక చేపలు కుళ్ళిపోతే 100 కిలోల చిత్తర చేప పారబోశారు.

బుగ్గవాగు చెరువులో నీళ్ల నిండిపోయాక ఆరునెల్లు చేపలు పట్టకూడదు. ఆ సమయంలో చాలా కుటుంబాలు తాత్కాలికంగా వలతాళ్లు, తట్టా బుట్టా సర్దుకొని లారీలకెత్తుకుని గుమ్మడం వస్తుంటాయి. అలా వచ్చిన కుటుంబాలు అక్కడ చేపలు కొనే శేట్ల దగ్గర పెట్టుబడి తీసుకొని కొత్తవలలు కొనుక్కొని, ఆ కొన్ని నెలలు చేపలు పట్టి, పెట్టుబడి అప్పు తీరిపోను మిగిలిన దానితో తిరిగి వెళ్తారు. దసరాకి ముందు వచ్చిన వాళ్ళు సంక్రాంతి తర్వాత వెళ్లిపోతారు.

రామాయణం (అవాల్మీకం) లో కనిపించే జిత్తులమారి, సాహస వీరుడు మైరావణుడికి ఈనాటి సాంఘిక రూపమే "మైరావణ" నవల. ఈ నవలలో మైరావుడు చేసే పనులు, సాహసాలకు ప్రజలు కల్పనలు, అతిశయోక్తులు జోడించి అతన్ని ఒక జానపద కథానాయకుడిగా చెప్పుకునే విధానం ఇందులో కనిపిస్తుంది. తెలుగునాట నెలకొన్న సమకాలీన సంఘటనలు, రాజకీయాలను కూడా అత్యంత నేర్పుగా ఇందులో జోడించిన ఈ నవల, మ్యాజిక్ రియలిజం ధోరణిలో ఉండి పాఠకులను ఆకట్టుకుంటుంది.



కలకత్తా, నన్ను వెలివెయ్

కలకత్తా, నువ్వు నన్ను బహిష్కరించేట్టయితే
నేను వెళ్లేలోగా నా పెదాలను గాయపరుచు
కేవలం పదాలు మాత్రమే మిగిలి వున్నాయి
నా పెదవులపై నీ మృదవైన
చేతివేళ్ల స్పర్శతో పాటు
కలకత్తా, నేను రాత్రిలోకి జారుకునేలోగా
నా కళ్లను తగులబెట్టెయ్

ధాకురియా పక్కసందులో తలలేని శవం
దెబ్బతిన్న యువకుడు
తన మెదడును వెదజల్లాడు
పొంచి వున్న నిశ్శబ్దం
నిన్ను పాతల్ దంగా దారిలోకి తీసుకెళ్తుంది
అక్కడ, నీపై పగ ద్వేషం లేకపోయినా
వాళ్లు తుపాకీతో కాల్చి పారేస్తారు

కలకత్తా, నువ్వు నన్ను
బహిష్కరించేట్టయితే
నేను వెళ్లేలోగా నా కళ్లను కాల్చు
వాళ్లు నిన్ను అక్టర్లోనీ
స్మారక స్థూపం నుంచి కిందకు లాగి

ఉబికిన వక్షోజాల క్రిందనున్న
ప్రతి పక్క టెముకనీ విరగ్గొడతారు
ఆగ్రహంతో పెల్లుబికిన
నీ కళ్ల నుంచి వేదనను పెకలిస్తారు
తొడల మధ్య బొయోనైట్ దించుతారు

కలకత్తా, వారు నిన్ను
జరాసంధుడిలా చీలుస్తారు
వాళ్లు నీ చేతులను ఇరువైపులా కట్టి
పదాలు లేని శిలువకు నిన్ను వేళాడదీస్తారు
నీ మౌనం నిరసన తెలిపినప్పుడు
వాళ్లు అన్ని పదాలనూ ఉరి తీస్తారు
అలా మీరు కలకత్తాను కలిసి,
కలగలిసిపోతారు
అప్పుడే వాళ్లు నిన్ను తగులబెట్టేస్తారు

కలకత్తా, నీ తొడలలో
దాచుకున్న ప్రతీకారాన్ని
నిశ్శబ్దంగా మాంసం
కనబడకుండా తగలడిపోనీ
నీకు ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తే
రిక్షా ఎక్కి సోనాగచ్చివెళ్లు

చావడానికి సిద్ధంగా వున్న ఆడవాళ్ల కళ్లల్లో
నీ గర్వాన్ని చల్లార్చుకో
ఉజ్జల థియేటర్ బయట
నా కోసం వేచివుండు

తన గాయాలను మృత్యువు, ఆకలి
సోకక ముందే పిచ్చివాడైన
చేతుల్లేని కుష్టువాని నెత్తురు
నీ కోసం తీసుకొస్తాను

కేవలం విసుగెత్తిపోయి
చిత్పూర్ దగ్గర మరణించిన
ఆమె అలసటను చూపిస్తాను

ఎప్పుడూ రాని శృంగార రహిత యుద్ధం కోసం
బుర్రాబజార్ బోనులలో
ముడతలుపడ్డ ముఖాలలో
మోహాన్ని దాచేసుకున్న
వృద్ధ కన్యలను చూపిస్తాను
శీతాకాలం వారి తొడల మధ్య
ప్రవేశించిన తరువాత
వారి కళ్లలో మిగిలిన కామాన్ని చూపిస్తాను

కలకత్తాను కళ్లలో పొదవుకుని మరణించిన
వీధి వ్యాపారిని కూడా చూపిస్తాను
కలకత్తా, నువ్వు నన్ను బహిష్కరించేట్టయితే
నేను వెళ్లేలోగా నా చిత్తశుద్ధిని తగలెట్టెయ్

(ఈ నెల 8వ తేదీన కార్డియాక్ అరెస్ట్‌తో కన్నుమూసిన ప్రముఖ కవి, చిత్రకారుడు, జర్నలిస్ట్, ఫిల్మ్ మేకర్, రాజకీయవేత్త ప్రీతిష్ నందికి నివాళి)

ఇంగ్లీష్ : ప్రితిష్ నంది
తెలుగు : దేశరాజు

ఆధునిక 'ఆంగ్ల కవిత్వ' ధోరణులు
భారతీయ కవులపై ప్రభావం

ఆంగ్ల కవిత్వంలో ఈ మధ్యకాలంలో చోటు చేసుకుంటున్న వినూత్న ధోరణులు సాహిత్య ప్రపంచానికే కాకుండా భారతీయ కవుల రచనల్లో కూడా విప్లవాత్మక మార్పులను తెచ్చాయి. సామాజిక న్యాయం, వ్యక్తిగత భావోద్వేగాలు, సాంస్కృతిక సంక్లిష్టత వంటి అంశాలను ఆధునిక కవులు తమ రచనల ద్వారా వ్యక్తీకరిస్తున్నారు. ఈ ధోరణుల ప్రభావాన్ని మనం రుపీ కౌర్, సుశీల దేవి, కె. శ్రీకాంత్ రెడ్డి వంటి ప్రముఖుల రచనల్లో స్పష్టంగా చూడవచ్చు.

రుపీ కౌర్ : వ్యక్తిగత భావోద్వేగాల శక్తి : రుపీ కౌర్ తన కవిత్వం ద్వారా మనిషి ఆత్మను మృదుత్వంతో మేల్కొల్పుతారు. ఆమె *"Milk and Honey"* లోని పంక్తులు.

"You were a dragon long before he came around and said you could fly. You will remain a dragon long after he's left."




ఈ పంక్తులు స్వతంత్రమైన వ్యక్తిత్వాన్ని, స్త్రీ ఆత్మవిశ్వాసాన్ని ప్రతిఫలిస్తున్నాయి. ఈ ధోరణి భారతీయ కవయిత్రులైన సుశీలా దేవి వంటి వారి కవిత్వంలోనూ కనిపిస్తుంది. ఉదాహరణకు, సుశీలా దేవి రచన "సమాన హక్కుల కోసమైన నినాదం" లో **"పాత చక్రాల శబ్దం ఆగిపోవాలి, కొత్త భూములు కలవాలి మా అడుగుల క్రింద."**

ఈ రెండు రచనలు వ్యక్తిగత సంఘర్షణల నుండి సామాజిక పోరాటాల దిశగా కవిత్వాన్ని విస్తృతపర్చడం ఎలా జరుగుతుందో తెలియజేస్తాయి.

కె. శ్రీకాంత్ రెడ్డి : గ్లోబల్ అంశాల భావపరిచయం : కె. శ్రీకాంత్ రెడ్డి తన రచన *"Facts for Visitors"*లో వలసల మూలంగా వచ్చిన భావోద్వేగాలను చర్చిస్తారు.

"To cross a sea is to leave a memory of salt, and take the weight of water."



ఈ పంక్తులు వలస జీవనంలో అనుభవించే దుఃఖాన్ని, సంఘటనల తేటతెల్లతను చక్కగా ప్రతిబింబిస్తాయి. ఇదే విధంగా, శంకరన్ కిషోర్ తన కవితల్లో సంప్రదాయ పఠనాన్ని ఆధునిక సమస్యలతో మేళవిస్తారు. తన రచన "ప్రకృతి శ్లోకం" లో పంచ మహా భూతా లను వినియోగించి పర్యావరణ పరిరక్షణ కోసం పిలుపునిచ్చారు.

"భూమి అంతరి పిడుగుల నిద్ర, నీరే మాకు జీవన గీత."

ఇదే ఆధునిక ఆంగ్ల కవిత్వం భారతీయ కవుల పాఠకులను ఎలా ప్రభావితం చేస్తుందో సూచిస్తుంది.



డా.కోలాహలం రామ్‌కిశోర్
9849328496

> సాంకేతిక పరిజ్ఞానం ఆధునిక కవిత్వంలో కొత్త రుచిని తెచ్చింది. రుపీ కౌర్ వంటి కవులు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కవిత్వాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు. ఇందుకు ప్రభావితమైన భారతీయ కవులు కవిత్వాన్ని మరింత సంక్షిప్తంగా, కానీ ఆలోచింపజేసే విధంగా రాయడం ప్రారంభించారు.

స్పోకెన్ వర్డ్ పోయెట్రీ : సామాజిక న్యాయం కోసం వేదిక - స్పోకెన్ వర్డ్ కవిత్వం ప్రదర్శన కవిత్వానికి కొత్త ఊపును తెచ్చింది. ఉదాహరణకు, బ్లాక్ లైవ్స్ మ్యాటర్ ఉద్యమంపై అమెరికన్ కవి రుడి ఫ్రాన్సిస్ రచనలతో ప్రభావితమైన భారతీయ కవి గౌతమ్ దీపకర్ తన రచన "కురుక్షేత్రం నేటి కాలం" లో దళిత సమస్యలను వ్యక్తీకరిస్తారు.

"అభిమన్యుల కవచాల్లే రక్షణ, కానీ ఈ దళిత గుండెకు ఆ గుణమేమి దక్కలేదు."

ఇలాంటి వేదికల ద్వారా కవులు సామాజిక విప్లవానికి అనుకూలంగా ప్రజల మనస్సులను ఆకర్షిస్తున్నారు.

ఇన్‌స్టా పోయెట్రీ : సాంకేతికతతో భావలయనం - సాంకేతిక పరిజ్ఞానం ఆధునిక కవిత్వంలో కొత్త రుచిని తెచ్చింది. రుపీ కౌర్ వంటి కవులు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కవిత్వాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు. ఇందుకు ప్రభావితమైన భారతీయ కవులు కవిత్వాన్ని మరింత సంక్షిప్తంగా, కానీ ఆలోచింపజేసే విధంగా రాయడం ప్రారంభించారు. ప్రియాంక దూబే తన కవిత *"Unheard Women"* లో:

"We whisper, not because we are weak, but because the storm listens better in silence."

ఈ విధానాలు భారతీయ కవిత్వాన్ని యువతకు చేరువ చేస్తున్నాయి.

సంప్రదాయ-ప్రయోగాల మేళవింపు - భారతీయ కవులు తమ కవిత్వంలో సంప్రదాయ మూలాలను ఆధునిక ప్రయోగాలతో మేళవిస్తున్నారు. ఉదాహరణకు, ప్రసిద్ధ కవి వేదాంత శర్మ తన "గజలులో గోదావరి" అనే కవితలో, ఉర్దూ గజల్ శైలిని(సినారే,దాశరథీ) తెలుగు జీవిత చిత్రాలతో మేళవించారు.

"చల్లటి గోదావరి రేఖ, నీ లోపలి అగ్నికి దారంగా ప్రవహించాలి."

ఈ ప్రయోగాత్మకత భారతీయ కవిత్వాన్ని కొత్త దశదిశలోకి నడిపిస్తోంది.

మొత్తానికి, ఆధునిక ఆంగ్ల కవిత్వ ధోరణులు భారతీయ కవుల రచనల్లో కొత్త కోణాలను సృష్టిస్తున్నాయి. ఇవి కేవలం సాహిత్య ప్రక్రియను మాత్రమే మార్చడంమే కాకుండా, సమాజానికి కొత్త దృక్కోణాన్ని అందించడంలో కీలకంగా ఉన్నాయి.

30న 'గూడు చెదిరిన దృశ్యం' ఆవిష్కరణ

కొండి మల్లారెడ్డి కవితా సంపుటి "గూడు చెదిరిన దృశ్యం" కవిత్వం ఆవిష్కరణ సభ 30 జనవరి, గురువారం తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు సిద్ధిపేట ప్రెస్‌క్లబ్‌లో జరుగుతుంది. ప్రొఫెసర్ కోదండరాం, జూకంటి జగన్నాథం, బూర్ల వేంకటేశ్వర్లు, పర్కపెల్లి యాదగిరి, గఫూర్ శిక్షక్ హాజరవుతారు. సభను విజయవంతం చేయగలరని కోరుతున్నాం.

సైన్స్ ఫిక్షన్ కథల పోటీ -2025

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బాలబాలికల కోసం సైన్స్ ఫిక్షన్ కథల పోటీలను నిర్వహిస్తున్నారు. ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు తెలుగు భాషలోనే రచనలను ఆహ్వానిస్తున్నారు. పది కథలకు రూ.1000/- బహుమతి చొప్పున అందజేయనున్నారు. ఎనిమిది పేజీలకు మించకుండా రాసి, ప్రిన్సిపల్ ధృవీకరణ పత్రాన్ని జత చేసి ఫిబ్రవరి 20లోగా వి.ఆర్. శర్మ, 304, ఎండికోస్ కౌంటి అపార్ట్‌మెంట్, జెక్ కాలనీ, వీధి నెం. 2. సనత్‌నగర్, హైదరాబాద్ - 018, సెల్ : 9177887749 ; గరిపెల్లి అశోక్, 404, వి.యల్.ఆర్. రెసిడెన్సీ, శ్రీనివాస నగర్, సిద్దిపేట్ - 502103, సెల్ : 9849649101 చిరునామాలకు పంపవచ్చు.

సాహితీ వార్తలు

నేడు డా.పోతుకూచి సాంబశివరావు 97వ జయంతి ఉత్సవాలు

అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో డా. పోతుకూచి సాంబశివరావు 97వ జయంతి ఉత్సవాలు నేడు సోమవారం ఉదయం 10:30లకు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్కృతి కేంద్రంలో ఆచార్య కడారి సత్యమూర్తి సభాధ్యక్షతన నిర్వహించ నున్నారు. ముఖ్య అతిథిగా ఆచార్య డా॥ గంగిశెట్టి లక్ష్మీ నారాయణ, విశిష్ట అతిథిగా డా॥ టి.గౌరీ శంకర్, ఆత్మీయ అతిథిగా ఆచార్య డా॥ కసిరెడ్డి వెంకట రెడ్డి, గౌరవ అతిథిగా బైసా దేవదాస్‌లు పాల్గొననున్నారు.

హోషియారీ

తాతలకాలం నుంచీ
మా పాతింట్లో గోడకు
వేలాడేసిన గడియారంలో లోలకం
ఉయ్యలూగినట్టు అటూ ఇటూ
ఊగుతూ
టిక్కి టిక్కి మనేది



ఇప్పుడు గోడకు కొట్టిన
క్లాక్‌లో సెకండ్ల ముళ్ళు
బండి చక్రంలా
గుండ్రంగా తిరుగుతూ
చక్కర్లు కొడుతోంది

కొత్తగా ముంజేతికి కట్టిన
వాచీ లోనేమో
1 2 3 అంటూ అంకెలు
వెలుగుతూ ఆరుతూ వున్నాయి

దశాబ్దాలుగా
నా లోపల గుండేమో
లబ్ డబ్ అంటూ
కొట్టుకుంటూనే వుంది

అన్ని ఇసిరెలూ మారాయి
అన్ని విలువలూ మారాయి


నేనే ఇంకా గతి తప్పలేదు
మనసూ మారలేదు
హోషియారీ నేర్వలేదు



- వారాల ఆనంద్

తెలంగాణ 'కథా కచ్చీరు'

డెబ్బయి రెండు కథలు, కథకుల గురించి రాసిన సాహిత్య వ్యాసాలతో వెల్దండి శ్రీధర్ తెచ్చిన సంకలనం 'కథా కచ్చీరు'. ఇందులోని కథా వస్తువులన్నీ ప్రధానంగా తెలంగాణ స్థానికత నేపథ్యంగా సాగినవి. తెలంగాణ నేలపై జరిగిన అనేక పోరాటాలు, ఉద్యమాలు, ఇక్కడి సంస్కృతి, జీవన శైలులనాధారంగా చేసుకున్న కథలు కావడం మూలాన ఈ సంకలనంలోని వ్యాసాలు తెలంగాణ ప్రజల సంక్షుభిత జీవితాలు, వారి సంఘర్షణలను అద్దం పడతాయి.





డా.రూప్‌కుమార్ డబ్బీకార్
9177857389

నిజాం నిరంకుశ పాలన నాటి కాలంలోని స్థితిగతులను తెలిపే, గ్రామాల్లో దొరల పెత్తనం, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే వస్తు వైవిధ్యంతో సాగే కథలను 'కథా కచ్చీరు' పేరుతో విశ్లేషిస్తూ తెలంగాణ ముఖచిత్రాన్ని మన ముందుంచే ప్రయత్నం చేసారు. శ్రీధర్ వ్యాసాలను చదువుతుంటే కథా రచయితలు స్త్రీలు, బడుగు జీవితాలపై, ఆదివాసీ గిరిజన జీవితాలపై ప్రత్యేక దృష్టి సారించారని తెలుస్తుంది. అలాగే వైవిధ్యంతో కూడుకొని సమకాలీన రాజకీయ, ఆర్థిక పరిస్థితులను వెలుగులోకి తెస్తాయి. ఇందులోని వ్యాసాలు చాలా వరకు 'సారంగ' వెబ్ మ్యాగజైన్ కాలమ్‌లో వచ్చినవి. జింబో రాసిన 'చెప్పులు' కథ ఒకవైపు దళితుల మీద దొరల పెత్తనాన్ని తెలుపగా, ఆదివాసీలపై అటవీ అధికారుల దోపిడీ, దౌర్జన్యాన్ని బి.ఎస్.రాములు కథ 'అడవిలో వెన్నెల'లో చూడవచ్చు. తెలంగాణలో బలహీన వర్గాలపైన పెత్తందారీ వ్యవస్థలే కాదు ప్రభుత్వాధికారుల అతి ప్రవర్తన కారణంగా ప్రజలు ఎలాంటి పీడనకు గురయ్యేవారో ఈ కథలు తెలుపుతాయి. సామాజికపరమైన సమస్యలు ఒక వైపు, కుటుంబ వ్యవస్థలోని పురుషాధిక్యతలు, మహిళలపై చూపే వివక్షలు, కుటుంబ హింస కూడా బాధకు గురిచేస్తాయి. ఈ దృష్టి కోణంతో రాసిన అన్వర్ కథ 'బక్రి'. భాగ్యలక్ష్మి 'జంగుబాయి కథ' గిరిజన స్త్రీల సమస్యలపై దృష్టి పెట్టగా దిలావర్ 'ఉరితాళ్లు' చేనేత కార్మికుల సంక్షుభిత జీవితాలకు అద్దం పడుతోంది. తెలంగాణ కథకుల్లో అల్లం రాజయ్యది ఒక ప్రత్యేకమైన శైలీ, శిల్పం. ఈ పుస్తకంలో 'ఎద్దు' కథను ప్రస్తావించడం జరిగింది. ఈ కథ గ్రామీణ ప్రజల అమాయకత్వాన్ని, వారిపై జరుగుతున్న ఆధిపత్య వర్గాల ప్రచ్ఛన్న దాడిని ప్రతీకాత్మకంగా దర్శింపజేస్తుంది. భండారు అచ్చమాంబ 'స్త్రీ విద్య' కథ, పి.వి.నరసింహారావు కథ 'గొల్ల రామవ్వ', సి. వి.కృష్ణారావు 'నోటీసు' కథ, దాశరథి 'నిప్పపూలు', బిరుదురాజు 'పీడకల', ముదిగంటి సుజాతా రెడ్డి 'విసుర్రాయి' కథల నుండి శీలం భద్రయ్య 'లొట్టపీసు పూలు' కథ వరకు వైవిధ్యంతో కూడిన వివేచనాత్మక వ్యాసాలున్నాయి.

తెలంగాణ పాత తరం, కొత్త తరం కథకుల కథలను పరిచయం చేయడంతో తెలంగాణ కథను ఏ విధంగా చూడవచ్చు, కథా వస్తువు ఎన్నిక, సమస్యను చూపడంలో రచయితల మనోభావన, వ్యక్తీకరణలు ఒక్క చోట చదవగలిగే అవకాశం వుంది. వర్తమాన కథాసాహిత్య పరిశోధకులకు, విమర్శకులకు తెలంగాణ కథా సాహిత్య కాన్వాసును ఒక్క చోట చూసే అవకాశం ఉంటుంది. రెండు తరాల మధ్య స్థల కాలాదుల ప్రభావం కథల్లో ఏ విధంగా ప్రతిఫలించాయి అన్నది కూడా గమనించవచ్చు. లబ్ధప్రతిష్ఠులైన కథకుల కథలు, యువ రచయితల కథల పైన విమర్శ, సమీక్షా వ్యాసాలతో సాహిత్యాన్ని అధ్యయనం చేసే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. తెలంగాణ కథాకథనంపై కచ్చీరు పెట్టిన అఫ్సర్ చక్కటి ముందుమాట రాశారు. తను చెప్పినట్లుగా కథానిర్మాణం, కథా విస్తృతిని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడే మౌలికమైన అంశాలను ఇందులో అన్వేషించవచ్చు. శ్రీధర్ ప్రతి వ్యాసానికి కథా వస్తువు వివరణ, శిల్ప వైవిధ్య ప్రస్తావన చేయడంతో పాటు కథకుల నేపథ్యాన్ని స్పర్శించడం అభినందించదగిన విషయం.

> సామాజికపరమైన సమస్యలు ఒక వైపు, కుటుంబ వ్యవస్థ లోని పురుషాధిక్యతలు, మహిళలపై చూపే వివక్షలు, కుటుంబ హింస కూడా బాధకు గురిచేస్తాయి. ఈ దృష్టి కోణంతో రాసిన అన్వర్ కథ 'బక్రి'. భాగ్యలక్ష్మి 'జంగుబాయి కథ' గిరిజన స్త్రీల సమస్యలపై దృష్టి పెట్టగా దిలావర్ 'ఉరితాళ్లు' చేనేత కార్మికుల సంక్షుభిత జీవితాలకు అద్దం పడుతోంది. తెలంగాణ కథకుల్లో అల్లం రాజయ్యది ఒక ప్రత్యేకమైన శైలీ, శిల్పం.



అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందుతాయ్

- ఈ ఐదేళ్లలో నియోజకవర్గానికి 15వేల ఇండ్లు
- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్
- సత్తుపల్లిలో నాలుగు ప్రభుత్వ పథకాలు ప్రారంభం

నవతెలంగాణ-సత్తుపల్లి

అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని, ఇప్పుడు జాబితాలో పేరు రాలేదని అధైర్య పడొద్దని, ఇది నిరంతరంగా కొనసాగే ప్రక్రియ అని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. స్థానిక కొత్తూరు రైతువేదిక వద్ద ఆదివారం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రారంభించిన నాలుగు పథకాలు సాహసోపేత పథకాలన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో సత్తుపల్లి నియోజకవర్గానికి కనీసం 2వేల ఇండ్లు కూడా రాని పరిస్థితి ఉందన్నారు. ఈ ఒక్క యేడాదిలోనే నియోజకవర్గానికి 3500 ఇండ్లు వస్తున్నాయన్నారు. మన కోరిక మేరకు మరో 1500 లకు పైగా ఇండ్లు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ లెక్కన ఈ ఐదేళ్ల కాలంలో మనకు 15వేల ఇండ్లకు పైగా మంజూరవుతాయన్నారు. అద్దె ఇండ్లలో ఉండే వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కొంతమందికి మంజూరు కూడా అయ్యాయన్నారు. ప్రారంభించిన పథకాలన్నీ పకడ్బంధీగా అమలు జరుగుతాయన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలే కాకుండా ప్రకటించనివి కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా చంద్రవంచలో ముఖ్యమంత్రి ప్రారంభించిన నాలుగు పథకాల ప్రత్యక్ష ప్రసారాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ వీక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ ఛైర్మన్ దోమ ఆనంద్‌కుమార్, నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, చలసాని సాంబశివరావు, ఉడతనేని అప్పారావు, గొర్లమారి రామ్మోహనరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తోట సుజలరాణి, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి, కంటె నాగలక్ష్మి పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం అంబేద్కర్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం గణతంత్ర దినోత్సవం రోజు జర్నలిస్టుల ఖమ్మంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహంతోపాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె(ఐజెయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సొసైటి అధ్యక్షులు కనకం సైదులు, టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకట్రావ్, టియుడబ్ల్యుజె ఐజెయు నాయకులు మాటేటి వేణుగోపాల్, మైస పాపారావు, మైనోద్దిన్, మామిడాల భూపాల్‌రావు, తాళ్ళూరి మురళీకృష్ణ, సాక్షి మహేందర్, టివి9 నారాయణ, జనతా శివ, జనార్ధనచారి, నామ పురుషోత్తం, కళ్యాణ్, పసుపులేటి సత్యనారాయణ, ఉషోదయం శ్రీనివాస్, వేణుగోపాల్, మేడి రమేష్, టీయుడబ్ల్యుజె (టిజెఎఫ్)జిల్లా కార్యదర్శి చిర్రా రవి, జిల్లా నాయకులు ప్రశాంత్‌రెడ్డి రజినికాంత్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి

నవతెలంగాణ- నేలకొండపల్లి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల అర్హత పత్రాలను ఆదివారం నేలకొండపల్లి మండలంలోని కొంగర గ్రామ లబ్ధిదారులకు పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబుర దయాకర్ రెడ్డి పంపిణీ చేశారు. గ్రామంలో రైతు భరోసా పథకం క్రింద 216 మంది లబ్ధిదారులకు, ఇందిరమ్మ ఆత్మ భరోసా 18 మంది, ఇందిరమ్మ ఇల్ల పథకం 21 మంది, రేషన్ కార్డులు 26 మంది లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిట్టూరి అచ్చయ్య, చిట్టూరి లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, ఎంపీడీవో ఎం ఎర్రయ్య, ఎమ్మార్వో మాణిక్యరావు, పంచాయతి కార్యదర్శి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమం..అభివృద్ధే లక్ష్యం

- ప్రతి రోజూ సుమారు 69 వేల మహిళలకు అందుతున్న ఉచిత బస్సు ప్రయాణం
- 21 కోట్లా 31 లక్షల సబ్సిడితో 7 లక్షలా 53 వేల గ్యాస్ సిలిండర్‌లు సరఫరా
- ప్రతి నెలా 10 కోట్ల ఖర్చుతో 2 లక్షలా 57 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా
- రూ.690 కోట్లతో మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు
- మహిళల ఆర్థిక ఎదుగుదలకు ప్రత్యేక చర్యలు
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-ఖమ్మం

జిల్లా ప్రజల సంక్షేమం, అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకలలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ తన సందేశం ఇచ్చారని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమలవుతుందని, ఎవరూ ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు.

గత సంవత్సరం వచ్చిన భారీ వరదల వల్ల జరిగిన నష్టం పునరావృతం కాకుండా మున్నేరు నదికి ఇరువైపులా 8.5 కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ ను దాదాపు 690 కోట్లు ఖర్చు చేసి నిర్మించడం జరుగుతున్నదని, పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు.

ఖమ్మం జిల్లాలో ఒక లక్షా 31 వేల 723 మంది రైతులకు 908 కోట్ల 76 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణమాఫీ చేసినట్లు, 42 వేల 461 మంది రైతుల నుంచి 24 లక్షల 41 వేల క్వింటాళ్లకు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 122 కోట్ల 5 లక్షల రూపాయలు బోనస్ అందించడం జరిగిందని అన్నారు.

మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం క్రింద జిల్లాలో ప్రతి రోజు సుమారు 69 వేలకు పైగా మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 21 కోట్లా 31 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం భరించి లబ్దిదారులకు 7 లక్షలా 53 వేల 723 సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేసినట్లు తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద ఖమ్మం జిల్లాలో ప్రతి నెలా దాదాపు 10 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం భరించి 2 లక్షలా 57 వేల 995 గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఆరోగ్యశ్రీ క్రింద 22 వేల 856 మందికి 51 కోట్ల 25 లక్షల 24 వేల 645 రూపాయల మేరకు వైద్య సేవలు అందించామని అన్నారు.

సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా ప్రాజెక్టు, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పనులు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నాయని, సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు (ప్యాకేజీ 9 అండ్ 10) వేగంగా జరుగుతున్నాయని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 66 కోట్లతో చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులు ఉగాది నాటికి పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 20 స్త్రీ టీ స్టాల్స్, 4 మిల్క్ పార్లర్, 56 పాడి పశువుల యూనిట్‌లు, 1260 బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, 9177 మైక్రో ఎంటర్ ప్రైజెస్, ఒక అమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేశామని, మధిరలో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 592 పాఠశాలల్లో అభివద్ధి పనులు చేశామని, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రారంభించామని, జిల్లాలోని 34 పాఠశాలల్లో వుయి కెన్ లెర్న్ అనే ప్రత్యేక కార్యక్రమం చేపట్టి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందిస్తున్నామని, 51 పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటు చేసామని, మరో 50 పాఠశాలల్లో ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామని, డీఎస్సీ విజయవంతంగా నిర్వహించి జిల్లాలో 520 టీచర్లను నూతనంగా నియమించడం జరిగిందని, కూసుమంచి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామని, మధిర జూనియర్ కళాశాలలో 4 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం, సిరిపురం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి 5 కోట్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు.

జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందితే టూరిస్టులను ఆకర్షించడంతో పాటు స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయనే లక్ష్యంతో ఖమ్మం ఖిల్లాకు 29 కోట్లతో రోప్ వే, 16 కోట్ల 75 లక్షలతో పాలేరు లేక్ పార్క్ వద్ద సుందరీకరణ, 2 స్పీడ్ బోటింగ్, ఎకో రీసార్ట్ కాటేజీలు, రెస్టారెంట్, తదితర అభివద్ధి పనులను, 5 కోట్ల 82 లక్షలతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం అభివృద్ధి, 10 కోట్లతో మధిర పెద్ద చెరువు, 10 కోట్లతో జమలాపురం ట్యాంక్, 9 కోట్ల రూపాయలతో మామునూరు పేట చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తూ లైటింగ్, బోటింగ్, పిల్లల ప్లే ఏరియా వంటి వసతులు కల్పిస్తూ పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని అన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. రైతు, డాక్టర్, పోలీసు, సైనిక సేవలను చక్కగా ఆవిష్కరిస్తూ కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ బాల, బాలికలు చేసిన సాంస్కృతిక ప్రదర్శన విశిష్టంగా ఆకట్టుకున్నది. స్వాతంత్ర్య సమరయోధులను గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా జిల్లా కలెక్టర్, సీపీతో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, ఫారెస్ట్ బీట్ అధికారులకు ప్రశంసా పత్రాలు, క్యాష్ అవార్డులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డాక్టర్. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి నరేష్ కుమార్, ప్రసాద్ రావు, ట్రైనీ ఎస్పీ , డి.ఆర్.ఓ. ఎం. రాజేశ్వరి, ఏసిపిలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- ఖమ్మం

ప్రజాపాలనకు తెలంగాణ ప్రజలు ఫిదా అయ్యారని, 2025 జనవరి 26 రాష్ట్ర చరిత్రలో గుర్తుండిపోయే రోజు అని, ఈ రోజునే తెలంగాణ యావత్తు మెచ్చేలా ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభిస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, తెలంగాణ రెవెన్యూ, గహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జాతీయ జెండాను స్వర్ణకుమారి, దయాకర్ రెడ్డి ఎగుర వేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మహ్మద్ రఫీదా బేగం, శాఖమూరి రమేష్, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, గుమ్మా రోశయ్య, లింగాల రవికుమార్, రాష్ట్ర ఓబీసీ మహిళా వైస్ ఛైర్మన్ హారిక నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్తఫా, భూక్యా సురేష్ నాయక్, కొప్పెర ఉపేందర్, అజ్మీర అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవం పురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఛైర్‌పర్సన్ (పోలీస్ కమిషనర్ సతీమణి) నిష్ఠాశర్మ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు.

సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్ ఏ ఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్,ఆడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ ఆడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయబాబు, ట్రైనీ ఐపిఎస్ రుత్వక్ సాయి ఏసీపీలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా ఉద్యోగులు కలిసి కట్టుగా పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, కలెక్టరేట్ ఏఓ ఎస్.అరుణ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని గట్టయ్య సెంటర్ ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తూంబూరి దయాకర్ రెడ్డి, మాజీ బాలసాని లక్ష్మి నారాయణ, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్, ఎంపి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ కొప్పుల చంద్రశేఖర్, వడ్డెబోయిన నరసింహరావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిశోర్, సాధు రమేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మద్దినేని స్వర్ణ కుమారి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్‌గౌడ్, మిక్కిలినేని నరేంద్ర, పాలకుర్తి నాగేశ్వరరావు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని హార్వెస్ట్ టెండర్ రూట్స్ పాఠశాలలో 76వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ పార్వతీరెడ్డి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆసీమ, అకడమిక్ ఇంచార్జ్ ఉషశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగరంలోని బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్, అండ్ జూనియర్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తొలుత జాతీయ జెండాను పాఠశాల కరస్పాండెంట్ పి.అశోక్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి.కిరణ్ కుమార్ , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని విడివోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల ఛైర్మన్ ఆర్‌వి. నాగేంద్ర కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నీలిమ, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని న్యూఇరా పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల ఛైర్మన్ ఐ.వి.రమణారావు, డైరెక్టర్ డాక్టర్ భూమేశ్వరరావు మువ్వన్నెల జెండా ఎగరవేశారు.

నగరంలోని టీఎన్జీవోస్ జిల్లా కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ జెండా ను టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, ఆయుష్ ప్రకాష్ , వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, శ్రీధర్ సింగ్, కరణ్ సింగ్, జాయింట్ సెక్రటరీలు పాల్గొన్నారు.

నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవన్) లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ జెండాను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు జావేద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా ఐఎన్టీయుసీ , మహిళా,సేవాదళ్, మైనారిటీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు లకావత సైదులు నాయక్, మిక్కిలినేని మంజుల నరేందర్, కన్నం వైష్ణవి ప్రసన్న పాల్గొన్నారు.

ఖమ్మం శ్రీనివాసనగర్‌లో రెజొనెన్స్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు . తొలుత పాఠశాల డైరెక్టర్ ఆర్. వినాగేంద్ర కుమార్, నీలిమ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

సత్తుపల్లి: సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధికారిక క్యాంపు కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ ఛైర్మెన్ దోమ ఆనంద్‌కుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ తోట సుజలరాణి, నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, గాదె చెన్నకేశవరావు, శివా వేణుబాబు, ఉడతనేని అప్పారావు, కొత్తూరు ప్రభాకరరావు, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

కారేపల్లి : కారేపల్లి మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంపత్‌కుమార్, మువ్వన్నెల జెండాను ఎగర వేయగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో జీ.సురేందర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎన్.రాజారాం, పీహెచ్‌సీలో డాక్టర్ బీ.సురేష్, సొసైటీ కార్యాలయంలో ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, రొట్టమాకురేవు రైతు వేదిక వద్ద సొసైటీ డైరక్టర్ అడ్డగోడ ఐలయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయకుమారి, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, మైనార్టీ గురుకులంలో ప్రిన్సిపాల్ శైలజా, కెజిబివిలో స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీ సౌజన్యలు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

ప్రయివేటు సంస్థల్లో...

కారేపల్లిలోని గాంధీ విగ్రహం వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. నిర్మల్ హృదయ్ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.ప్రదీప్‌కుమార్, విజ్ఞాన్ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ సిహెచ్.ఉపేందర్, శ్రీవికాస్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ బిక్కులాల్, బ్రిలియంట్స్‌లో కరస్పాటెండ్ మల్లెల నాగేశ్వరరావు జాతీయ పతకాన్ని ఎగర వేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, కారేపల్లి బస్టాండ్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహం పీసీసీ మహిళ ఉపాధ్యక్షుకాలు పగడాల మంజులలు ఎగరవేశారు.

ఖమ్మం కార్పొరేషన్ : నగరంలోని గాంధీ పార్క్ నందు సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ఎర్రుపాలెం : తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ మన్నే ఉషాశారద, మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో బి సురేందర్, పోలీస్ స్టేషన్ నందు ఎస్సై వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్త్రీ శక్తి భవనం నందు ఏపీఎం హరి నారాయణ, ఏపీవో నాగరాజు జెండా ఎగుర వేశారు. మండల వ్యవసాయ శాఖ కార్యాలయం నందు ఏవో సాయిశివ, మండల వనరుల కేంద్రం నందు విద్యాశాఖ అధికారి మురళీ మోహన్‌రావు, జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో కార్యనిర్వహణాధికారి జగన్మోహన్రావు జెండాను ఆవిష్కరించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు జవాజి భాస్కరరావు, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యన్నం శ్రీనివాసరెడ్డి జెండాను ఆవిష్కరించారు.

ఖమ్మంరూరల్ : రాజ్యాంగఫలాలు ఈ దేశంలో ప్రతి ఒక్కరికి దక్కాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యుడు పాపిట్ల సత్యనారాయణ అన్నారు. మండలంలోని చింతపల్లి గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేవీపీఎస్ మండల అధ్యక్షుడు ఆరేంపుల ఉప్పలయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పాపిట్ల సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు, నాయకులు కొట్టే తిరపయ్య, చిర్రా నరేందర్, ఆరేంపులు ఉమారావు, రవి, వెంకన్న, రామారావు, నిర్మల, గణేష్, శ్రీను, చిర్రా వెంకన్న, లక్ష్మి పాల్గొన్నారు.























నిరుపేద విద్యార్థినికి ల్యాప్‌టాప్ వితరణ

నవతెలంగాణ-కల్లూరు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఖాన్ ఖాన్ పేట ప్రాథమిక పాఠశాలలో జరిగిన వేడుకల్లో తోపుడు బండి ఫౌండేషన్ కన్వీనర్ ఉషా సాధిక్ అలీ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్‌లోని మేకల సమైఖ్యకు ల్యాప్‌టాప్ ఇతరనగా ఆదివారం అందజేశారు. ఆ విద్యార్థి నిరుపేద కావడంతో ల్యాప్‌టాప్ కొనే స్థితి లేక ఈ విషయాన్ని తోపుడు బండి ఫౌండేషన్ వారి దృష్టి తీసుకోవడంతో ల్యాప్టాప్ విద్యార్థిని సమైక్య సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ కలలను నెరవేర్చేందుకు ప్రోత్సహించారు. సమైఖ్య ప్రస్తుతం పాల్వంచలోని అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో 3వ సంవత్సరం చదువుతోంది. రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తోపుడు బండి ఫౌండేషన్ ఛైర్మెన్ ఉష సాధిక్ అలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, దయాల కిషోర్, ఉపాధ్యాయులు నిర్మల, లక్ష్మీ ప్రసన్న, మాజి సర్పంచ్ బంకా బాబు, రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్తెనపల్లి నరసింహచారి, అన్నపూర్ణ, యేసు, తోపుడు బండి టీమ్ సభ్యులు మౌర్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం

నవతెలంగాణ-పెనుబల్లి

ప్రజా పాలన గ్రామసభ సందర్భంగా మండలంలోని రామ చంద్రపురంలో కరి ముల్లా కాంగ్రెస్ నాయకులు కరీముల్లా ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్ట రాగమయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను అర్హులకు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగం అనంతరం లబ్దిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు, పెనుబల్లి ఏఎంసీ ఛైర్మెన్ భాగం నీరజ ప్రభాకర్‌చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ ఛైర్మెన్ దోమ ఆనంద్, వైస్ ఛైర్మెన్ కోటేశ్వరరావు, స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీఓ బి.అన్నపూర్ణ, ప్రభుత్వ అధికారులు, పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ గ్రామ నాయకులు, కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇల్లు

- **ఆర్‌డీఓ ఎల్.రాజేంద్రగౌడ్**

నవతెలంగాణ-కల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆర్డిఓ ఎల్.రాజేంద్రగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల్లో ఒక్కొక్క గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి సంక్షేమ పథకాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులకు మూడున్నర ఎకరాల వరి పొలం, ఏడున్నర ఎకరాలు మెట్టలోపు ఉన్నవారు అర్హులన్నారు. ఇంతకంటే ఎక్కువ ఉన్నవారికి ఆన్‌లైన్ చేయగానే అతని పేరు మీద ఏమేమి ఉన్నాయి అని మొత్తం ఆధార్ కార్డు ద్వారా తెలుస్తుందని తెలిపారు. ఆటోమేటిగ్గా ఆన్‌లైన్‌లోనే ఎంపిక రిజెక్ట్ అవుతుందన్నారు. నిబంధనలు లోబడి ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. మార్చి 31 లోపు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, మహిళా కూలి భరోసా పథకాల సంబంధించిన ఎంపికైన వారికి పొజిషన్ సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఉపాధి హామీ పనికి నెలలో 20 రోజులు తప్పనిసరిగా హాజరైన వారు సెంటు భూమి కూడా లేనివారు మాత్రమే మహిళా భరోసాకి ఎంపిక చేస్తారన్నారు. సాగులో ఉన్న ప్రతి ఎకరానికి రైతు భరోసా అవుతుందన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

- **చేతన ఫౌండేషన్ సీనియర్ వాలంటీర్‌కు ప్రశంసా పత్రం**

నవతెలంగాణ-ఖమ్మం



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆదివారం ఖమ్మం పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సీనియర్ వాలంటీర్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ముత్తినేని సురేష్‌కు ఖమ్మం కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. మున్నేరు వరదల సమయంలో నిరాశ్రయులైన వారికి చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్తినేని సురేష్ పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతంలోని ప్రజలకు ఆహారం, కూరగాయలు, నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేశారు. సంస్థ వాలంటీర్ కు అవార్డు రావడం పట్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెనిగళ్ళ రవి, ఫౌండేషన్ ప్రస్తుత అధ్యక్షులు వెనిగళ్ళ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ దొడ్డ సీతారామయ్య, సభ్యులు మాదినేని నరసింహారావు, దొడ్డ కృష్ణారావు, చంద్రకాని నవీన్, షేక్ రషీద్ హర్షం వ్యక్తం చేశారు.



నిత్యం ప్రజల కోసం పోరాటం చేసిన ప్రజానాయకుడు కాసాని

- **సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బండారు యాకయ్య**

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

నిత్యం ప్రజల కోసం పోరాటం చేసిన ప్రజానాయకుడు కాసాని ఐలయ్య అని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బండారు యాకయ్య అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గుమస్తాల సంఘం భవనంలో కాసాని ఐలయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభకు సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ నాయకురాలు పత్తిపాక నాగ సులోచన అధ్యక్షత వహించారు. ముందుగా కాసాని ఐలయ్య చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు బండారు యాకయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. అనంరతరం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ నాయకురాలు పత్తిపాక నాగ సులోచన అధ్యక్షత వహించిన సభలో బండారు యాకయ్య మాట్లాడుతూ కాసాని ఐలయ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నప్పుడే ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించాడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్, యర్రా రంజిత్, పార్టీ ఖమ్మం త్రీ టౌన్ నాయకులు శీలం వీరబాబు, షేక్ బాబు, వ్యాపార వర్గాల నాయకుడు పోతురాజు జార్జి, నాయిని నరసింహారావు, చీకటిమల్ల శ్రీనివాసరావు, కన్నె కంటి శ్రీనివాసాచారి, రంగు హనుమంతచారి, యర్రా నగేష్, వేముల వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం నాయకులు దుంగ్రోతు శంకర్, పున్నయ్య చౌదరి, పెద్దోజు ఉపేంద్రచారి, మద్ది శ్రీను, సర్వసుద్ది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, **MOHAMMED LIYAKATH ALI** S/O. **MAHAMOOD ALI MOHAMMAD**, (OLD NAME) has changed my INITIAL to **MOHAMMAD LIYAKATHALI** S/O **MAHAMOOD ALI MOHAMMAD** (NEW INITIAL) OCCU: PVT EMPLOYEE R/o. H.No. 15-2-3/3,YSR NAGAR,KHANAPURAM HAVELI KHAMMAM (DIST) T.S PASSPORT NO:C5166233

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ

నవతెలంగాణ-కల్లూరు



మండల పరిధిలోని మర్లపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాలకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ చిమిరాల సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమల నాయక్ చొరవతో ఆదివారం పాఠశాలకు రూ.30 వేల విలువగల వాటర్ ప్యూరిఫైయర్ వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాడ వాడలా మువ్వన్నెల రెపరెపలు

నవతెలంగాణ-వైరా

భారత దేశ గణతంత్ర 76 దినోత్సవం సందర్భంగా ఆదివారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సిహెచ్.వేణు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కే.శ్రీనివాసరావు, మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయంలో ఎంవిఐ హరి ప్రసాద్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సరస్వతి, వైరా ఏసిపి కార్యాలయంలో ఏసిపి రెహమాన్, సిఐ ఎన్.సాగర్, ఎస్ఐ బాగ్యరాజ్ తమ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఎక్సైజ్ ప్రాంతీయ కార్యాలయంలో సిఐ మమత, న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, వాణి వివేకానంద విద్యాలయంలో కరస్పాండెంట్ చుండూరు కోటేశ్వరరావు, పంచాయతీ రాజ్ డిఈ కార్యాలయంలో డిఈ వెంకటేశ్వరావు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. స్వచ్ఛంద సంస్థలు, ట్రేడ్ యూనియన్స్, ప్రభుత్వ విద్యా సంస్థలు 76 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాయి.

న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో..

న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ, భువన ప్రసాద్, నరసింహారావు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ పతాకావిష్కరణ గావించి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ, భువన ప్రసాద్, నరసింహారావు మాట్లాడారు.

బోనకల్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఆదివారం అధికారులు ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రురావత్ రమాదేవి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కడగండ్ల మధుబాబు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్‌కుమార్, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం కట్ట సురేంద్రబాబు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక అధికారిని ఇస్లావత్ సక్కుబాయి బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పాసంగులపాటి వెంకట పద్మావతి, బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లింగం జ్యోతిర్మయి, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని వేముల స్రవంతి, విద్యుత్ కార్యాలయంలో ఏఈ తోకల మనోహర్, నీటిపారుదల శాఖ కార్యాలయంలో తమ్మారపు వెంకటేశ్వర్లు, మండల పశు వైద్యాలయంలో వైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. బోనకల్ సొసైటీ కార్యాలయంలో సీఈఓ మండేపూడి వెంకటేశ్వరరావు, రావినూతల సొసైటీ కార్యాలయంలో ఛైర్మెన్ నారాయణ, లక్ష్మీపురం సొసైటీలో ఛైర్మన్ మాదినేని వీరభద్రరావు జాతీయ పథకాలను ఆవిష్కరించారు. ఎస్బిఐ తెలంగాణ గ్రామీణ బ్యాంకు డిసిసిబి బోనకల్ బ్రాంచ్‌లో మేనేజర్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ తహసిల్దార్ కార్యాలయాలలో జరిగిన కార్యక్రమాలలో ఎంపీఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, మండల పరిషత్ కార్యాలయ సూపరిండెండెంట్ మిట్టపల్లి రవికుమార్, ఈజీఎస్ ఏపీవో బసవోజ్ కృష్ణకుమారి, ఈసి బండి సత్యనారాయణ వివిధ పార్టీల నాయకులు, కార్యాలయాల సిబ్బంది, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ : భారత గణతంత్ర 76వ దినోత్సవ వేడుకలు శనివారం ముదిగొండలో వివిధ శాఖల కార్యాలయలతోపాటు పాఠశాలలు మండలంలోని 25 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాహశిల్దార్ కె. సునీతఎలిజిబెత్, సీఐ ఓ.మురళి, ఎంపిడిఓ ఎస్.శ్రీధర్ స్వామి, ఎంపీఓ వాల్మీకి కిషోర్, ముదిగొండ సొసైటీ ఛైర్మెన్ తుపాకుల యలగొండస్వామి, వైద్యాధికారులు అంకం అరుణాదేవి, కందిబండ ధర్మేంద్ర, పి.అశోక్, మన్యం రమేష్ బాబు, ఈజీఎస్ ఏపీఓ అడపాల రంగనాయకమ్మ, ఐకెపి ఎపిఎం వి.కల్పన, ఎఓ వేణు యాదవ్, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

గీతాంజలి పాఠశాలలో..

ఖమ్మం కార్పొరేషన్ : పట్టణంలోని శ్రీనివాస నగర్‌లో గల గీతాంజలి విద్యానికేతన్ పాఠశాలలో రిపబ్లిక్ డే ను ఘనంగా నిర్వహించారు. మొదటగా పాఠశాల డైరెక్టర్లు టి.పద్మ టి అరుస్లు స్వతంత్ర సమరయోధులకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ టీవీ అప్పారావు తరువాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు వాడవాడలో నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎల్.రాజేంద్రగౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్ఐ హరిత, ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు, పిఆర్‌డి ఈ రాంబాబు, వైద్యాధికారి నవ్య కాంత్, ఐకెపి ఎపిఎం రాంబాబు, ఎండిఓ డి.చంద్రశేఖర్, ఎంఈఓ పత్తిపాటి నివేదిత, పశువైద్యాధికారి కే.మమత, తహసీల్దార్ పులి సాంబశివుడు వారి వారి కార్యాలయాల్లో జెండాలు ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ ఛైర్మెన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఇన్‌చార్జి సబ్ రిజిస్టర్ రాజేష్, జలవనల శాఖ ఎస్ఇ వాసంతి, ఈఈ లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి, గురుకులపల కళాశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ, ప్రభుత్వ జూనియర్ కళాశాల కుతుంబాక శ్రీనివాసరావు, విద్యుత్‌శాఖ ఏఈ పి.వెంకట్, కల్లూరు, చెన్నూరు, పోచవరం కొర్లగూడెం, చిన్న కోరుకొండి, సొసైటీ ఛైర్మన్‌లు బోబోలు లక్ష్మణరావు, పాలెపు రామారావు, నర్వనేని పెద్ద అంజయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, చావా వెంకటేశ్వరరావు, ఆయ కార్యాలయాల్లో జండాలు ఆవిష్కరించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో కళాశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు జెండా ఆవిష్కరించారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. చిన్నారులు జాతీయస్థాయి నాయకుల వేషధారణతో ఆకట్టుకున్నారు.

సత్తుపల్లి రూరల్ : 15వ బెటాలియన్ బి.గంగారంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ పీజేపీసీ చటర్జీ పాల్గొని 60 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విధులపట్ల విశిష్ట సేవలు కనబరిచిన అధికారులకు, సిబ్బందికి పతాకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండంట్ ఎస్‌డీ రంగారెడ్డి, కానిస్టేబుల్ ఆఫీసర్స్, హెూం గార్డ్స్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్‌లో....

ఖమ్మం : నగరంలోని శ్రీనగర్ కాలనీలో స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలెజి, రెజొనెన్స్ స్కూల్‌లో గణతంత్ర దిన్సోతవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ నాయకుల వేషాధారనలో ఫ్యాన్సీ డ్రెస్‌లలో చిన్న చిన్న పిల్లలు ఆకర్షణగా నిలిచారు. ఆటపాటలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హార్వెస్ట్‌లో...

నగరంలోని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్‌లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ పార్వతీరెడ్డి జెండాను ఆవిష్కరించి జాతీయగీతాన్ని ఆలపించారు. అనంతరం ఎన్‌సిసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ స్థాయిలో కేరళరాష్ట్రంలో ఎన్.సి.సి ట్రెక్కింగ్ క్యాంప్లో పాల్గొని వచ్చిన కె.మణిదీప్‌రెడ్డి, పి.మహేందర్ రెడ్డిలతో పాటు ఏఎన్‌ఓ బాలకృష్ణను హార్వెస్ట్ యాజమాన్యం అభినందించారు. దేశభక్తి గీతాలను, నృత్యాలను, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, హార్వెస్ట్ జూనియర్ కళాశాల అకడమిక్ హెడ్ మీనన్‌రెడ్డి, సెంటర్ హెడ్ నరసింహారావు, సీనియర్ ఉపాధ్యాయులు విఎస్ఎన్ మూర్తి, ప్రైమరీ హెచ్.ఎమ్. మానస, అకడమిక్ ఇంచార్జ్ లు శ్యామల, సెప్ ఇంచార్జ్ ఉమామహేశ్వరరావు, నాగరాజు, స్టేట్ బోర్డ్ ఇంచార్జెస్ జాకీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐలో..

నగరంలోని జిల్లా పరిషత్ శాఖలోని భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఆవరణలోని అంబేద్కర్, గాంధీ విగ్రహాలను పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తొలుత ఎస్బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ షైక్ ఇబ్రహీం జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, ఆఫీసర్స్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ శివ కుమార్, బ్యాంక్ అధికారులు, సిబ్బంది, జిల్లా పరిషత్ అధికారులు సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ హృదయ్ పాఠశాలలో..

నగరంలోని నిర్మల్ హృదయ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ వంగా సాంబశివరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాలలో కల్చరల్ ఫెస్ట్‌ను నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వంగా సుధాకర్‌రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎ.పద్మజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రావణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టైనిటాట్స్ పాఠశాలలో...

నగరంలోని బస్ డిపో రోడ్డులో టైనిటాట్స్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

త్రివేణి పాఠశాలలో...

నగరంలోని త్రివేణి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత స్తంభాద్రి హాస్పిటల్స్ ఫిజిషియన్ అండ్ దయాబెటాలజిస్ట్ డాక్టర్ కృష్ణ సుమంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ ,కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో...

నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో డైరెక్టర్ కడారి రవీందర్ రెడ్డి జాతీయ జెండాని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిదిరాజ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో

తెలంగాణ పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా సంఘం కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మమునూర్ రాజేష్, కార్యదర్శి, గుప్తా, జెడ్పీ డిప్యూటీ సీఈవో నాగ పద్మజ, మాజీ జిల్లా అధ్యక్షుడు నడింపల్లి వేంకటపతి రాజు, పిఆర్ డిఈఈ మహేష్, బుగ్గవీటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


వైరా


వైరాన్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో..


బోనకల్


ముదిగొండ


గీతాంజలి పాఠశాలలో..


పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం


కల్లూరు


ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో...


సత్తుపల్లి రూరల్


త్రివేణి పాఠశాలలో...


రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్‌లో...


టైనిటాట్స్ పాఠశాలలో...


హార్వెస్ట్‌లో...


నిర్మల్ హృదయ్ పాఠశాలలో..


ఎస్‌బీఐలో..

ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలకు శ్రీకారం

- **సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు లబ్దిదారులకు అందజేత**

నవతెలంగాణ-ఎర్రుపాలెం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలనలో పేద ప్రజలకు అందించనున్న నాలుగు సంక్షేమ పథకాలను ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. మండలంలో ఎంపిక చేసిన రాజులదేవరపాడు గ్రామంలో నూరు శాతం అర్హులైన లబ్ధిదారులకు మం జూరు పత్రాలను జిల్లా ప్రత్యేక అధికారి అబ్దుల్ అలి మ్ అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఇరిగేషన్ డిఇ సాంబశివరావు అధ్యక్షత వహించారు. మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయిశివ వ్యవసాయ యోగ్యమైన పతి ఎకరాకు రైతు భరోసా పథకం కింద 2064 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. ఏపీవో నాగరాజు భూమిలేని నిరుపేదలకు ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పాటు పనిచేసిన కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 23 మందికి పత్రాలు అందజేశారు. తాసిల్దార్ మన్నె ఉషాశారద మంజూరైన 75 మందికి రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. మండల పరి షత్ అభివృద్ధి అధికారి సురేందర్ అర్హులైన 106 మందికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి



సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించి అర్హులందరికీ లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో అత్యంత పరమ పవిత్రమైన భారత రాజ్యాంగం వచ్చిన జనవరి 26వ తారీఖున ప్రజా సంక్షేమ పథకాల అ మలు ప్రారంభించినట్లు తెలిపారు. పేదల పక్షపాతిగా పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు ఎటువంటి అపోహలు చెందవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆలయ మాజీ ఛైర్మన్ బలూరి వెంకటేశ్వరరెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, నాయకులు బండారు నర సింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, చావా రామకృష్ణ, పసుపులేటి వెంకటనారాయణ, మూల్పూరి శ్రీనివాసరావు, దేవరకొండ శిరీష, అధికారులు ఎస్సై వెంకటేష్, ఎంపీఓ శ్రీలక్ష్మి, ఆర్‌ఐలు రవికుమార్, రాజశేఖర్, ఏపిఎం హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.





కాసానికి కన్నీటి వీడ్కోలు

హామీలు ఇస్తే అమలు చేస్తాం

- ప్రతిపక్షాల రాద్ధాంతాన్ని పట్టించుకోవద్దు
- ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే




నవతెలంగాణ-పినపాక

కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న 4 ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం మండలంలోని భూపాలపట్నం గ్రామపంచాయతీలో ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకాల మంజూరు కాపీలను ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సామాన్యుడి సంక్షేమ పథకాలు అందించలేకపోయిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంటే చూసి ఓర్వలేక రాద్ధాంతం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా భూపాలపట్నం పంచాయతీలో నూతనంగా 40 రేషన్ కార్డులు, 64 మంది పేదలకు ఇందిరమ్మ ఇల్లు, 19 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 41 మంది రైతులకు రైతు భరోసా మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీఓ దామోదర్ రావు, మండల ప్రత్యేక అధికారి ఏడీఏ బీ.తాతారావు, తహశీల్దార్ నరేష్, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వర రావు, డీటీ సమ్మయ్య, కే.బాలకృష్ణ, ఏఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ వీరభద్రస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ మండల శ్రేణులు, తదితరుల పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల్లో నాలుగు పథకాలు అయిన ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, రైతు ఆత్మీయ భరోసా పథకాలను ఊటుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లబ్దిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు బాధలు తెలిసిన ఒక పేద శాసన సభ్యుడిగా నిజమైన అర్హులకు మాత్రమే పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలు సమక్షంలోనే అందజేస్తామని అన్నారు. గెలిచినా, ఓడినా అనునిత్యం ప్రజల్లోనే ఉంటానని, సేవ చేస్తే మళ్లీ ప్రజలే గెలిపిస్తారని, లేకుంటే ప్రజలే ప్రజా తీర్పు ఇస్తారని, ఒకవేళ రానున్న రోజుల్లో ఓటమి చెందిన కూడా ఒక వృద్ధ ఆశ్రమం పెట్టి వృద్ధులకు, పేదలకు సేవ చేస్తా అన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ రోహిత్ రాజు హాజరు అయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు కోసం ఏర్పాటు చేసిన సర్వే గ్రామసభలు కోసం అధికారులు ఎంతో శ్రమించారని, వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, తహీల్దార్ జగదీష్ ప్రసాద్, ఎంపీడీఓ మహాలక్ష్మి, ఏఓ అనూష, ఏపీఓ ప్రమిళ, టెక్నికల్ అసిస్టెంట్ నాగజ్యోతి, ఏఈఓ సంధ్యారాణి పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కామ్రేడ్ కాసాని ఐలయ్యకు రేగా నివాళి

నవతెలంగాణ-మణుగూరు

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కాసాని ఐలయ్యకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు స్థానిక నాయకులతో కలిసి ఆదివారం నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతి తెలిపారు. అనంతరం సంతాప సభలో పాల్గొని మాట్లాడుతూ.. నేటి తరం నాయకులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని న్యాయంగా నిస్వార్థంగా ప్రజల పక్షాన పోరాడాలని పిలుపునిచ్చారు.



వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

- మెడికల్ కళాశాలకు పార్థివదేహం
- పోరాటయోధుడు కాసాని... సంతాప సభలో పలువురు వక్తలు





నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కాసాని ఐలయ్య (75) శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన భౌతికాయాన్ని కొత్తగూడెం జిల్లా సీపీఐ(ఎం) కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. రాత్రి సుజాతనగర్ తరలించారు. వేలాది మంది ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీలు, పలువర్గాల వర్గాల ప్రజల మధ్య సుజాతనగర్ తరలించారు. ఆయన నివాస గృహంలో ఉంచి, అనంతరం సుజాతనగర్ మండల పార్టీ కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం కాసాని భౌతికాయాన్ని ఉంచారు. శనివారం అర్ధరాత్రి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కాసాని భౌతికాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఆదివారం సుజాతనగర్‌లో పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన సంతాప సభ జరిగింది. ఈ సభలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ నాయకులు బి.వెంకట్, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్, యం.సాయిబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర రావు, గొర్రెల మేకల సంఘం రాష్ట్ర నాయకులు ఉడత రవీందర్, కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు మనమ రాఘవేంద్రరావు, కొత్తగూడెం సొసైటీ చైర్మెన్ మండే వీర హనుమంతరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బాలశౌరి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కొండపల్లి పవన్, కాంగ్రెస్ నాయకురాలు విజయబాయ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కందగట్ల సురేందర్, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు, ఆర్టీఏ సంఘం వెంకట పుల్లయ్య, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, సీపీఐ(ఎం) నాయకులు ఏజే.రమేష్, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ తదితరులు సంతాప సభలో మాట్లాడారు.

పేద ప్రజల సమస్యలు కమ్యూనిస్టుల ద్వారనే పరిష్కారం అవుతాయని, నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాంతం పనిచేసిన పోరాట యోధుడు కాసాని అని వక్తలు కొనియాడారు. ఏ పార్టీ అయినా వారితో మంచిగా ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కాసాని కృషి చేస్తారని తెలిపారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద నిరంతర పోరాటాలు చేసిన పోరాట యోధుడన్నారు. నిలువ నీడ ఉండాలని, ఉపాధి కావాలని, చేసిన పనికి కూలి రేట్లు పెరగాలని అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. పేద ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు చేసి జైలు జీవితం అనుభవించిన యోధుడు కాసాని అని నివాళి అర్పించారు. నాలుగు దశాబ్దాల పాటు సుజాతనగర్ పరిసర ప్రాంతాల అభివృద్ధి, ఈ ప్రాంత ప్రజల సమస్యల కోసం పాటుపడ్డాడన్నారు. రాష్ట్రంలోనే సుజాతనగర్ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. పార్టీ వారే సుమారు 30 సంవత్సరాలుగా సర్పంచ్‌లుగా ఎన్నుకున్న ప్రజలకు ఆదర్శ పాలన అందించిన ఘనత ఆయన సాధించారని తెలిపారు. ఆశయ సాధన కోసం ఎంతవరకైనా వెళ్లే సత్తువ ఉన్న వ్యక్తి అని అన్నారు. ఇటీవల కొత్తగూడెంను ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన క్రమంలో సుజాతనగర్ మండలాన్ని గ్రామీణంగా ఉంచాలని, కార్పొరేషన్‌లో కలపద్దని పోరాటాలు కొనసాగించిన పోరాట ధీరుడు అని కొనియాడారు. ఆయనతో ఉన్న సంబంధాలు, ఇతర పార్టీలతో కలిసి పనిచేసిన ఉద్యమాలు ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేశారు. అనంతరం పార్థివ దేహాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర, కేంద్ర, జిల్లా నాయకులు చివరిసారిగా కాసాని భౌతికయాన్ని వారి చేతుల మీదుగా ఎత్తుకుని మెడికల్ కళాశాల అంబులెన్స్‌లోకి ఎక్కించారు.

కన్నీటి వీడ్కోలు...

వారికోసం....వారి కుటుంబ సభ్యుల స్థితిగతుల కోసం... వారి పేదరికాన్ని తరిమికొట్టడం కోసం గత 40 సంవత్సరాలుగా అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి వారి బతుకుల్లో మెరుగులు దిద్దిన నాయకుడు కాసాని అని, అప్పటివరకు ప్రజల మధ్యన ఉండి ఒక్కసారిగా మృతి చెందడంతో సుజాతనగర్ ప్రజలు, పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు మరణ వార్తను జీర్ణించుకోలేకపోతున్నారు. సుజాతనగర్ సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో కాసాని అయిలయ్య భౌతికాయాన్ని ప్రజల సందర్శనార్థం పార్టీ శ్రేణులు ఉంచారు. వేలాదిగా తరలివచ్చి కడసారి కాసానిని చూసి కన్నీటి వీడ్కోలు పలికారు. తన వెంటే ఉంటూ తన భుజం తట్టి చైతన్యాన్ని నింపిన కాసాని ఇక లేరని రోధిస్తూ మహిళలు ఆయన భౌతికంపై పడి రోధించడం అందరినీ కలిసివేసింది. కుటుంబ సభ్యుల వేదనలు, పార్టీ శ్రేణుల కన్నీళ్ళ పర్యంతం సుజాతనగర్ ప్రాంత ప్రజలు రోదనల మధ్య కాసాని అయిలయ్య అంతిమ యాత్ర ముగిసింది. సంతాప సభ నుండి నేరుగా అంబులెన్స్ ద్వారా ఆయన భౌతికయాన్ని కొత్తగూడెం మెడికల్ కళాశాలకు తరలిస్తున్న క్రమంలో అంబులెన్స్ ముందు వేలాదిమంది పూలుచల్లుతూ....బాణాసంచ కాలుస్తూ...ఎర్రజెండాలు చేతబూని నృత్యాలు చేస్తూ....కడసారిగా కన్నీటి వీడ్కోలు పలికారు.





ఇల్లందుకు దక్కిన గౌరవం...

- ఉత్తమ తహసీల్దార్‌గా కోట రవికుమార్
- కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



నవతెలంగాణ-ఇల్లందు

ఇల్లందు మండల తహసీల్దార్ కోట రవికుమార్‌కు జిల్లాలో ఉత్తమ తహసీల్దారుగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడం, అర్హులైన వారికి లబ్ది చేకూర్చడం, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడటం, ఉపాధి హామీ అమలు, పంచాయతీల అభివృద్ధి తదితర కార్యక్రమాలలో పురోభివృద్ధి సాధించారు. మండలానికి అవార్డు రావడం, గౌరవం దక్కడం ఇదే ప్రథమం. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు తహసీల్దార్ కోట రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

రామయ్య ఇలాకలో రవీంద్రనాథ్ సేవలు బేష్..!

- కలెక్టర్ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న దేవస్థానం ఈఈ రవీంద్రనాథ్



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న రవీంద్రనాథ్‌కి ఉత్తమ సేవ ప్రశంస దక్కింది. సుదీర్ఘకాలంగా రామయ్య సేవలో వివిధ విభాగాలలో సేవలందిస్తున్న రవీంద్రనాథ్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులను గుర్తిస్తూ ప్రభుత్వం అందించే ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా ఆదివారం రవీంద్రనాథ్ అందుకున్నారు. వివాద రైతుడిగా పేరుపొందిన రవీంద్రనాథ్ ఆలయ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఇంజనీరింగ్ విభాగంలో తన విధులు నిర్వహిస్తూనే మాడవీధుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణకు అధికారుల ఆదేశాలను పాటిస్తూ నిర్వాసితులను సమన్వయం చేస్తూ పకడ్బందీగా సర్వే నిర్వహించడంలో ఈ.రవీంద్రనాథ్ కీలకంగా హరిస్తున్నారు. ముక్కోటి శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా గుత్తి దారుల ద్వారా నిర్వహించే తాత్కాలిక అభివృద్ధి పనులలో ఎటువంటి జాప్యం జరగకుండా నాణ్యతతో పనులు జరిగేలా కృషి చేయడంలో ఇంజనీరింగ్ విభాగము నుండి రవీంద్రనాథ్ చేస్తున్న కృషికి ఉన్నత అధికారుల నుండి ప్రశంసలు అందుకుంటున్న రవీంద్రనాథ్ ఈ సంవత్సరం ఉత్తమ ఉద్యోగిగ ఎన్నికవ్వటం పట్ల ఆలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లబ్దిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న నాలుగు పథకాల మంజూరు పత్రాలు రాయిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో లబ్దిదారులకు ఆదివారం స్థానిక ఎంపీడీవో డి.శ్రీనివాస్ అందజేశారు. ఈ మేరకు ఆయన స్థానిక తహసీల్దార్ వి.వి.శకుంతల, స్పెషల్ ఆఫీసర్, ఏఓ అనిల్ కుమార్‌లతో కలిసి మండలంలోని రాయిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. అందులో భాగంగా నలుగురు లబ్దిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మంజూరు పత్రాలు అధికారులు అందజేశారు. కాగా మొత్తం 713 మంది రైతు భరోసా లబ్దిదారులకు మంజూరు పత్రాలు అధికారులు అందజేశారు. అదేవిధంగా రేషన్ కార్డుల మంజూరు పత్రాలు 24 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 63 మంది లబ్దిదారులకు అధికారికంగా ఉత్తర్వుల పత్రాలు అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపీఓ రఘునాథ్, వివిధ శాఖల మండల అధికారులు, ఉద్యోగులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఉత్సాహభరిత వాతావరణంలో ఆదివారం నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దేశభక్తి జాతీయ గీతాలకు చిన్నారులు చేసిన నృత్యం, అదేవిధంగా స్వాతంత్ర పోరాటం పై ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులను ప్రధానం చేశారు. వేడుకల్లో భాగంగా జాతీయ నాయకుల చిత్రపటాలకు విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించగా మరో డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబులు మాట్లాడుతూ... ఎందరో తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చాక మన రాజ్యాంగాన్ని మనమే రాసుకొని మన చట్టాలను మనమే రూపొందించుకొని స్వేచ్ఛ స్వాతంత్రం ప్రతి భారతీయుడికి అందాలన్న లక్ష్యంతో రాజ్యాంగాన్ని రూపొందించుకొని జనవరి 26 నుండి భారత రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకు వచ్చారని, అందుకే జనవరి 26 గణతంత్ర దినోత్సవంగా దేశ ప్రజలు జరుపుకుంటున్నారని తెలిపారు. దేశంలో శాంతి సమగ్రతను కాపాడేందుకు విద్యార్థులు ముందుండాలని కోరారు. విద్యార్థి దశనుండే క్రమశిక్షణ అలవాటు చేసుకుంటూ దేశ ప్రతిష్టను పెంచే విధంగా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రధాన దేశాలలో మన భారత విద్యార్థులే రాణిస్తున్నారని, ఎంతోమంది మేధావులు మనదేశంలోనే స్వేచ్ఛ వాతావరణంలో విద్యను అభ్యసించి ప్రపంచంలో రాణిస్తున్నారని, అది మన దేశం గౌరవ ప్రతిష్టలను పెంచుతుందని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందించేందుకు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించేందుకు విద్యాసంస్థలు సిద్ధంగా ఉన్నాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా తొర్రి జాన్



నవతెలంగాణ-ఇల్లందు

ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు తోర్తి జాన్ ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఎయిడ్స్ ర్యాలీలు, ఇంకుడు గుత్తల నిర్మాణం, టాయిలెట్స్ లేని వృద్ధులకు వారి పాత ఇటుకలతో అప్పటి ఎంపీడీవో జాఫర్ ఖాన్ సూచనలు మేరకు మర్రిగూడెంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో టాయిలెట్స్ నిర్మించారు. డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలు, యాంటీ ర్యాగింగ్ కార్యక్రమాలు, వన మహోత్సవ కార్యక్రమం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం తదితర కార్యక్రమాలు ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీఎస్పీ చంద్రభాను, జూలూరుపాడు ఎస్ఐ రవి, ఇంటర్మీడియట్ డీఐ ఈఓ సిహెచ్.వెంకటేశ్వరరావు టీజీజేఎల్ఏ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ ఖుర్షీద్, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నంకొండ వెంకన్న, జిల్లా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



కోయ భాషలో ప్రశంసా పత్రాలు

- ఉత్తమ ఉద్యోగులను సత్కరించిన పీఓ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

గణతంత్ర దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ పరిధిలో వివిధ శాఖలలో పనిచేయుచున్న అధికారులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి విశిష్ట సేవలు అందించినందుకు గాను మొట్టమొదటిసారిగా కోయ భాషలో తెలుగు లిపి ద్వారా ప్రశంసా పత్రాలు ముద్రించి అందించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. ఆదివారం ఐటీడీఏ ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా గిరిజనులకు విశిష్ట సేవలు అందించిన అధికారులకు ఇతర ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించిన అనంతరం ఆయన మాట్లాడారు. గిరిజన సాంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అంతరించి పోకుండా అలాగే భాషా సంస్కృతిని నేటి యువత అవగాహన కల్పించుకునే ఉద్దేశంతో కోయ భాషను ప్రత్యేకంగా గుర్తించడంతో పాటు మరింత దగ్గరగా గిరిజనుల చెంత పనిచేస్తున్నట్లు అర్థం చేసుకోవడం కోసం కోయ భాషలో ముద్రించడం జరిగిందని అన్నారు.

ఉత్తమ అధికారిగా ఆర్టీవో వెంకటరామన్

- కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు



నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

ఉత్తమ అధికారి ఆర్టీవో వెంకటరామన్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రగతి మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్టీవో, ఎంవిఐ మనోహర్‌కు కలెక్టర్ ప్రశంస పత్రాన్ని అందించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

- పేదవారిని మాత్రమే ఇండ్ల కోసం ఎంపిక చేయండి : కలెక్టర్



నవతెలంగాణ-టేకులపల్లి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు గ్యారెంటీ పథకాలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపికైన కోయగూడెంలో ఎమ్మెల్యే, కలెక్టర్ జితేష్ వి.పటేల్ పైలెట్ ప్రాజెక్టు కింద కోయగూడెం పంచాయతీ నందు ఎంపికైన కుటుంబాలకు పత్రాలను అందించారు. కోయగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందించడం జరుగుతుందని, గత పాలకులు చెప్పింది కొండంత, చేసింది గోరంత అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, చేసే అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక, గ్రామ సభల్లో అల్లర్లు సృష్టిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎవరు నిరాశ చెందాల్సిన పనిలేదని, అర్హత గల వ్యక్తులు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని ప్రజలకు దిశా నిర్దేశం చేశారు.

కలెక్టర్ మాట్లాడుతూ... కోయగూడెంలో ఉన్న లబ్దిదారులకి శాంక్షన్ లెటర్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, తహసీల్దార్ నాగ భవాని, ఎంపీడీవో కోయగూడెం మాజీ సర్పంచ్ ఉమా-సురేందర్, ఇల్లందు డీఎస్పీ చంద్రబాను, టేకులపల్లి సీఐ తాటిపాముల సురేశ్, ఎస్ఐ శ్రీకాంత్, వివిధ శాఖ అధికారులు, మండల అధ్యక్షులు భూక్యా దేవానాయక్, నాయకులు ఈది గణేష్, మంగిలాల్, సర్దార్, రవి, బండ్ల రజినీ, బండ్ల శ్రీనివాసరావు, లక్కినేని శ్యామ్, మురళీ, జాల మురళీ, ఉదయ్, అశోక్, హనుమంతు, బన్సీ లాల్, కోటి, విజయ్, మూడు గణేష్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



నవతెలంగాణ-మణుగూరు

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండల మహిళా అధ్యక్షులు సౌజన్య, మణుగూరు శివాలయం చైర్మెన్ కూచిపూడి బాబు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
8
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com



కాసానికి కన్నీటి వీడ్కోలు

నవతెలంగాణ-సుజాతనగర్

గుండెపోటుతో మృతి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కాసాని ఐలయ్యకి పార్టీ మండల కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు ఆదివారం చివరిసారిగా కన్నీటి వీడ్కోలు తెలిపారు. ముఖ్యంగా పార్టీ మండల నాయకులు ఆయన మరణ వార్త తెలుసుకొని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పార్థివదేహాన్ని అంబులెన్స్‌లో కొత్తగూడెం మంచి కంటి భవన్లోకి తీసుకువచ్చారు. సాయంత్రం ఐదు గంటల వరకు అభిమానుల సందర్శన కోసం ఉంచారు. అనంతరం అక్కడనుండి సుజాతనగర్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి ఆయన పార్థివదేహాన్ని స్వగృహంనికి తరలించి, స్థానిక ప్రజల సందర్శనార్థం ఆదివారం ఉదయం వరకు తగిన ఏర్పాట్లు చేశారు. తరువాత అక్కడి నుండి స్థానిక చింతలపూడి సత్యం భవన్లోకి తరలించారు. సంతాప సభ అనంతరం మెడికల్ కళాశాలకు అప్పగించేంతవరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు నర్ర శివరామకృష్ణ, కోరుబోయిన నాగేశ్వరరావు, వీర్ల రమేష్, కాట్రేవుల తిరుపతిరావు, బచ్చలకూర శ్రీను, నల్లగోపు పుల్లయ్య కొండే కృష్ణ, ఉడుగుల శ్రీకాంత్, చింతలపూడి సాయి, బాలు, వెంకటేశ్వర్లు, గుని నాగచందర్, వీర్ల సత్యం, నాగ రత్నమ్మ తదితరులు ఉన్నారు.



వనవాసికి మూడు క్వింటాళ్ల బియ్యం వితరణ

నవతెలంగాణ-చర్ల

ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త త్రికుట ఆలయ నిర్వాహకులు గాధంశెట్టి నరసింహారావు-ప్రసన్న దంపతుల కుమారుడు నరసింహకు అమెరికా నందు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చింది. ఈ సందర్భంగా 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నరసింహారావు-ప్రసన్న దంపతులు వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యార్థి నిలయమునకు మూడు క్వింటాళ్ల బియ్యం, మిఠాయిలు, అరటి పండ్లు విద్యార్థులకు ఒకపూట భోజనమును ఏర్పాటు చేశారు. అంతేకాకుండా విద్యార్థులకు అవసరమగు పరుపులు, ఇతర అవసరాల నిమిత్తం మరో రూ.10 వేల నగదును నిలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దాతలు గత కొద్ది సంవత్సరాలుగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయమునకు వస్తురూపేనా, ధనరూపేన తమ వంతు సహాయ, సహకారాలను అందిస్తూ వస్తున్నారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు ప్రత్యేకమైన కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహారావు (రిటైర్డ్ హెడ్ మాస్టర్), ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ కుమార్, సహ కార్యదర్శి గోగికార్, రామలక్ష్మణ్, మండల మహిళా సభ్యురాలు బందా స్వరూప రాణి, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

బ్రిలియంట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బూర్గంపాడు



బూర్గంపాడు మండలం సారపాకలోని ప్రముఖ విద్యా సంస్థ సారపాక బ్రిలియంట్ హై స్కూల్, జూనియర్ కాలేజ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు జాతీయ పతాకాలను ఎగర వేస్తూ సారపాక పట్టణ వీధులలో జాతీయ నినాదాలతో స్వాతంత్ర్య సమర యోధుల వేష ధారణలతో ర్యాలీ నిర్వహిస్తూ విద్యార్థులు జాతీయ నినాదాలతో పురవీధులను హోరెత్తించారు. తదనంతరం జరిగిన జెండా వందన కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ బీఎస్ఆర్ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. జనవరి 19న నిర్వహించిన మండల స్థాయి బ్రిలియంట్ మెగా టాలెంట్ టెస్ట్‌లో విజయాన్ని సాధించిన ఇంగ్లీష్ మీడియం విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన ప్రగతి విద్యానికేతన్ విద్యార్థి తూము శ్రేయాన్, సెకండ్ ర్యాంక్ సాధించిన సారపాక జడ్పీహెచ్ఎస్ విద్యార్థినీ కె.వల్లీ శ్రీ అలివేని, థర్డ్ ర్యాంక్ సాధించిన మల్లెలమడుగు జడ్పీహెచ్ఎస్ విద్యార్థినీ బి.సంజన శ్రీలను, తెలుగు మీడియం కేటగిరిలో సారపాక జడ్పీహె చ్ఎస్ విద్యార్థినీ ఎం.సాత్విక, మల్లేలమడుగు విద్యార్థినీ సంజన, థర్డ్ ర్యాంక్ సాధించిన మొరంపల్లి బంజర జడ్పీహెచ్ఎస్ విద్యార్థినీ పి.ప్రణవిలకు కనుసోలేషన్ బహుమతులు సాధించిన మరికొందరు విద్యార్థులకు బీఎస్ఆర్ బహుమతులను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ జూనియర్ కాలేజ్, స్కూల్ ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



సంఘ విద్రోహక చర్యలను కట్టడి చేస్తాం

- సీఆర్పిఎఫ్ ఆదివాసీల అభ్యుదయాన్ని మెరుగుపరుస్తుంది
- 151 కమాండెంట్ రాజీవ్ కుమార్

నవతెలంగాణ-చర్ల



ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంఘవిద్రోహక చర్యలు చేపడితే కఠిన చర్యలు తప్పవని సీఆర్పిఎఫ్ 151వ కమాండెంట్ రాజీవ్ కుమార్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని మండల పరిధిలోని కలివేరు సీఆర్పిఎఫ్ 151 బెటాలియన్ ప్రధాన కార్యాలయం వద్ద త్రివర్ణ పదాకాన్ని ఎగురవేసి ఆయన మాట్లాడారు. అత్యంత మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన అటు చతిస్గడ్ ఇటు సమీప గ్రామాలలో మావోయిస్టుల ప్రాబల్యాన్ని క్రమంగా రూపుమాపుతూ ఆదివాసుల అభ్యుదయానికి అహర్నిశలు సీఆర్పిఎఫ్ శ్రమిస్తుందని ఆయన అన్నారు. దండకారణ్యంలో ఉన్న గ్రామాలకు రవాణా సౌకర్యం, విద్యా, వైద్యం మౌలిక సదుపాయాలు కల్పించడంలో సీఆర్పిఎఫ్ 151 బెటాలియన్ చొరవ తీసుకుంటుందని కమాండెంట్ తెలిపారు. గిరిజన గ్రామాల్లో జరిగిన సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో విద్యార్థులకు సైకిళ్లతో పాటు నిత్యావసర వస్తువులను సైతం అందించినట్లు కమాండెంట్ తెలిపారు. ఆయా కార్యక్రమాలలో సెకండ్ ఇన్ కమాండ్ అయోధ్య సింగ్, డిప్యూటీ కమాండంట్ రంజాన్ ప్రకాష్, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ కింతలి సౌమ్య, డాక్టర్ నీరజ్ పాండ్య సుబదర్, మేజర్ బిశ్వరూప్, దండపత్, ఇతర అధికారులు జవాన్లు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ఫిబ్రవరి 20న చేపట్టిన చలో అసెంబ్లీని జయప్రదం చేయాలని న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు ఆదివారం టేకులపల్లిలో మండల ప్రజలకు ఆదివారం పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను టేకులపల్లి లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కమిటీ కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి భూక్య హర్షా, ఐఎఫ్టియు నాయకులు డి.ప్రసాద్, కోటిలింగం, ఏఐకేఎంఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పాల్స్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



స్థానిక సెయింట్ పాల్స్ పాఠశాల ప్రాంగణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డా.కే.రాధామంజరి జాతీయ పతాకాన్ని ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక పాఠశాల నిర్వహణకు నియమ నిబంధనలు ఏ మేర అభివృద్ధికి దోహద పడతాయో దేశ అభివృద్ధికి రాజ్యాంగం అనేది కూడా అన్ని విభాగాల్లో అభివృద్ధికి పడుతుందని తెలియజేసారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ డా.కె.అబ్రహం, పాఠశాల డైరెక్టర్లు ఎస్.రాజేష్, డా.అలీనా శాంతి మాట్లాడుతూ సాంస్కృతిక కార్యకలాపాలలో పాల్గొని అలరించిన విద్యార్థులను అభినందించి, ఈ గణతంత్ర దినోత్సవం ఈనాటి మనందరి స్వేచ్ఛ, స్వతంత్ర, ఆర్థిక, సామాజిక, విద్య అభివృద్ధి భవిష్యత్ తరాలకు కూడా అందించాలని ఆకాంక్షిస్తూ ఈ వేడుకల్లో పాల్గొన్న తల్లిదండ్రులకు విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలి

- కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవం
- జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-పాల్వంచ

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. పాల్వంచలోని కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం జరిగాయి. గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రాజ్యాంగంలో ప్రజలకు అన్ని హక్కులు కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించారని, బ్రిటీష్ పరిపాలన నుండి విముక్తి పొందిన తర్వాత భారత పౌరులందరినీ ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి స్వాతంత్ర్య పోరాట ఆశాయాలను నెరవేర్చడానికి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామన్నారు. రాజ్యాంగ రచనలో పాల్గొన్న మహనీయులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఐడీఓసీలో సాంస్కృతిక కార్యక్రమాలు

76వ గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని ఐడీఓసీ కార్యాలయంలో సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రశంసా పత్రాలను అందజేశారు.

రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగుదాం : చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు

స్వాతంత్ర్య భారతాన్ని రాజ్యాంగ స్ఫూర్తితో మనందరం కలిసి ఇంకా ఎంతో కష్టపడి అభివృద్ధి చేయాల్సిన భాధ్యత ఉందని కేటీపీఎస్ ఐదు, ఆరు దశల చీఫ్ ఇంజనీర్ కె.ప్రభాకర్‌రావు అన్నారు. కర్మాగారంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు సర్వశ్రీ సత్యనారాయణ, ధర్మారావు, పి.కృష్ణ, ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టిజన్స్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం ప్రగతి మైదానంలో

కొత్తగూడెం : నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వివిధ శాఖల



అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లా ప్రగతి పై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్, ఎమ్మెల్యే కోరం, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ప్రశంసా పత్రాలు అందించారు.

సింగరేణి ఆధ్వర్యంలో : కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింరేణి చైర్మెన్ ఎన్.బలరామ్ మాట్లాడారు. మనకు గొప్ప రాజ్యాంగాన్ని ప్రసాదించిన స్ఫూర్తిప్రదాతలందరికీ మనందరి తరఫున ఘనమైన నివాళులు అర్పిస్తున్నానన్నారు. సింగరేణి ఏటా ఉత్పత్తి చేస్తున్న బొగ్గుతో మన రాష్ట్రంతోపాటు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. అలాగే 2 వేల చిన్న, మధ్యతరహా పరిశ్రమలైన సిమెంట్, స్పాంజ్ ఐరన్, పేపర్, సెరామిక్స్ ఎరువుల వంటి కర్మాగారాల అవసరాలను తీర్చగలుగుతున్నామన్నారు. అనంతరం కొత్తగూడెంలోని వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలు చేశారు. జీఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్స్ డి.సత్యనారాయణ రావు, జి.వేంకటేశ్వర రెడ్డి, ఏఐటీయూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్‌టియూసి జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మి పతి గౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో : ఈ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ ఎస్‌కె.సాబీర్ పాషా పిలుపు నిచ్చారు.



76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆటో, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ, పార్టీ కార్యాలయంతో పాటు వివిధ బస్తీల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో సాబీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెడ్డాడు నగేష్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, పాలమూరి శ్రీనివాస్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంలో

జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోధుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఎస్పి ఇన్‌స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్, జిల్లా కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్, ఆర్ఐలు, సీఐలు, ఎస్ఐలు, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో

కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, ఆళ్ల మురళి, తూము చౌదరి, పెదబాబు, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, కౌన్సిలర్ రైల్వే బోర్డు సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, తలుగు అనిల్, జయంతి మసూద్, మైనారిటీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, నాయకులు బాలిశెట్టి సుందర్ రాజ్, మసూద్, రావి రాంబాబు, పూనెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ కార్యాలయంలో : కొత్తగూడెం హౌసింగ్



బోర్డు లో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయములో సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు ఆధ్వర్యంలో జాతీయా జెండా ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మెన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు కర్నాటకపు రాంచందర్ రావు, పోటు వెంకటేశ్వర రావు సొసైటి సెక్రటరి పండ్ల సారయ్య, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొత్తగూడెం ఏరియాలో : కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయములో జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు, జాతీయ పతాకావిస్కరణ చేశారు. అనంతరం కొత్తగూడెం ఏరియా ప్రధాన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగముగా ప్రగతి వనం రుద్రంపూర్‌లో జాతీయ పతాకావిస్కరణ అనంతరం ఎస్ అండ్ పీ, ప్రయివేట్ సెక్యూరిటి గార్డ్స్, వివిధ పాట శాలల విద్యార్థుల కవాతును స్వీకరించారు. కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్‌టియూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేంద్ర బాబు, ఎస్.ఓ. టు జి.ఎం. జివి. కోటి రెడ్డి, ఉద్యోగుల్లు, పాల్గొన్నారు.

ఆకాశవాణిలో : కొత్తగూడెం ఆకాశవాణిలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హెడ్ బైరి శ్రీనివాసన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమ ంలో ప్రోగ్రామ్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్‌పీ కార్యాలయంలో : జిల్లా ప్రజా పరిషత్ భద్రాద్రి కొత్త గూడెం కార్యాలయంలో సీఈఓ బి.నాగలక్ష్మి జెండా ఆవిష్కరించారు. గౌరవ వందలన చేశారు. ఈ కార్యాల యంలో డిపిఆర్ఇ, జెడ్పీ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే లక్ష్యం

- నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఇల్లందు



రాష్ట్రంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కోరం కనుకయ్య అన్నారు. మండలంలోని పూబెల్లి గ్రామ పంచాయతీ కేంద్రంలో ఆదివారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ముందడుగు వేసింది అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు భరోసా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోట రవికుమార్, ఎండీఓ కె.ధన్ సింగ్, ఎంపీడీవో చిరంజీవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బానోత్ రాంబాబు, మాజీ సర్పంచ్ మూతి వెంకట్ నర్సు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-దమ్మపేట



అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మండలంలోని పలు చోట్ల జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో మండలంలోని మొద్దులగూడెం ఎన్టీఆర్ సర్కిల్‌లో జరిగిన గణతంత్ర వేడుకలతో పాటు, గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంతో పాటుగా తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలు, ప్రెస్ క్లబ్ లలో నిర్వహించిన వేడుకలలో పాల్గొని జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణంలో : మండల కేంద్రం దమ్మపేటలో గల జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ జూనియర్ సివిల్ జడ్జ్ సాయి శ్రీ పాల్గొనగా కోర్టులో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుంట శ్రీనివాస్ సీనియర్ న్యాయవాదులైన బార్ ప్రెసిడెంట్ మారం సతీష్ కుమార్, గొంది మురళీమోహన్, లక్కినేని నరేంద్రబాబు, ముప్పిడి శ్యామ్ సుధాకర్, నల్లపు ఉదయ్ కుమార్, తిర్నాటి సంజయ్ కుమార్, గోళ్ల భవాని కృష్ణ యాదవ్, ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, కోర్టు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాట నాయకుడు కాసాని

- సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళి

నవతెలంగాణ-చర్ల



పోరాటాల ద్వారానే పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయడం, అనేక పోరాటాలు నిర్వహించి నిర్బంధాలు తట్టుకున్న వ్యక్తి కాసాని ఐలయ్య అని, అతని జీవితం ప్రజలకు అంకితం అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మచ్చ రామారావు అన్నారు. స్థానిక బీఎస్ రామయ్య భవన్‌లో కారం నరేష్ అధ్యక్షతన ఆదివారం ఐలయ్యకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నిరుపేద కుటుంబంలో పుట్టి వామపక్ష భావాలతో కలిగి కాసాని ఐలయ్య పార్టీ సభ్యత్వం తీసుకుని ప్రజల్ని చైతన్యం పోరాటాలు వైపు మలచి పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుండి అనారోగ్యానికి గురైనప్పటికీ నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఆయన వెన్నుదన్నుగా నిలిచారని, చివరి వరకు పార్టీ ఎర్రజెండా విడవకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి మహోన్నత నాయకుడు కామ్రేడ్ కాసాని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పొడుపుకంటి సమ్మక్క, దొడ్డి హరి నాగ వర్మ, వరదల వరలక్ష్మి, బి.నవీన్ తదితరుల పాల్గొన్నారు.

దమ్మపేట హైస్కూల్‌కు ముఖద్వారపు బోర్డు వితరణ

నవతెలంగాణ-దమ్మపేట



దమ్మపేటలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ముఖద్వారపు పేరు బోర్డును స్థానిక సీనియర్ పాత్రికేయులు నవతెలంగాణ రిపోర్టర్ చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి వారి తల్లిదండ్రులు స్వర్గీయ చామర్తి పుండరీకాక్ష శాస్త్రి-వెంకట రమణమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఆదివారం బహూకరించారు. 76వ గణతంత్ర్య వేడుకలను పురష్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో అట్టి పేరు బోర్డును గొట్టిపర్తి నందం-జానకమ్మ దంపతులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన జెండా ఆవిష్కరణ వేడుక, విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో సాయి ప్రసాద్ శాస్త్రి పాల్గొని మాట్లాడారు. పాఠశాల అభివృద్ధి కోసం దమ్మపేట ప్రెస్ క్లబ్ తరపున సహాయ, సహకారాలు అందిస్తామని పాఠశాల అభివృద్ధికి తాము ఎప్పుడు ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, మీడియా మిత్రులు పిట్టల రాంబాబు, అక్కం సత్యనారాయణ, తోట మల్లేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

- తహసీల్దార్ పి.శ్రీనివాస్

నవతెలంగాణ-చర్ల



ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పి.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సుబ్బంపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల అర్హత పత్రాల పంపిణీ కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి సుధాకర్ అధికారులకు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడారు. క్షేత్రస్థాయి నుండి ఎటువంటి అవకతవకలు లేకుండా సర్వేలు నిర్వహించి నిరుపేదలను ఎంపిక చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని పలు శాఖా అధికారులకు ఆయన సూచించారు. సుబ్బంపేట గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన సర్వే ప్రకారం అర్హులైన 128 మందికి ఇందిరమ్మ ఇండ్లకు, 77 మంది నూతన రేషన్ కార్డులకు, 302 మంది రైతులకు రైతు భరోసాల తోపాటు నలుగురికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పత్రాలను లబ్ధిదారులకు అందించారు. అన్ని గ్రామ పంచాయతీలలో ఇదేవిధంగా లబ్ధిదారుల ఎంపిక చేసి ఆయా లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందించడం జరుగుతుందని మండల ప్రజలు ఎవరు నిరాశకు గురి కావద్దని మండల ప్రత్యేక అధికారి సుధాకర్ వివరించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ పరుచూరి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ యకులు చీమలమర్రి మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈదయ్య, వ్యవసాయ శాఖ అధికారిని సిలివేరు లావణ్య, ఎంపీఓ హజ్రత్ వలీ, కార్యదర్శుల జే.సర్వేశ్వరరావు, ఉదయ్ కుమార్, బి.నవీన్, శ్రీరామ్ మూర్తి, సైదులు, దయాకర్, శోభన్ బాబు, శరత్, కే.సురేష్, సిహెచ్ సురేష్, సిబ్బంది పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య కిట్లు అందజేసిన కలెక్టర్

నవతెలంగాణ-దమ్మపేట



జిల్లా కేంద్రం కొత్తగూడెం ప్రగతి మైదానంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతుల మీదుగా దమ్మపేట కల్లుగీత కార్మిక సొసైటీ సభ్యులు కాటమయ్య రక్ష కవచ్ కిట్‌లను అందుకున్నారు. ఈ సందర్భంగా దమ్మపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఇన్‌చార్జి పానుగంటి లక్ష్మణ్ గౌడ్, సభ్యులు మిడతా లక్ష్మీనారాయణ, గొల్లపల్లి ఆదినారాయణ, కాసగాని సూరిబాబు, పానుగంటి వెంకటేశ్వరరావు, బొమ్మగాని చిన్న లక్ష్మీనారాయణ, పర్సా చెన్నారావు, బైగాని సర్వేశ్వరరావు, గొల్లపల్లి ప్రసాదు, బైగాని రాంబాబు, కొనకళ్ళ గంగాధరరావు, పానుగంటి దుర్గారావు, కొనకళ్ళ చెన్నారావు, కొనకళ్ళ మహేష్ లకు కాటమయ్య రక్ష కవచ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వెనకబడిన తరగతుల డిపార్ట్మెంట్ వారు ఏర్పాటు చేసిన స్టాల్ సందర్శనకు వచ్చిన కలెక్టర్ స్టాల్ వద్ద ఉన్న దమ్మపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ జిల్లా అధికారిణి ఇందిర, సీనియర్ అసిస్టెంట్లు అట్టం లక్ష్మణరావు, నాగరాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లిలో రూ. 4.25లక్షల వ్యయంతో నిర్మాణం జరిగిన అంగన్వాడీ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ప్రారంభించారు. ఇదే ప్రాంతంలో రూ. 35లక్షలతో నిర్మాణం జరుగనున్న బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మెన్ దోమ ఆనంద్‌బాబు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ తోట సుజలరాణి, జేవీఆర్ ఓసీ పీవో ఎన్వీఆర్ ప్రహ్లాద్, కౌన్సిలర్లు మందపాటి పద్మజ్యోతి, కంటె నాగలక్ష్మి పాల్గొన్నారు. అంగన్వాడీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీడీపీవో కనకదుర్గ, సూపర్‌వైజర్లు మహాలక్ష్మి, గంగాజలం, సుజాత, రమాదేవి, రజిని, టీచర్లు రామేశ్వరి, నాగలక్ష్మి, వీరకుమారి, శకుంతల, అరుణ, మంగతాయారు, రాధ, రెహ్మతున్నీసా, స్వాతి, విజయకుమారి పాల్గొన్నారు. అనంతరం స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఏర్పాటవుతున్న ఇందిరమ్మ మోడ్రన్ హౌస్‌ను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు ఉత్తమ అధికారి అవార్డు

నవతెలంగాణ-వేంసూరు



ఇంటిలిజెన్స్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణకు ఉత్తమ అధికారిగా రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఆదివారం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. అవార్డు రావడం పట్ల ఎస్సై వీరప్రసాద్, పోలీస్ సిబ్బంది పలు పార్టీల నాయకులు అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచితంగా వెయింగ్ మిషన్లు అందజేత

నవతెలంగాణ-ఖమ్మం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి సూచనల మేరకు 59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు చల్లా కృష్ణ ఆధ్వర్యంలో అతని టీం సభ్యులు అంగన్‌వాడీ కేంద్రాలకు వెయింగ్ మిషన్లు ఉచితంగా అందించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆ డివిజన్‌లోని నాలుగు అంగన్ వాడీ కేంద్రాలకు ఈ మిషన్లను పంపిణీ చేశారు.

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన రేవతికి సన్మానం

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలో బాణాపురం గ్రామానికి చెందిన రేవతి,అదే గ్రామ హైస్కూల్లో 9వ తరగతి చదువుతూ ఆటల్లో రాణిస్తూ క్రికెట్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన బెందు రేవతిని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతో పాటు, ఉపాధ్యాయులు, పిఈటి గ్రామస్తులు అభినందిస్తూ గ్రామంలో ఆ విద్యార్థినిని ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వట్టికూటి వెంకటేశ్వర్లు, ఆవుల లక్ష్మారెడ్డి, ఉన్నం పూర్ణచంద్రరావు, బెందు లక్ష్మణ్, మర్రి శ్రీను, బొడ్డు బొందయ్య, మరికంటి వెంకటేశ్వర్లు రేవతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ల్యాబ్‌ను ప్రారంభించిన హెచ్ఎం

నవతెలంగాణ-ముదిగొండ

మండల కేంద్రమైన ముదిగొండ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్కూల్ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు అవధానుల మురళీకృష్ణ పర్యవేక్షణలో ఆదివారం ఏర్పాటు చేసిన గణిత శాస్త్ర ల్యాబ్‌ను ప్రధానోపాధ్యాయులు కె.శాంతి లాంఛనీయంగా ప్రారంభించారు. గణితశాస్త్రం ఉపాధ్యాయులు మురళీకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు.

మాంసం విక్రయదారులకు జరిమానా

నవతెలంగాణ- ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మంనగర పాలక సంస్థ పరిధిలోని చికెన్, మటన్, చేపల దుకాణాలను జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా తెరవకూడదని మునిసిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాలను పట్టించుకోకుండా కొంతమంది చికెన్ మరియు మటన్ దుకాణదారులు షాపులు తెరిచి చికెన్, మటన్ అమ్ముతున్నందున వారికి మున్సిపల్ అధికారులు మొత్తం రూ.31వేల జరిమానా విధించారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ మల్లయ్య, వెంకటేశ్వర్లు, భీమయ్య పాల్గొన్నారు

లయన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ - బోనకల్

లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ ఐ కేర్ హాస్పటల్ వైరా వారి ఉచిత కంటి వైద్య శిబిరం మండల పరిధిలోని రాయన్నపేట గ్రామంలో ఆదివారం నిర్వహించారు. లయన్ ఐ కేర్ హాస్పిటల్ వైద్యులు గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. సందర్భంగా పలు సూచనలు చేశారు. అవసరం ఉన్నవారికి మందులు అందించి ఆపరేషన్ చేయవలసిన వారి వివరాలను నమోదు చేసుకున్నారు. త్వరలో జరిగే ఐ కేర్ హాస్పిటల్ లో జరిగే కంటి ఆపరేషన్లకు హాజరుకావాలని సూచించారు. ఈ సందర్భంగా లయన్ ఐ కేర్ కంటి హాస్పటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యామ్ బాబు, ఉంద్రు వరలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా సేవలు అందించడమే లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ధ్యేయం అన్నారు. ఎంతోమందికి కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు చేసినట్టు తెలిపారు. రాయన్నపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉచిత క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రవి చంద్ర, కాంగ్రెస్ నాయకులు కార్నాటి రామకోటేశ్వరరావు, ఆర్ఎంపిడబ్ల్యూ ఏటిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, కొంగర పూర్ణచంద్రరావు, బొమ్మినేని నాగేశ్వ రరావు, చావా నాగేశ్వరావు, పారా వెంకటేశ్వరావు, కర్నాటి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

రూ.37 వేల కంప్యూటర్ అందజేత

నవతెలంగాణ-కారేపల్లి

చదువుకున్న పాఠశాలలో సౌకర్యాలు కల్పించి నేటి విద్యార్థుల చదువులకు తోడ్పాడాలని తలచిన 1992-93 పూర్వ విద్యార్థులు కారేపల్లి హైస్కూల్ కంప్యూటర్‌ను వితరణ చేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల హెచ్ఎం కు రూ.37వేల విలువైన కంప్యూటర్, ప్రింటర్ లను అందజేశారు. కారేపల్లి హైస్కూల్‌లో 1992-93 సంవత్సవ పదోతరగతి బ్యాచ్ 31 ఏండ్ల తరువాత ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా తాము చదివిన పాఠశాలకు హితోధికంగా సాయం అందించాలని తలచిందే తడువు పాఠశాల, విద్యార్థుల అవసరాలకు కంప్యూటర్, ప్రింటర్‌ను కొనుగోలు చేసి అందజేశారు. పూర్వ విద్యార్థుల సేవా నిరతిని హెచ్ఎం అభినందించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కందుల ప్రసాద్, బానోత్ లక్ష్మన్, నక్క వినయ్‌సాగర్, సామినేని రవి, పిచ్చయ్య, ఎస్‌కె.సొందు, బాబులాల్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వెంకటరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-ముదిగొండ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేసే నాలుగు పథకాలను మండల పరిధిలో ఖానాపురం గ్రామంలో ఆదివారం ప్రారంభించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మాజీ జడ్పిటిసి పసుపులేటి దుర్గావెంకట్ దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. మోడల్ గ్రామంగా ఖానాపురంను ఎంపిక చేసిన రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు మాజీ జెడ్పిటిసి పసుపులేటి దుర్గావెంకట్,గ్రామ మాజీ సర్పంచ్ మాలోజీ ఉషాగోవిందు దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, నాయకులు బుల్లెట్ బాబు, పసుపులేటి దేవేంద్రం, పోకల బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రభుత్వ అధికారి అవార్డు అందుకున్న ఏఈఓ రవితేజ

నవతెలంగాణ- కూసుమంచి



ఉత్తమ సేవల గాను 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని జుజ్జులరావుపేట క్లస్టర్‌లో ఏఈఓగా రైతులకు అందించిన ఉత్తమ సేవలగాను ఏఈఓ టి.రవితేజకు ఆదివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ చేతుల మీదుగా ఉత్తమ ప్రభుత్వ అధికారి సేవ అవార్డుతో పాటు, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఏఈఓను అభినందించారు.

అంబేద్కర్ ఆశయాలే కాంగ్రెస్ లక్ష్యాలు

- స్త్రీ శక్తి పథకానికి రూ.30 కోట్లు కేటాయింపు
- మహిళా సాధికారతతోనే సామాజిక అభివృద్ధి
- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

నవతెలంగాణ-అశ్వారావుపేట



అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యాలను ప్రజాపాలన విధానంలో అమలు చేస్తున్నాం అని, అందులో భాగంగానే ఆయన నేతృత్వం వహించిన రాజ్యాంగం అమలు అయిన రోజునే నాలుగు పథకాలను ప్రారంభించడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ప్రజాపాలన-పథకాలు ప్రారంభోత్సవం పేరుతో ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలను మండలంలోని పాత రెడ్డిగూడెం పంచాయితీలో ఆదివారం లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్తి కొండ రెడ్ల గిరిజన గ్రామం అయిన ఈ పంచాయితీలో 210 కుటుంబాలు ఉండగా నాలుగు పథకాలలో 304 మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసి రూ.5 కోట్ల 51 లక్షల 76 వేలు నిధులు కేటాయించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకానికి మండలానికి రూ.30 కోట్లు కేటాయించామని అయినా మహిళలు వినియోగించుకోవడంలో వెనుకబడి ఉన్నారని తెలిపారు. నాలుగు పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు స్వయంగా అర్హత పత్రాలను అందజేస్తానని అన్నారు. గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన మిత్ర సేన, తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరావులు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశారు. ప్రజా సంక్షేమం నేను తలపెట్టిన అభివృద్ధి యజ్ఞంలో అధికారులు సైతం నిర్విరామ కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, పశుసంవర్ధక శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ ప్రదీప్ కుమార్, తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఏవో శివరాం ప్రసాద్, ఈజీఎస్ ఏపీవో రామచంద్రరావు, పీఏసీఎస్ అశ్వారావుపేట అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, నాయకులు సుంకవల్లి వీరభద్రరావు, ప్రమోద్, నంద్రు రమేష్ పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలి

- భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి
- సీపీఐ(ఎం) స్టడీ సర్కిల్లో విద్యావేత్త ఎంఎస్.రఫీ

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్



రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రముఖ విద్యావేత్త ఎస్.ఎం.రఫీ పిలుపునిచ్చారు. స్థానిక గుమస్తాల సంఘ భవనంలో సీపీఐ(ఎం) ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు ఎస్కే.ఇమామ్ అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త ఎస్ఎం రఫీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అంటే ప్రజాస్వామ్యం అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వం కలిగి ఉంటారని అందరికీ విద్య అందరికీ ఉపాధి అందరికీ వైద్యం కలిగి ఉండాలని రాజ్యాంగం చెప్పుతుందని వివరించారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యమే లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ స్టడీ సర్కిల్‌లో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బండారు యాకయ్య, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యురాలు పత్తిపాక నాగ సులోచన, డివిజన్ కమిటీ సభ్యులు యర్రా రంజిత్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం వీరబాబు, త్రీ టౌన్ కమిటీ సభ్యులు ఎస్కే.బాబు, పోతురాజు జార్జి, రంగ హనుమంతచారి, శ్రీనివాసాచారి, యర్రా నగేష్, నాయిని నరసింహారావు, పెద్దోజు ఉపేంద్ర చారి, సర్వసిద్ధి నాగేశ్వరరావు, వేముల వెంకటేశ్వర్లు, పున్నయ్య, శంకర్, మద్ది శీను తదితరులు పాల్గొన్నారు.

'అభినవ్'లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

- 200 అడుగుల జెండాతో భారీ ర్యాలీ

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్





గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలో త్రీ టౌన్‌లోని పంపింగ్ వెల్ రోడ్‌లోని అభినవ్ హై స్కూల్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం 200 అడుగుల నిడివిగల జాతీయ జెండాను తమ పాఠశాల నుండి గాంధీచౌక్‌లోని గాంధీ విగ్రహం వరకు 600 మంది విద్యార్థులతో ర్యాలీగా వెళుతూ రాజీవ్ గాంధీ, గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పారుపల్లి వెంకటరమణ డైరెక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల త్యాగాలు ఫలితంగా భారతదేశంలో స్వతంత్రం వచ్చిందని వారందరినీ మనం ఎల్లవేళలా గౌరవించుకోవాలని నేటి బాలలే రేపటి పౌరులు అని బాల్యం నుంచే స్వతంత్ర సంగ్రామ స్ఫూర్తిని అలవాటు చేసుకోవాలని అన్నారు. 200 అడుగుల నిడివిగల జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీ విద్యార్థులలో దేశభక్తిని, స్వతంత్ర సమరయోధుల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు.

మహారాజశ్రీ ఏజెంట్ టు గవర్నమెంట్ (జిల్లా కలెక్టర్) కోర్టు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
ఒ.యస్. నెం. 416/2024
బిట్వీన్ :
1) బొడెం గోపాలకృష్ణ
2) బొడెం సాయి తేజక్
.........వాదులు
మరియు
ఎవరికి సంబంధించితే వారికి
.... ప్రతివాది
ఎవరికి సంబంధించితే వారికి
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా... పైన తెలిపిన వాదులు లేట్ పరిమి శ్రీ లక్ష్మి అలియాస్ బొడెం శ్రీలక్ష్మి గారికి వారసులుగా డిక్లరేషన్ కేసు వేసియున్నారు. పైన తెలిపిన కేసులో ఎవ్వరికైనా అభ్యంతరములు ఉన్న యెడల పైన ఉదహరించిన కేసులో అభ్యంతరములను తెలియజేసుగొనుటకు ది.15-02-2025కు కోర్టు వారు వాయిదా వేసినారు. కావున మీరు పైన ఉదహరించిన కేసు ది. 15-02-2025న ఉ.గం. 10.30 ని॥లకు కోర్టు నకు హాజరు అయ్యి, మీ యొక్క అభ్యంతరములు తెలియజేసుకోగలరు. లేని యెడల మీ పరోక్షమున పైన తెలిపిన వాదులు వారసులుగా తీర్మానించబడును.
//కోర్టు వారి అనుమతితో//
కొత్తగూడెం ఇట్లు
ది. 26-01-2025
బి.చిరంజీవిరావు
జి.వి. హరిప్రసాద్
బి. రాజా శేఖర్‌రావు
న్యాయవాదులు, కొత్తగూడెం.
సెల్ : 9440108535

లకారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో... నడక పోటీలు





నవతెలంగాణ, ఖమ్మం :లకారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడకపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఖమ్మం నగరంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్రౌండ్‌లలో రోజూ మార్నింగ్ వాక్ చేస్తున్న వాకర్&్స సుమారు 250 మంది ఈ పోటీల్లో పాల్గోన్నారు. గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంచి ఆరోగ్యాన్ని పొందడం కోసం " ప్రతిరోజూ నడక" అనే నినాదాన్ని విస్తృతంగా అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో నిర్వహించిన ఈ పోటీల్లో వివిధ వయసుల క్యాటగిరీలుగా విభజించి పోటీలు నిర్వహించడం జరిగింది. మహిళలు మరియు పురుషులకు వేరువేరుగా పోటీలు జరిగాయి. 30-40,40-50, 50-60, 60-70, 70-85 వయస్సు గల వారికి వివిధ క్యాటగిరీలుగా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రతి క్యాటగిరిలో ఇవ్వడం జరిగింది. గెలుపొందిన విజేతలకు స్పర్శ న్యూరో ఎమర్జెన్సీ హాస్పిటల్ వారు బహుమతులు, షీల్డులు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్పర్శ భాస్కర్, లకారం క్లబ్ అధ్యక్షులు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తా శ్రీనివాసరావు, డిపిసి రావు, ఖాదర్‌బాబా, డాక్టర్ సామినేని సీతయ్య, బోగి వెంకన్న, జ్ఞానేశ్వర్, కార్పోరేటర్ దాదె అమృత, సందీప్, బాలాజీసింగ్, బండారు శ్రీను, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

108 సిబ్బందికి ఉత్తమ అవార్డులు

నవతెలంగాణ - బోనకల్





బోనకల్ 108 సిబ్బందికి సంబంధించి ఇద్దరికీ ఉత్తమ సేవా అవార్డులు దక్కాయి. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నంద్రు మనోహర్, పైలెట్ చిత్తారు గోపాలకృష్ణలకు ఉత్తమ సేవా అవార్డులు దక్కాయి. మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన ఎం.హరికృష్ణ ఈనెల 8వ తేదీన పురుగుమందు తాగాడు. కుటుంబ సభ్యులు 108క సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బంది నంద్రు మనోహర్, పైలట్ చిత్తారి గోపాలకృష్ణ హుటాహుటీనా ముష్టికుంట వెళ్లి హరికృష్ణ ను ఖమ్మంలోనే ఆసుపత్రిలో చేర్పించారు. నంద్రు మనోహర్ ప్రాథమిక చికిత్స చేస్తూ, పైలట్ గోపాలకృష్ణ 108 ని ఖమ్మం ఆస్పత్రికి తీసుకెళ్లి హరికృష్ణ ప్రాణాలను కాపాడారు. దీంతో మనోహర్, గోపాలకృష్ణలను ఉత్తమ సేవా అవార్డులకు ఎంపిక చేశారు. వీరిద్దరికీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం లో జరిగిన పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఉత్తమ అవార్డులు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారిని 108 సిబ్బంది పలువురు అభినందించారు.

సంఘాల పునర్విభజనతో విస్తరించనున్న సేవలు

రైతులు రుణాలు రెన్యూవల్ చేసుకోవాలి : సొసైటీ చైర్మన్ దుగ్గినేని

నవతెలంగాణ-కారేపల్లి

సహకార సంఘాల పునర్విభజన పక్రియ నడుస్తుందని దీంతో రైతులకు పలు సేవలు అందుబాటులోకి రానున్నాయని కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. కారేపల్లి సొసైటీలో ఆదివారం జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీ సేవల విస్తరించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వైరా నియోజవర్గంలోని ఐదు మండలాల పరిధిలోని సోసైటీలను పునర్విభజన చేయాలని ప్రభుత్వానికి అభ్యర్ధన పంపారన్నారు. దానిలో భాగంగా కారేపల్లి సహకార సంఘాన్ని నాల్గు సంఘాలుగా పునర్విభజన కానుందన్నారు. నాల్గు సంఘాల ఏర్పాటు సోసైటీ ద్వారా ప్రతిపాదనలు పంపటం జరిగిందన్నారు. మండలంలో కారేపల్లి సోసైటీతో పాటు అదనంగా సీతారాంపురం, మాణిక్యారం, గేటుకారేపల్లి సోసైటీలు ఏర్పడనున్నాయని తెలిపారు. సంఘాల విస్తరణ తో రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో కి వస్తాయని, రుణ పరపతి పెరుగుతుందన్నారు. కారేపల్లి సంఘం ద్వారా రైతులకు నిత్యం ఎరువులు కొరత లేకుండా అందుబాటులో ఉండటం జరుగుతుందన్నారు. గతేడాది సంఘం పరపతి, పరపతేతర వ్యాపారం రూ. 20 కోట్లు చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 4వ విడుత రుణమాఫీలో సంఘంలోని 149 రైతులకు రూ. 67 లక్షలుమాఫీ వచ్చిందని ఆ పైకాన్ని రైతుల రుణ ఖాతాలలో జమ చేయటం జరిగిందన్నారు. మాఫీ పొంది తిరిగి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు తిరిగి రుణాలు ఇవ్వడం చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కారేపల్లి సొసైటీ ఎఫ్.పీ.వో (ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్) సేవలు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీని ద్వారా రైతుల భాగస్వామ్యంతో రైతు ఉత్పత్తులు కొనుగోలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ రుణాలు సకాలంలో రెన్యూవల్ చేసుకోవడం ద్వారా వడ్డీ రాయితీ తో పాటు మరింత రుణ పరపతి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ జిల్లా నాయకులు బానోత్ రామ్మూర్తి, పెద్దబోయిన ఉమాశంకర్, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీనివాసరావు, ఇల్లంగి పాపమ్మ, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, రైతులు చందావత్ రవి, భూక్యా శ్రీను, మద్దెబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఉత్తమ అధికారిగా ఎంపిక

నవతెలంగాణ - బోనకల్



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా (సిహెచ్ఓ) విధులు నిర్వహిస్తున్న పెద్దినేని శ్రీనివాసరావుని ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో పెద్దినేని శ్రీనివాసరావుకు జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం అందజేశారు. వైద్య ఆరోగ్యశాఖలో పెద్దినేని శ్రీనివాసరావు 42 సంవత్సరాలుగా వివిధ హొదాలలో పనిచేశారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓగా పనిచేస్తూ మండల వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించారు. తన సేవలను గుర్తించి ఉత్తమ అధికారిక ఎంపిక చేసే అవార్డు అందజేసిన ప్రభుత్వానికి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెద్దినేని శ్రీనివాసరావుని మండల వైద్యాధికారిని వేముల స్రవంతి, హెల్త్ సూపర్వైజర్లు మందా దానయ్య సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

పరిశ పుల్లయ్యకు ప్రశంసాపత్రం

నవతెలంగాణ-ఖమ్మం



పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పరిశ పుల్లయ్య గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పరిశ పుల్లయ్య గడిచిన మూడేళ్లుగా ట్రస్టు పేరుతో విభిన్న రంగాల్లో సేవలు అందిస్తున్నారు. ఆర్థికంగా -వెనకబడి ఉన్నత విద్యను అభ్యసించలేని విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడంతో పాటు విద్యారంగ అభివృద్ధిలో భాగంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారు. పరిశ పుల్లయ్యకు రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంసాపత్రం లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

గార్లపాడులో లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేత

నవతెలంగాణ - బోనకల్



గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మండల పరిధిలోని గార్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల అధికారులు నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి కదారు విజయ్ భాస్కర్ రెడ్డి, మండల తహసిల్దార్ అనిశెట్టి పొన్నం చందర్ ఎంపీడీవో రురావత్ రమాదేవి మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్ గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్ లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. గార్లపాడు గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 27 మంది, రైతు భరోసాకు 632 మంది, ఇందిరమ్మ ఇల్లు 22 మంది, కొత్త రేషన్ కార్డులు 31మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇంకా అర్హులు ఉండి ప్రభుత్వం ప్రకటించిన పథకాలలో పేర్లు రానివారు ఉంటే ఆందోళన చెందవద్దని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపిఓ బసవోజు కృష్ణకుమారి, మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్, టీపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, కలకోట సహకార సంఘం అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్, తదితర నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రికి పాలాభిషేకం

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు లబ్ధిదారులు గార్లపాడు గ్రామంలో పాలాభిషేకం చేశారు.

నేడు ఇనుకొండ గౌరమ్మ సంస్మరణ సభ

నవతెలంగాణ- కొణిజర్ల



సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఇనుకొండ గౌరమ్మ(98) అనారోగ్యంతో ఈనెల 15వ తేదీన మృతిచెందారు. కుటుంబ సభ్యులు మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామపంచాయతీ అనంతారం గ్రామంలో సోమవారం సంస్మరణ సభ నిర్వహించనున్నారు. పెద్దగోపతి గ్రామ పంచాయతీ పరిధిలోని అనంతారం గ్రామంలో పార్టీ నిర్మాణంలో నారాయణ భార్య గౌరమ్మ కీలక భూమిక పోషించారు. భర్త నారాయణ చేస్తున్న ఉద్యమాలకు సహకరిస్తూ తుదిశ్వాస వరకు ఎర్రజెండా వదలలేదు గౌరమ్మ. నారాయణ, గౌరమ్మ దంపతులకు పదిమంది సంతానం అయినప్పటికీ నిర్బంధాలను తట్టుకొని తన జీవితాన్ని కుటుంబానికి పార్టీకి అంకితం చేసింది. ఆమెకు ఆరుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. అందులో ఒకరూ ఇనుకొండ తిరుమలి ఢిల్లీలో ప్రొఫెసర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. మరో కూమారుడు గోవిందరావు ఢిల్లీలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. మూడో కుమారుడు రవీంద్రం క్యాస్టు, పొలిటికల్ పవర్ అనే అంశంపై పిహెచ్‌డి చేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రవేట్ కాలేజ్‌లో ప్రొఫెసర్‌గా బాధ్యతల్లో ఉన్నారు. మిగిలిన ముగ్గురు కుమారులు గ్రామంలో ఉంటూ వ్యవసాయం చేస్తూ పార్టీ సభ్యులుగా కొనసాగుతున్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం నిజాయితీగా నిబద్ధతతో నిలబడి ఆదర్శంగా గౌరమ్మ కుటుంబం నిలిచింది. భర్త నారాయణ సహకరంతో పిల్లల్ని ఉన్నత విద్య అభ్యసించేలా తయారు చేసి ఉన్నత స్థాయికి వెళ్లేలా శ్రమించింది ఆమె. గ్రామంలో రజకార్లకు వ్యతిరేకంగా భర్త నారాయణ, రాయల వీరయ్య ఇతర నాయకులతో కలిసి పోరాడుతుంటే గౌరమ్మ దళ సభ్యులకు భోజనాలు వండి పెట్టడం... వాళ్లని రహస్యంగా దాసేవారన్నారు. ఎర్రజెండా స్ఫూర్తితో గొప్ప ఆదర్శవాదిగా చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఒకనొక దశలో భర్త నారాయణని నాటి రజకార్లు జైలుకు తరలిస్తే విషయం తెలుసుకున్న గౌరమ్మ తల్లిదండ్రులు ఆమెని వారి స్వగ్రామం చిట్యాల తీసుకొని వెళ్లేందుకు వస్తే ఆమె వారితో వెళ్లేందుకు నిరాకరించి పిల్లల్ని అంటిపెట్టుకొని తన భర్త జైలు నుంచి వచ్చేవరకు ధైర్యంగా నిలబడింది.

కిష్టాపురం కాలేజీలో విద్యార్థి మాయం

25న వైజాగ్ బీచ్‌లో ప్రత్యక్షం

నవతెలంగాణ - బోనకల్

ఈ నెల 22వ తేదీన కాలేజీ నుంచి మాయమైన విద్యార్థి వైజాగ్ బీచ్ లో ఈ నెల 25 రాత్రి 11 గంటల సమయంలో ప్రత్యక్షమయ్యాడు. ఆటో డ్రైవర్ సమాచారంతో తండ్రి ఆదివారం వైజాగ్‌కి వెళ్లి కుమారుడిని ఇంటికి తీసుకొని వచ్చారు. రాపల్లి గ్రామానికి చెందిన చల్లా కృష్ణ కుమారుడు చల్ల మహేశ్వరరావు మధిర మండలం కృష్ణాపురం వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామం రాపల్లి వచ్చాడు. సంక్రాంతి పండుగ సెలవులు ముగియడంతో ఈ నెల 22వ తేదీన తండ్రి కృష్ణ కుమారుడు మహేశ్వరరావుని తీసుకెళ్లి కాలేజీలో మధ్యాహ్నం చేర్పించి వచ్చాడు. అదే రోజు సాయంత్రం మహేశ్వరరావు కాలేజీ నుంచి పరారయ్యాడు. అదేరోజు కృష్ణాపురం వద్ద ఆటో ఎక్కి మధిర వెళ్ళాడు. అదే రోజు రాత్రి ఎక్స్ ప్రెస్ ఎక్కి విశాఖపట్నంలో 23వ తేదీ ఉదయం దిగాడు. అదే రోజు వైజాగ్ బీచ్ కి వెళ్ళాడు. ఆ రోజు నుంచి 25 రాత్రి 11 గంటల వరకు బీచ్‌లోనే గడిపాడు. బీచ్‌లో మహేశ్వరరావు ఒంటరిగా ఉండగా ఓ ఆటో డ్రైవర్ గమనించి అతని వద్దకు వెళ్లి ప్రశ్నించాడు. తాను కాలేజీ నుంచి పారిపోయి వచ్చానని డ్రైవర్ కు చెప్పాడు. తండ్రి ఫోన్ నెంబర్ తీసుకొని ఆటో డ్రైవర్ తండ్రి కృష్ణకు అదే రోజు రాత్రి ఫోన్ చేసి విషయం మొత్తం చెప్పాడు. ఆ వెంటనే కృష్ణ వైజాగ్ వెళ్లి ఆదివారం తన కుమారుడిని తీసుకొని స్వగ్రామమైన రాపల్లి వచ్చాడు. ఐదు రోజుల అనంతరం కుమారుడు ఇంటికి చేరడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీసీ కష్టంగా ఉందని అందువల్ల తాను భయంతో పారిపోయినట్లు విద్యార్థి చెప్పినట్లు తెలిసింది.

వివిధ శాఖల అధికారులకు ప్రశంసాపత్రాలు

నవతెలంగాణ-చింతకాని



అత్యున్నతమైన సేవలు అందించి ప్రజలు మనలను పొందిన ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్, ఎంపీడీవో కార్యాలయంలో యుడిసిగా పని చేస్తున్న వేణుగోపాలకు, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిసి హుస్సేన్‌కి జిల్లా ఉత్తమ సేవ అధికారులుగా గుర్తించి వారికి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు.

అవన్నీ అవాస్తవాలే.. : దిల్ రాజు

నవచిత్రం


దిల్ రాజు

గత మూడు, నాలుగు రోజులుగా తెలుగు చిత్ర పరిశ్రమలోని కొందరు నిర్మాతల మీద ఐటీ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నిర్మాత దిల్ రాజు తన మీద జరిగిన ఐటీ దాడులు, మీడియాలో వచ్చిన ఆరోపణలు, కొందరు రాసిన రూమర్ల మీద స్పందించారు. ఆయన మాట్లాడుతూ, 'ఐటీ రైడ్స్ అనేవి కామన్‌గా జరుగుతుంటాయి. 2008లో మాపై ఐటీ రైడ్స్ జరిగాయి. మళ్లీ ఇప్పుడు జరిగాయి. ఏ వ్యాపారంలో ఉన్న ఇలాంటి రైడ్స్ అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి. కానీ మీడియాలో కొందరు తెలిసీ తెలియక ఇష్టమొచ్చినట్టుగా వార్తలు రాశారు. ఖరీదైన డాక్యుమెంట్లు లభ్యం అయ్యాయని, కోట్ల రూపాయల నగదు లభ్యం అయ్యిందనే ప్రచారాలు చేశారు. కానీ అవన్నీ అవాస్తవాలే. మా అందరి దగ్గర అన్ని కలిపి రూ.20 లక్షల నగదు మాత్రమే దొరికింది. వాటికి కూడా అన్నీ లెక్కలు ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ ఇలా అన్నింటికి సంబంధించిన పత్రాలు అడిగారు. అన్నింటినీ చూపించాం. అలాగే బంగారంకి లెక్కలు చూపించాం. గత ఐదేళ్లలో మేము ఎలాంటి ఆస్తులను కొనుగోలు చేయలేదు. సినీ పరిశ్రమలో బ్లాక్ మనీ అనేది లేదు. దాదాపుగా ఎనభై శాతం మంది ఆడియన్స్ టిక్కెట్స్‌ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటున్నారు. ఇక బ్లాక్‌మనీ ఎక్కడి నుండి వస్తుంది. మా అమ్మకు గత కొన్ని రోజులుగా జలుబు, దగ్గు ఉంది. ఇటీవల దగ్గు ఎక్కువ కావడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశాం. దాంతో ఆమెకు గుండెపోటు అంటూ వార్తలు రాశారు. లంగ్స్ ఇన్‌ఫెక్షన్ వల్ల కాస్త దగ్గు ఎక్కువైంది. ఆమె వయసు 81 ఏళ్ళు.. ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉన్నారు. ఆసుపత్రి నుంచి ఇప్పటికే ఆమె డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చారు. మీడియాలో ఇలా తెలిసీ తెలియక ఇష్టమొచ్చినట్టుగా రాస్తున్నారు. సెలెబ్రిటీలం కాబట్టి మా మీద ఎక్కువ క్యూరియాసిటీ ఉంటుంది. కానీ నిజాలు తెలుసుకుని రాయండి' అని అన్నారు.

భిన్న కాన్సెప్ట్‌తో 'రాక్షస'


ప్రజ్వల్ దేవరాజ్

ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రాక్షస'. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. గతంలో శివరాజ్ కుమార్ నటించిన 'వేద' చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ 'రాక్షస' తెలుగు రైట్స్ ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్ కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్ ను శనివారం రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్ లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. కూతురుపై ఉన్న ప్రేమతో ఇందులో హీరో చేసిన చర్యలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నోబిన్ పాల్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలెట్ గా నిలిచింది. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హర్రర్ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై బజ్ ను పెంచగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేలా ఉంది. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ,'ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్ ను అందిస్తుంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కుతుందని నమ్మకం ఉంది'అని చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం : నోబిన్ పాల్, సినిమాటోగ్రఫీ : జైబిన్ పి జాకబ్, దర్శకుడు : లోహిత్ హెచ్ .

'నువ్వే కావాలి'..


మహబూబ్,శ్రీ సత్య

మహబూబ్ దిల్ సే, శ్రీ సత్య కలిసి ప్రైవేట్ ఆల్బమ్ కోసం చేసిన యూత్ ఫుల్ సాంగ్ 'నువ్వే కావాలి' లాంచ్ ఘనంగా జరిగింది. ఈ పాటకి సురేష్ బనిశెట్టి లిరిక్స్ అందించగా, భార్గవ్ రవడ డిఓపి, ఎడిటింగ్, డైరెక్షన్ అన్ని తానే అయ్యి చిత్రీకరించారు. ఈ పాటకి మనీష్ కుమార్ మ్యూజిక్ అందించి పాట పాడగా, వైషు మాయ ఫిమేల్ వాయిస్ కి ఆయనతో జతకట్టారు. యూరోప్ లోని బార్సిలోన, మెక్సికో, పారిస్ వంటి అద్భుతమైన లోకేషన్స్ లో అందంగా చిత్రీకరించారు.


ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోహెల్, నోయల్, రాహుల్ సిప్లిగంజ్, రోల్ రైడా, గౌతమ్ కృష్ణ, ప్రియాంక, సిరి హనుమంత్, గీతు రాయల్, క్రియేటివ్ హెడ్ క్రాఫ్ట్ చందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డైస్ ఆర్ట్ ఫిలిమ్స్ నిర్వహించింది. ఈ సందర్భంగా శ్రీ సత్య మాట్లాడుతూ,' కచ్చితంగా ఈ సాంగ్ అందరికీ నచ్చుతుంది. మెహబూబ్ తో కలిసి సాంగ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ముఖ్యంగా ఈ సాంగ్ కి నన్ను తీసుకున్నందుకు భార్గవ్ కి ధన్యవాదాలు. ప్రేక్షకులందరూ ఈ సాంగ్ ని సపోర్ట్ చేసి, పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. మహబూబ్ మాట్లాడుతూ, 'ఈ సాంగ్ చూసిన ప్రతి ఒక్కరు బాగుందని ప్రశంసిస్తున్నారు. ప్రేక్షకులు కూడా ఈ పాటని ఆదరించి, పెద్ద సక్సెస్ చేయాలని ఆశిస్తున్నాను'అని చెప్పారు

సినర్ విన్నర్

23 ఏండ్ల ఇటలీ స్టార్ జానిక్ సినర్ అదరగొట్టాడు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను నిలుపుకున్నాడు. వరుసగా రెండో ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్‌గా అవతరించాడు. రెండో సీడ్ జర్మనీ కుర్రాడు అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై వరుస సెట్లలో సూపర్ విక్టరీ నమోదు చేసిన జానిక్ సినర్ కెరీర్ మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్ ఖాతాలో వేసుకున్నాడు.

- ఫైనల్లో జ్వెరెవ్‌పై మెరుపు విజయం
- మెన్స్ సింగిల్స్ టైటిల్ సినర్ వశం

ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ 2025



నవతెలంగాణ-మెల్‌బోర్న్

ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ పోరు. రికార్డు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల వేటగాడు నొవాక్ జకోవిచ్ బరిలో లేడు, కార్లోస్ అల్కరాజ్ సైతం పోటీ నుంచి నిష్క్రమించాడు. ప్రపంచ నం.1 జానిక్ సినర్, వరల్డ్ నం.2 అలెగ్జాండర్ జ్వెరెవ్‌లు ఆఖరు సమరంలో తలపడ్డారు. జకోవిచ్ వంటి మేటి ఆటగాడు బరిలో నిలిస్తే.. ఏకపక్ష ఫలితం ఊహించవచ్చు. కానీ జానిక్ సినర్ సైతం తను అదే కోవలోని ఆటగాడినని నిరూపించుకున్నాడు!. జర్మనీ స్టార్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై 6-3, 7-6(7-4), 6-3తో వరుస సెట్లలోనే ఘన విజయం సాధించాడు. 23 ఏండ్ల జానిక్ సినర్ 2024లో యుఎస్ ఓపెన్, ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిళ్లు సాధించాడు. 2025 సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు. కెరీర్ గ్రాండ్‌స్లామ్ విజయాలను మూడుకు మెరుగుపర్చుకున్నాడు. ఇక మహిళల డబుల్స్‌లో టాప్ సీడ్ టేలర్, సైనికోవ జోడీ 6-2, 6-7(4-7), 6-3తో మూడో సీడ్ సు వీ, జెలెనె ఒస్టాపెంకోలపై గెలుపొంది టైటిల్ సాధించారు.

సూపర్ సినర్

పురుషుల సింగిల్స్ ఫైనల్లో జానిక్ సినర్ ఏకపక్ష విజయం సాధించాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ నుంచి ఆశించిన ప్రతిఘటన ఎదురు కాలేదు. మూడు సెట్ల మ్యాచ్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్ కనీసం ఒక్క బ్రేక్ పాయింట్ సాధించలేకపోయాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ 12 ఏస్‌లు సంధించినా.. సినర్ ఆరు ఏస్‌లే కొట్టాడు. ఇద్దరూ చెరో రెండు డబుల్ ఫాల్ట్స్ చేశారు. కానీ ఒత్తిడితో కూడిన ఉత్కంఠభరిత ఫైనల్లో జానిక్ సినర్ రెండు బ్రేక్ పాయింట్లు సాధించాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ ప్రత్యర్థి సర్వ్‌ను బ్రేక్ చేసే అవకాశాన్ని సైతం సృష్టించుకోలేదు. పాయింట్ల పరంగా సినర్ 107-83తో జ్వెరెవ్‌పై పైచేయి సాధించాడు. గేముల పరంగా 19-12తో సినర్ ఆధిపత్యం చూపించాడు. స్వీయ సర్వ్‌లో సినర్ 16 గేములు గెల్చుకోగా.. సినర్ 12 గేములు గెల్చుకున్నాడు. సినర్ ఓ టైబ్రేకర్‌లో పైచేయి సాధించి.. మ్యాచ్‌ను మూడు సెట్లలోనే ముగించాడు.

ఫైనల్లో అలెగ్జాండర్ జ్వెరెవ్ రెండో సెట్లో మెప్పించాడు. 5-4తో సినర్‌ను వెనక్కి నెట్టాడు. ఆరో గేమ్ గెల్చుకునే అవకాశం ఉన్నప్పటికీ జ్వెరెవ్ తడబాటుకు గురయ్యాడు. 5-5తో స్కోరు సమం చేసిన సినర్.. సెట్‌ను టైబ్రేకర్‌కు తీసుకెళ్లాడు. టైబ్రేకర్‌లో సినర్ 7-4తో పైచేయి సాధించాడు. తొలి, మూడో సెట్లను సినర్ అలవోకగా నెగ్గాడు. జ్వెరెవ్ నుంచి ఎటువంటి ప్రతిఘటన ఎదురు కాలేదు. 2019లో ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో ప్రపంచ నం.1, నం.2 ఆటగాళ్లు నొవాక్ జకోవిచ్, రఫెల్ నాదల్ తలపడగా.. ఆ తర్వాత 2025లో మళ్లీ ఆ సమీకరణం పునరావృతమైంది. 2019లో సైతం నం.2 నాదల్‌ను నం.1 జకోవిచ్ వరుస సెట్లలో ఓడించటం విశేషం. 1992-93 తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అత్యంత పిన్న వయసులో వరుసగా రెండు సార్లు చాంపియన్‌గా నిలిచిన ఘనతను సైతం జానిక్ సినర్ దక్కించుకున్నాడు. ఈ ఏడాది జరిగిన ఐదు మేజర్ టోర్నమెంట్లలో జానిక్ సినర్ ఏకంగా మూడింట చాంపియన్‌గా అవతరించాడు.

టెన్నిస్ ఓపెన్ శకంలో జానిక్ సినర్, అలెగ్జాండర్ జ్వెరెవ్ భిన్నమైన రికార్డులు సాధించారు. 1968 తర్వాత ప్రొఫెషనల్ కెరీర్‌లో తొలి మూడు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో విజయాలు సాధించిన ఎనిమిదో ఆటగాడిగా ఇటాలియన్ జానిక్ సినర్ నిలిచాడు. ఇదే సమయంలో కెరీర్ తొలి మూడు గ్రాండ్‌స్లామ్స్ టైటిల్ పోరులో పరాజయాలు చవిచూసిన ఏడో ఆటగాడిగా అలెగ్జాండర్ జ్వెరెవ్ నిలిచాడు. 2020 యుఎస్ ఓపెన్, 2024 ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్స్‌లో ఐదు సెట్ల మహా సమరంలో పరాజయం పాలైన అలెగ్జాండర్ జ్వెరెవ్.. ఆదివారం మెల్‌బోర్న్‌లో అంతటి పోరాట పటిమ చూపించలేదు. సినర్‌కు కేవలం మూడు సెట్లలోనే టైటిల్‌ను కోల్పోయాడు.

హైదరాబాద్ ఘన విజయం

హిమాచల్‌పై ఇన్నింగ్స్ 43 పరుగులతో గెలుపు



నవతెలంగాణ-హైదరాబాద్ : రంజీ ట్రోఫీ గ్రూప్-బిలో హైదరాబాద్ రెండో విజయం నమోదు చేసింది. స్పిన్నర్ అనికెత్ రెడ్డి (5/72, 4/46) తొమ్మిది వికెట్ల మాయజాలంతో హిమాచల్ ప్రదేశ్ విలవిల్లాడింది. తొలి ఇన్నింగ్స్‌లో 275 పరుగులకు కుప్పకూలిన హిమాచల్ ప్రదేశ్.. ఫాలోఆన్‌లో 247 పరుగులకే ఆలౌటైంది. హైదరాబాద్ ఇన్నింగ్స్ 43 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ (6/118)తో రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల ప్రదర్శనతో మ్యాజిక్ చేశాడు. 45.4 ఓవర్లలో 247 పరుగులే చేసిన హిమాచల్ ప్రదేశ్ టీ విరామానికి ముందే చేతులెత్తేసింది. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 565 పరుగులు చేసింది. రంజీ లీగ్ దశ ఆఖరు మ్యాచ్‌లో ఈ నెల 30 నుంచి విదర్భతో హైదరాబాద్ తలపడనుంది.

నేడు దేశవ్యాప్తంగా యూపీఎస్‌పై నిరసనలు

- ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏకీకృత పెన్షన్ పథకం (యూపీఎస్)ను వ్యతిరేకిస్తూ సోమవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ పిలుపునిచ్చారు. ఆదివారం కేరళ కోజికోడ్ జిల్లా కేంద్రంలో ఎన్ఎంఓపీఎస్ ఆధ్వర్యంలో స్టేట్ ఎన్‌పీఎస్ ఎంప్లాయిస్ కలెక్టివ్ సమక్షంలో క్విట్ ఎన్‌పీఎస్- నో యూపీఎస్ మహా ర్యాలీని నిర్వహించారు. అనంతరం స్టేడియం కార్నర్‌లో క్విట్ ఎన్‌పీఎస్‌బహిరంగ సభ జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ ఈనెల 24న కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన ఏకీకృత పెన్షన్ విధానం అమలుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సోమవారం ఉద్యోగ, ఉపాధ్యాయ కార్యాలయాల్లో యూపీఎస్ ప్రతుల దహనం చేయాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా నిరసనలు వివిధ రూపాల్లో తెలియజేయాలని కోరారు. కేరళలో మొదలైన నిరసనలు, వచ్చేనెల ఏడున కర్నాటక బెంగళూరు కేంద్రంగా ఫ్రీడం పార్కులో యూపీఎస్ వద్దంటూ ధర్నా చేపడుతున్నామని వివరించారు. మార్చి రెండున రాష్ట్రంలో హైదరాబాద్‌లో చలో ధర్నా చౌక్ పేరుతో నిరసన కార్యక్రమాలఉ చేపడతామని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరై నిరసనలు తెలపాలని కోరారు. రెండు దశాబ్దాలుగా సీపీఎస్ ఉద్యోగులను గందరగోళపరిచిందనీ, ఇప్పుడు కేంద్రం యూపీఎస్‌ను తెరపైకి తెచ్చి ఉద్యోగులను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూషన్ లేకుండా ప్రభుత్వమే పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ కుటుంబాలకు యూపీఎస్ సామాజిక భద్రత కల్పించబోదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ సీపీఎస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ రఫీక్, ప్రధాన కార్యదర్శి షాజీవ్, రాష్ట్ర నాయకులు లాజర్ తెలంగాణ నుంచి సీపీఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిండు గర్భిణీగా స్వాతంత్ర్యం కోసం జైలుకు

- ఇందిరమ్మను విమర్శించే వయస్సు బండికి లేదు : జగ్గారెడ్డి



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిండు గర్భిణీగా స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీని విమర్శించే వయస్సు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు లేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. ఆదివారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లిన ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తుందనీ, ఏ ఊర్లో ముసలి అవ్వను, తాతను అడిగినా ఇందిరమ్మ గురించి చెబుతారన్నారు. రాష్ట్రంలో బీజేపీకి బలం లేదనీ, పొరపాటున 8 ఎంపీ సీట్లు వచ్చాయని కామెంట్ చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే నిధులు ఇవ్వబోమని బండి సంజయ్ బెదిరించడం తగదని హితవు పలికారు. బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

భారతీయులంతా సమానులే

చరిత్రలో తొలిసారిగా చెప్పిన రాజ్యాంగం : సుద్దాల అశోక్ తేజ




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారతీయులందరూ సమానులే అని దేశ చరిత్రలో మొదటిసారి నిర్దేశించి చెప్పిన న్యాయం గ్రంథం మన రాజ్యాంగం అని ప్రముఖ సినీ, జాతీయ కవి సుద్దాల అశోక్ తేజ తెలిపారు. భారత రిపబ్లిక్ దినోత్సవం, దాశరథి థియేటర్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ, దాశరథి ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు ఎస్.వినయ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. రాజ్యాంగ ప్రవేశికను అందరికీ అర్థమయ్యే రూపంలో తాను పాటగా రాయనున్నట్టు ప్రకటించారు. కమర్షియల్ చిత్రాల్లో చెప్పడానికి సాధ్యం కాని సామాజిక సందేశాన్ని షార్ట్ ఫిల్ముల ద్వారా చెప్పడానికి అవకాశం ఉందన్నారు. రెండేళ్లుగా దాశరథి ఫిల్మ్ సొసైటీ షార్ట్ ఫిల్ములను ప్రదర్శిస్తూ గొప్ప సామాజిక సేవ చేస్తుందని ప్రశంసించారు. ఒక పాఠశాల, రెండు కళాశాలలను స్థాపించి వేలాది మంది పేదలకు బంగారు బాటు చూపెట్టిన పాలెం సుబ్బయ్య బయోపిక్ కు తాను ఉచితంగా పాట రాసిస్తానని ప్రకటించారు.

ప్రముఖ దర్శకుడు కెమెరామెన్, నటుడు మీర్ మాట్లాడుతూ లాభం కోసం కాకుండా సొంత డబ్బును వెచ్చించి నిర్మిస్తున్న షార్ట్ ఫిల్ములను నెలలో రెండు సార్లు ప్రదర్శిస్తూ దాశరథి థియేటర్ నిర్మాతలకు అందిస్తున్న ప్రోత్సాహం సామాన్యమైంది కాదని అన్నారు. దాశరథి ఫిలిం సొసైటీ, సుందరయ్య విజ్ఞాన కేంద్రం చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తానని చెప్పారవు. మహేంద్ర విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగం డీ.ఎస్.మాడభూషి శ్రీధరాచార్యులు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఒడిసిపట్టి దాని సారాంశం రాసిన రాజ్యాంగ ప్రవేశికను విస్తృతంగా ప్రజల దృష్టికి తీసుకెళ్లాల్సిన కర్తవ్యం మిగిలే ఉందన్నారు. ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా ఆకట్టుకునే విధంగా ప్రవేశిక పాట రూపంలో రావాలని అభిలషించారు. దాశరథి ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి బీడీఎల్ నారాయణ స్వాగతోపన్యాసం చేస్తూ, రెండేళ్ల నివేదికను సభికుల ముందుంచారు. దాశరథి రచనలను కూర్పు చేసి దాశరథి చైతన్య శరథి పేరుతో ప్రముఖ కవి నందిని సిద్ధారెడ్డి రూపొందించిన నిత్య రూపంలోనే మూడు పాటలను త్రైలోక్య ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు పరాశరం బృందం ప్రదర్శించి సభికుల, ఆహ్వానితుల ప్రశంసలు పొందారు.

జమ్మూకాశ్మీర్ సర్కారు ఉత్తర్వులు వివాదాస్పదం





- ప్రభుత్వం ఆదేశాలు.. ఏబీవీపీ ర్యాలీకి విద్యార్థులు
- తప్పుబట్టిన పీడీపీ, విద్యార్థి సంఘాలు
- దర్యాప్తునకు డిమాండ్

జమ్మూకాశ్మీర్ : ఆర్ఎస్ఎస్ అనుబంధ విద్యార్థి విభాగం ఏబీవీపీ చేపట్టిన ఒక కార్యక్రమం సందర్భంగా జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం వివాదాస్పద ఆదేశాలను జారీ చేసింది. సదరు కార్యక్రమానికి టీచర్లు, విద్యార్థులను పంపించాలంటూ పూంచ్ విద్యాశాఖను ఆదేశించింది. దీంతో జమ్మూకాశ్మీర్ యంత్రాంగం తీరుపై విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది రాజకీయంగానూ దుమారం రేపుతున్నది. ఈ చర్యను పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ), విద్యార్థి సంఘాలు తప్పుబట్టాయి. దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశాయి.గణతంత్ర దినోత్సవానికి ముందు ఈనెల 23న ఏబీవీపీ పూంచ్‌లో 'తిరంగ' ర్యాలీని చేపట్టింది. జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం ఆదేశాలతో ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ముందు రోజే ఆదేశాలు జారీ అయ్యాయి. ఇద్దరు టీచర్లతో 40 నుంచి 50 మంది విద్యార్థులను పంపించాలంటూ ఆ ఆదేశాల్లో ఉన్నది. ఏబీవీపీ సైద్ధాంతిక కార్యక్రమానికి హాజరయ్యేలా నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం విద్యార్థులను బలవంతం చేసిందని పీడీపీ ఆరోపించింది. విద్యను ప్రచార సాధనంగా వాడుకుంటున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై విచారణ జరిపించాలని పూంచ్‌లోని ఒక ప్రముఖ ట్రైబల్ స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఏబీవీపీ ర్యాలీలో పాల్గొనేలా ప్రభుత్వ ప్రయివేటు స్కూళ్లను పూంచ్ సీఈఓ, డీఎంలు ఎలా ఆదేశిస్తారని గుజ్జర్ బకెర్వాల్ స్టూడెంట్స్ అలయన్స్ దర్యాప్తునకు డిమాండ్ చేసింది. దీంతో జమ్మూకాశ్మీర్‌లో విద్యా శాఖ పనితీరు, దాని కార్యకలాపాలపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ఎన్నికైన ప్రభుత్వం తీరు కూడా ఇప్పుడు విమర్శలపాలవుతున్నది. బీజేపీకి సానుకూలంగా వ్యవహరిస్తున్నదనే ఆరోపణలను ఎదుర్కొంటున్నది.

పూంచ్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు ప్రభుత్వం నుంచి అందిన లేఖ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. పూంచ్ చీఫ్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (సీఈఓ)కు.. ఆ జిల్లా అదనపు మేజిస్ట్రేటు ఈ లేఖను రాశారు. దీంతో ఏబీవీపీ ర్యాలీలో పాల్గొనేలా పూంచ్‌లోని తొమ్మిది ప్రయివేటు, ప్రభుత్వ స్కూళ్లకు ఆదేశాలు అందాయి.

దీన్ దయాళ్ ఏమైనా దేశం కోసం ప్రాణత్యాగం చేశారా?

- పథకాలకు ఆయన పేరెందుకు పెట్టారు? : మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర పథకాలకు దీన్ దయాళ్ పేరు పెట్టడం పట్ల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయనేమైనా దేశం కోసం ప్రాణ త్యాగం చేశారా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఎలా ఇవ్వరో చూస్తామని హెచ్చరించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదని చురకలంటించారు. ఇందిరమ్మపై అవహేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఇందిరమ్మను మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయ్ కాళీమాతతో పోల్చారని గుర్తుచేశారు. గడిచిన 10 నెలల్లో రాష్ట్రం నుంచి కేంద్రం జీఎస్టీ రూపంలో రూ.37 వేల కోట్లు వసూలు చేసిందనీ, మరి కేంద్రం తెలంగాణకు ఇచ్చిందెంత అని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులున్నా ఒక్క రూపాయి అదనంగా తెచ్చారా? అని నిలదీశారు.

కేటీఆర్.. ఏ ఊరుకు వెళదామంటూ సవాల్

కేటీఆర్ ఏ ఊరుకు వెళదామన్న తాను సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. ఒక్క లబ్ధిదారునికి అన్యాయం జరిగినా అప్పుడు తమను అడగాలని సూచించారు. బీఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం చేసిన తర్వాత కూడా తాము సంక్షేమ పథకాలను కొనసాగిస్తుంటే కేటీఆర్ అసహనానికి గురవుతున్నారని ఎద్దేవా చేశారు.

ముువ్వన్నెల జెండాకు అవమానం

- సంగారెడ్డిలో తలకిందులుగా ఎగరవేత
- రంగారెడ్డిలో జాతీయ గీతం పాడుతుండగా జారిపడిన జెండా



నవతెలంగాణ-వట్‌పల్లి/కొందుర్గు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పలు జిల్లాల్లో ఎగరవేసిన జాతీయ జెండాలకు అవమానం జరిగింది. సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం మర్వెల్లి గ్రామంలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మువ్వన్నెల జెండాకు అవమానం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేశారు. అయితే జెండా ఆవిష్కరిస్తుండగా.. తలకిందులుగా ఎగిరింది. గమనించిన స్థానికులు వెంటనే కిందికి దింపి జెండాను సరిచేసి మళ్లీ ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎగురవేసిన జాతీయ జెండా జాతీయ గీతం పాడుతుండగా జారిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు సరిచేసి మళ్లీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు లక్ష్మీ అనురాధ మాట్లాడుతూ.. రెగ్యులర్‌గా జెండా పనులు చూసే వ్యక్తి అందుబాటులో లేకపోవడంతో కొత్తవారు, అందులో అనుభవం లేని వ్యక్తి కట్టడంతో ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు.

ఆమె... తన కడుపు మాడ్చుకొని పిల్లల కడుపునింపుతుంది. కట్టుకున్న వాడు పట్టనట్టు తిరుగుతున్నా ఓపికతో కుటుంబాన్ని నెట్టుకొస్తుంది. సమాజం ఎంతగా అవహేన చేస్తున్నా పిల్లల కోసం అన్నీ భరిస్తుంది. సొంత గూడు కోసం కలలు కుంటుంది. తన వాళ్ళ కోసం ఎంతైనా శ్రమిస్తుంది. అదే మహిళ తన శ్రమను దోచుకుంటున్నారని గుర్తించిన రోజు తిరగబడుతుంది. సమానత్వం కోసం దిక్కులు దద్దరిల్లేలా నినదిస్తుంది. తనూ ఓ మనిషినే అంటూ సాధికారతకై ఉద్యమిస్తోంది. అలా ఐక్యతతో వారు ఉద్యమించేందుకు చేయూతగా నిలుస్తోంది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా). ఐద్వా జెండ నీడలో వేలాది మంది మహిళలు ఏకమై తమ సమస్యలపై ఉద్యమిస్తున్నారు. హింసకు వ్యతిరేకంగా ప్రశ్నిస్తున్నారు. మనువాదం పేర అడుగడుగున్నా తమను అణిచివేయాలని చేస్తున్న పాలకులపై గళం విప్పుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా సీపీఐ(ఎం) అండతో తమకంటూ సొంత గూడును సాధించుకునే ప్రయత్నం చేస్తున్నారు.



ఆమె పోరాటాలకు అండ ఐద్వా జెండ





మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. దేశ వ్యాప్తంగా లైంగిదాడులు, హింస పెరిగిపోయింది. తాము ఎందుకు అణిచివేయ బడుతున్నామో తెలియకుండానే మహిళలు శ్రమ దోపిడికి గురవుతున్నారు. అలాంటి మహిళల్లో చైతన్యం కల్పించేందుకు ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యాభైవేల కరపత్రాలు వేసి ప్రచారం చేశారు. బతుకమ్మా అంటూనే మహిళలను బలితీసుకుంటున్నారని మహిళలకు రక్షణ కల్పించాలంటూ నినదిస్తున్నారు. మనుధర్మం పేరుతో మహిళను కించపరచడాన్ని ప్రశ్నిస్తున్నారు.

అవగాహన కల్పినస్తూ...

బిల్కిస్‌బానోపై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గులను విడుదల చేసినపుడు తిరగబడ్డారు. మణిపూర్‌లో మతోన్మాదులు ఓ మహిళను నగ్నంగా ఊరిగించిన నాడు మండిపడ్డారు. కోల్‌కతా డాక్టర్‌పై జరిగిన అమానుషానికి ఎదురుతిరిగారు. ఇటువంటి హింస నుండి మహిళలను రక్షించుకోవడం, ప్రజల్లో, యువతలో అవగాహన కల్పించడం తమ బాధ్యతగా భావించింది ఐద్వా. అందుకే మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది కాలేజీల్లో, హాస్టళ్లలో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. 33 శాతం రిజర్వేషన్ కోసం ఏండ్ల నుండి కొట్లాడుతున్నారు. మహిళా సంఘాల ఉద్యమాలకు ప్రభుత్వం దిగొచ్చింది. కానీ దాన్ని ఆచరణలో మాత్రం చూపడం లేదు. జనగణనకు, నియోజక వర్గాల పునర్విభజనకు మహిళా రిజర్వేషన్‌ను ముడి పెట్టి కాలయాపన చేస్తోంది. దీన్ని వెంటనే అమలు చేయాలని పార్లమెంటు సమావేశాల సందర్భంగా పాద యాత్రలు చేశారు. సామాన్య, మధ్య తరగతి ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. ■



నిజమైన సాధికారతకై...



ఐద్వా ఆధ్వర్యంలో మహిళలను పోగేసి ఎన్నో పోరాటాలు చేస్తున్నాం. నిజమైన సాధికారతకై ఉద్యమిస్తున్నాం. మహిళా సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిత్యం కృషి చేస్తున్నాం. కాయా కష్టం చేసి సంపాదించుకున్న డబ్బు కొద్దిగైనా పొదుపు చేసుకోవాలనే ఉద్దేశంలో రాష్ట్రంలో లక్షల మంది మహిళలు పొదుపు గ్రూపులు ఏర్పాటు చేసుకున్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 55 వేల గ్రూపులు ఏర్పాటు చేసుకున్నారు. కానీ వీరికి లోన్లు ఇవ్వకుండా బ్యాంకులు ఇబ్బంది పెడుతున్నాయి. ఈ సమస్యపై ఐద్వా ఎన్నో పోరాటాలు చేసింది. మేనేజర్‌లతో మాట్లాడి లోన్లు ఇప్పించి మహిళలు ఆర్థికంగా బలపడేలా కృషి చేస్తున్నాం. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చింది చాలా సంతోషం. కానీ నేటికీ బస్సులు వెళ్లని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ప్రజలకు సరిపడా బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారు. అందుకే బస్సుల సంఖ్య పెంచాలని డిపో మేనేజర్లకు వినతిపాత్రాలు ఇచ్చాము. జనగాం జిల్లాలో ఓ గ్రామంలో ఐద్వాగా పోరాటం చేసి బస్సు సాధించుకున్నాం. అలాగే ఇండ్ల కోసం మహిళలు ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారు. పోరాటాలు చేస్తున్నారు. త్యాగాలు చేసి జైలుకు కూడా పోతున్నారు. న్యాయం కోసం మహిళలు చేసే ప్రతి పోరాటంలో సీపీఐ(ఎం) అండగా వుంటుంది.

- మల్లు లక్ష్మి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి

బస్సు సాధించుకున్నాం



మా తమ్మడిపల్లి(జీ) గ్రామంలో ఎప్పుడూ బస్సు సమస్య ఉండేది. స్కూల్ ఓపెన్ చేసినప్పుడు మాత్రమే బస్సు ఉండేది. వేసవి సెలవులు ఇచ్చినప్పుడు తిరిగి వచ్చేది కాదు. ప్రతి ఏడాది డిపోకి వెళ్ళి మాట్లాడితే అప్పుడు పంపించేవారు. వేసవిలో విద్యార్థులు ఫీజులు కట్టేందుకు టౌన్‌కు వెళ్లాల్సిందే. ఆ సమయంలో బాగా ఇబ్బంది ఉండేది. ఆటోల వాళ్లు డిమాండ్ చేసేవారు. అందుకే ఎలాగైనా మా ఊరికి బస్సు సాధించుకోవాలని అనుకున్నాము. అప్పట్లో నేను ఐద్వా మండల కార్యదర్శిగా ఉన్నాను. మొదటి సారి ఈ సమస్యపై పేపర్లో ప్రకటన ఇచ్చాం. యూట్యూబ్‌లో కూడా మాట్లాడాం. తర్వాత ఊరి మహిళలతో పాటు విద్యార్థినులు కూడా మా ఉద్యమంలో పాల్గొన్నారు. ఎందుకంటే బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ఆడపిల్లలను తల్లిదండ్రులు కాలేజీలకు పంపలేకపోతున్నారు. చివరకు డిపో మేనేజర్ స్పందించారు. విశ్వనాథపురం, సీగారం, తానేదార్‌పల్లి, సూరారం, షాపల్లి గ్రామల నుండి మా ఊరికి బస్సు వస్తుంది. మా ఒక్క ఊరికి బస్సు వస్తే ఇన్ని గ్రామాలను కవర్ చేయవచ్చు. ప్రస్తుతం తమ్మడిపల్లి వరకు రోజూ బస్సు వస్తుంది. అయితే ఒక్క బస్సు మాత్రమే పెట్టారు. ఇంకో బస్సు కావాలని అడుగుతున్నాం.

- ఎండి. షబానా, జనగాం జిల్లా కార్యదర్శి (ఐద్వా)

సీపీఐ(ఎం) అండతోనే...



2022 మార్చి 28 నుండి భూపోరాటం మొదలుపెట్టాం. నాపైన నాలుగు కేసులు పెట్టారు. లోకల్ రాజకీయ నాయకుల నుండి ఒత్తిడి, రౌడీ షీటర్ల నుండి బెదిరింపులు మొదలయ్యాయి. అయినా భయపడలేదు. సీపీఐ(ఎం) పార్టీ మాకు అండగా ఉంది. వారిచ్చిన ధైర్యంతో పోరాటం కొనసాగించాం. రాజీవ్‌గృహకల్ప నిర్మాణం పూర్తి కాలేదు. అయినా 300 కుటుంబాలు అందులో ఉంటున్నాయి. స్థలాల్లో గుడిసెలు వేసుకొని మరో 300 కుటుంబాలు ఉంటున్నాయి. నాలుగేండ్ల నుండి ఇన్ని కుటుంబాలు ఉంటున్నా ప్రభుత్వం స్పందించలేదు. పైగా మాపై లాఠీ ఛార్జీ చేస్తున్నారు. ప్రతి ఏడాది వరదలు వస్తున్నాయి. ఇంట్లో సరుకులు మొత్తం కొట్టుకుపోయి తిండి లేక ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం స్పందించలేదు. దాంతో భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో వంటలు వండి అందరికీ పెట్టుకున్నాం. సీపీఐ(ఎం) పార్టీనే మాకు అన్ని విధాలుగా అండగా నిలబడింది. చివరకు పోరాడి ఇల్లు సాధించుకున్నాం. పట్టాలు, కరెంటు మీటర్ల కోసం ఇప్పుడు కొట్లాడుతున్నాం. అవి కూడా సాధించుకొని తీరతాం.

- అప్పాజీ వాణి, కిలోవరంగల్, మల్లుస్వరాజ్యం నగర్

మేము ఇక్కడే ఉంటాం



ఎన్నో ఏండ్ల నుండి కిరాయికి ఉంటున్నాం. మాకు వచ్చే కొద్ది జీతం కిరాయికి, కరెంటు బిల్లులు కట్టడానికే సరిపోతుంది. ఇక పిల్లల్ని ఎలా చదివించాలి. అందుకే రెండేండ్ల నుండి ఇండ్ల స్థలం కోసం పోరాటం చేస్తున్నాం. 2023లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భూపోరాటం జరుగుతుందని తెలుసుకుని మేమూ ఇందులోకి వచ్చాము. పార్టీ నాయకులు మాకు అన్ని విధాలుగా అండగా నిలబడుతున్నారు. ఐదారు నెలల నుండి ఇక్కడే ఉంటున్నాం. మొన్నటి వరకు చీకట్లో పాములు, తేళ్ల మధ్య బతికాం. ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు. అందుకే మా సొంత ఖర్చులతో బోర్లు, కరెంటు ఏర్పాటు చేసుకున్నాం. ఇప్పుడు రోడ్లు కూడా వేసుకుంటున్నాం. వర్షాకాలం ఇబ్బంది అని అందరం ఒక దగ్గర ఉండేలా ఒక హాలు కూడా ఏర్పాటు చేసుకున్నాం. ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించలేదు. మా ఐక్యమత్యాన్ని చూసి స్థానిక ప్రజాప్రతినిధులు మాత్రం మీకు ఇళ్లు ఇస్తాం అంటున్నారు. ఇచ్చే వరకు మేము సీపీఐ(ఎం) అండతో ఇక్కడే ఉంటాం.

- భాగ్యలక్ష్మి, గోదావరిఖని, మల్లుస్వరాజ్యం నగర్

హుస్సేన్ సాగర్‌లో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌లో రెండు బోట్లలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బాణసంచా పేలి రెండు పడవల్లో మంటలు చెలరేగి దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే.. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీగా బాణాసంచా కాల్చడంతో అదుపుతప్పి సాగర్‌లో ఉన్న రెండు బోట్లపై పడి మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా వ్యాపించిన మంటల్లో రెండు బోట్లు కాలి బూడిదయ్యాయి. ప్రమాద సమయంలో బోట్లలో సుమారు 20 మంది ఉండగా, ఇద్దరికి గాయాలయినట్టు సమాచారం. కాగా, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సంగీత దర్శకులు ఎం.ఎం. కీరవాణి పాల్గొన్నట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా తదితర వివరాలు తెలియాల్సి ఉంది.



కనీస మద్దతు ధరపై చట్టం చేయాలి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)పై కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.అదే విధంగా మార్కెట్ విధాన ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని కోరారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ట్రాక్టర్లతో రైతులు నిరసన తెలపాలని సంయుక్త కిసాన్ మోర్చా జనవరి 8న పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, బీహార్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో ట్రాక్టర్/వాహనం/మోటార్ సైకిల్ మార్చ్‌లు నిర్వహించారు. ఈ మార్చ్‌ల్లో రైతులతో పాటు కార్మికులు, యువత, విద్యార్థులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఎన్‌పీఎఫ్ఎఎం రద్దు చేయకపోతే అఖిల భారత గ్రామీణ హర్తాళ్ నిర్వహిస్తామని ఎస్కేఎం హెచ్చరించింది. మార్చి 5 నుంచి రాష్ట్ర కేంద్రం, జిల్లా, సబ్ డివిజన్ స్థాయిలో ఆందోళనలు కొనసాగుతాయని ఎఐకేఎస్ నేత కృష్ణప్రసాద్ తెలిపారు. ఫిబ్రవరిలో ఎంపీల నివాసాలు, కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాగా, 2024 ఫిబ్రవరి 13 నుంచి పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరిలో రైతులు నిరసన కొనసాగిస్తున్నారు. పంటలకు కనీస మద్దతు ధరతోపాటు రుణమాఫీ, రైతులు, కార్మికులకు పెన్షన్లు, 2021లో లఖింపూర్ ఖేరీ హింసా బాధితులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే 2020 నుంచి 2021 వరకు ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన నిరసనల కంటే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సంయుక్త కిసాన్ మోర్చా తాజాగా హెచ్చరించింది.

విద్యుత్ బస్సులతో ఆర్టీసీకి ముప్పు

(మొదటిపేజి తరువాయి)

తయారు చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వం ఫేమ్-1లో ఒక్క బస్సుకు రూ.కోటి రాయితీ ఇచ్చింది. ఫేమ్-2లో రూ.30 లక్షలకు పైగా రాయితీలు ఇచ్చింది. ఆ రాయితీలు ఏదో మాకే ఇస్తే, మరింత తక్కువ ఖర్చుతో మేమే ఎలక్ట్రిక్ బస్సుల్ని తయారుచేసుకొని, ప్రజలకు సేవలు అందిస్తామని దేశంలోని ఆర్టీసీలు మొత్తుకుంటున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం రాయితీల వెసులుబాటును కేవలం ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలకు మాత్రమే ఇచ్చి, తయారైన బస్సుల్ని ఆర్టీసీలో అద్దెకు పెట్టుకోవాలంటూ దేశవ్యాప్తంగా ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే దేశంలోని ఆర్టీసీల్లో కాలం చెల్లిన డొక్కు బస్సులు నడుస్తున్నాయి. రాష్ట్రంలోనూ దీనికి మినహాయింపు ఏమీ లేదు. ఆ బస్సుల స్థానంలో కొత్త బస్సుల్ని కొనాల్సిన ఆర్టీసీ యాజమాన్యం, అందుకు భిన్నంగా కేంద్రం పంపుతున్న విద్యుత్ బస్సుల్ని అద్దె ప్రాతిపదికన నడిపేందుకు సిద్ధమవుతున్నది. విద్యుత్ అద్దె బస్సులను నడిపేది ప్రయివేటు డ్రైవర్లు, నిర్వహణ కూడా ప్రయివేటు వారిదే. కానీ ఆర్టీసీలకు సంబంధించిన డిపోలు, గ్యారేజీలను మాత్రం వాడేసుకుంటారు. వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త డిపోలు, గ్యారేజీలను నిర్మించేందుకు పాలనా అనుమతులు కూడా ఇచ్చేసింది. ఈ నిర్ణయం ఆర్టీసీ ప్రయివేటీకరణ కోసం కాదని యాజమాన్యం ఊరు పేరు లేకుండా ఇచ్చిన ఓ సుదీర్ఘ వివరణలో విద్యుత్ బస్సులు అద్దె ప్రాతిపదికన సంస్థలోకి వస్తున్నాయా? లేక ఆర్టీసీ నిర్వహణలోనే ఉంటాయా? అద్దె బస్సుల పార్కింగ్ ఎక్కడ చేస్తారు? చార్జింగ్ కేంద్రాలను ఎవరు నిర్వహిస్తారు? ఆర్టీసీ గ్యారేజీలను ప్రయివేటు వ్యక్తులు వాడుకుంటారా... లేదా? ఆ బస్సులను నడిపేది ఆర్టీసీ డ్రైవర్లా...ప్రయివేటు డ్రైవర్లా? అనే ప్రశ్నలకు వివరణ కానీ స్పష్టత కానీ ఇవ్వలేదు. ప్రయాణీకులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అంటూ ట్యాగ్‌లైన్ తగిలించి, ఆర్టీసీలోకి ప్రయివేటు విద్యుత్ బస్సుల్ని ఆహ్వానిస్తున్నామని చెప్పకనే చెప్పారు. ఆర్టీసీ కార్మిక సంఘాలు విద్యుత్ బస్సుల్ని వ్యతిరేకించట్లేదు. వాటిని ఆర్టీసీల్లోకి చొప్పించే ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తున్నాయి. ఆర్టీసీ పరిరక్షణ కోసం ప్రత్యక్షపోరుకు సిద్ధమవుతున్నాయి.



పొంచిఉన్న 'పునరుత్పాదక' ముప్పు

(మొదటిపేజి తరువాయి)

తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పేరు బాగా వినిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం దీని అమలు కోసం విధానాన్నే రూపొందించి, అమలు దిశగా అడుగులు వేస్తున్నది. ఇది కూడా పక్కన ప్రస్తావించిన ఆర్టీసీ కత లాంటిదే! ప్రభుత్వరంగ సంస్థ ఉంటుంది. కానీ అన్నీ ప్రయివేటుపరం అయిపోతాయి...మన బీఎస్ఎన్ఎల్ లాగా...! రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ (పునరుత్పాదక ఇంధనం) పాలసీ-2025 ప్రకారం 2034-35 నాటికి వ్యవస్థాపిత సామర్థ్యం 66,694 మెగావాట్లు. దీనిలో కేవలం 16,966 మెగావాట్లు మాత్రమే థర్మల్ కేంద్రాల ఉత్పత్తి (దీన్ని కూడా బ్యాకింగ్ డౌన్ చేయవచ్చు). మిగిలిన 49,728 మెగావాట్ల విద్యుత్ మొత్తం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీనే (పునరుత్పాదక ఇంధనం). టీజీ జెన్‌కోలో ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి వ్యవస్థాపిత సామర్థ్యం 4,042.5 మెగావాట్లు. అలాగే టీజీ జెన్‌కో ఆధీనంలో ఉన్న జలవిద్యుదుత్పత్తి వ్యవస్థాపిత సామర్థ్యం 2,441.8 మెగావాట్లు ఉంది. ఒక్క మెగావాట్ సోలార్ విద్యుదుత్పత్తి ఉంది. మొత్తంగా టీజీజెన్‌కో వ్యవస్థాపిత సామర్థ్యం 6,785.3 మెగావాట్లు మాత్రమే. 2034-35 నాటికి మరో పదివేల మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి సామర్థ్యం పెంచుతామని పాలసీలో పేర్కొన్నారు. అయితే ఈ పెంపుదల ప్రభుత్వరంగంలోనా...లేక ప్రయివేటులోనా....అనే స్పష్టత ఇవ్వలేదు. ఈ పాలసీ ప్రకారం 2034-35 నాటికి ప్రయివేటురంగంలో దాదాపు 50వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్రయివేటు, కార్పొరేట్ సంస్థల చేతికి వెళ్తుంది. ప్రభుత్వ విద్యుత్ సంస్థలు నామమాత్రంగా మిగులుతాయి. ఇప్పుడున్న సిస్టంను ముట్టుకోకుండానే, పూర్తి విద్యుత్‌రంగాన్ని ప్రయివేటుపరం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేస్తున్న ఎత్తుగడగా ఇది కనిపిస్తున్నది. పునరుత్పాదక ఇంధనంలో ఎక్కడా ప్రభుత్వరంగం షేర్ లేదు. జెన్‌కో ఆధ్వర్యంలో ఉన్న జలవిద్యుదుత్పత్తి వ్యవస్థాపిత సామర్థ్యం 2034-35 నాటికి కూడా అదే 2,441.8 మెగావాట్లుగానే ఉంటుంది. అత్యధికంగా ప్రయివేటు, కార్పొరేట్‌రంగంలో సోలార్ విద్యుదుత్పత్తిని ప్రోత్సహిస్తారు. 2034-35 నాటికి సోలార్ వాటా 26,374 మెగావాట్లుగా ఉంటుందని అంచనా వేశారు. అంతమొత్తంలో సోలార్ విద్యుదుత్పత్తి చేపట్టాలంటే కనీసం లక్ష ఎకరాలకు పైగా భూమి అవసరం అవుతుంది. క్లీన్ అండ్ గ్రీన్ పాలసీలో ప్రభుత్వం చెప్పిన లెక్క ప్రకారం ఒక మెగావాట్ సోలార్ విద్యుదుత్పత్తికి 4 ఎకరాల భూమి అవసరం. దీనికోసం ప్రభుత్వ భూముల్ని మార్కెట్ ధరలో 10శాతం చెల్లిస్తే 45 ఏండ్లపాటు ఆయా కంపెనీలు, సంస్థలకు లీజుకు ఇస్తామని పేర్కొన్నారు. ప్రయివేటు భూముల్లో సోలార్ ప్లాంట్లు నెలకొల్పితే, ఆయా సంస్థలకు భారీ ఎత్తున రాయితీలు, అనుమతులు సులభంగా ఇస్తామనీ, ఆయా భూములకు ల్యాండ్ సీలింగ్ యాక్ట్ నుంచి మినహాయిచి, ఆటోమేటిక్‌గా నాన్ అగ్రికల్చర్ ల్యాండ్స్‌గా కన్వర్షన్ చేస్తామని పాలసీలో పేర్కొన్నారు. 45 ఏండ్ల వరకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను డిస్కంలు చేసుకుంటాయని తెలిపారు. ఇలాంటి మినహాయింపులతో రాష్ట్రంలో భారీ ఎత్తున పునరుత్పాదక ఇంధనం వస్తుందని భావిస్తున్నారు. అయితే ఈ పునరుత్పాదనలో ఎక్కడా ప్రభుత్వరంగం వాటా ఎంత అనే అంశాన్ని మాత్రం పాలసీలో ప్రకటించలేదు. అంటే ఈ పాలసీ పూర్తిగా ప్రయివేటుకోసం ఉద్దేశించిందేనని ప్రభుత్వం చెప్పకనే చెప్పేసింది. ఇప్పుడు చెప్పండి. రాష్ట్ర విద్యుత్ అవసరాల్లో మెజారిటీ వాటా ప్రయివేటు, కార్పొరేట్ సంస్థల చేతిలోకి వెళ్లిపోతే, ప్రభుత్వ విద్యుత్ సంస్థల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. విద్యుత్ ఉద్యోగులు కూడా ఆర్టీసీ కార్మికుల తరహాలోనే రోడ్లపైకి వచ్చి, ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తూ, ఆందోళన బాట పట్టాల్సిన అవసరం ఏర్పడుతున్నది.

ఓపెన్ వర్సిటీ విద్యార్థులకూ ఫీజు రీయింబర్స్‌మెంట్

(మొదటిపేజి తరువాయి)

ప్రయత్నిస్తున్నదని చెప్పారు. ఈ విషయంలో కేంద్రం జోక్యాన్ని సహించేది లేదన్నారు. ఇది ముమ్మాటికీ రాజ్యాంగంపై కేంద్ర చేస్తున్న దాడే అని స్పష్టం చేశారు. గతానికి భిన్నంగా ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని ఆయా వర్గాల్లో నిష్ణాతులైన వారిని వైస్ చాన్సలర్లుగా నియమించామని తెలిపారు. సీఎం గ్రాడ్యుయేషన్ స్కీం ద్వారా లక్ష మంది దళిత, పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడాన్ని పరిశీలిస్తామని చెప్పారు. రాష్ట్రంలో మరో పదేండ్లు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందనీ, విద్యా వ్యవస్థను తప్పకుండా ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాల పరిధిలో జరిగే వీసీల నియామకాన్ని కేంద్రం లాగేసుకొని, వాళ్ళే వీసీలను నియమించేలా మార్గదర్శకాలు రూపొందించి డ్రాఫ్ట్‌ను రాష్ట్రాలకు పంపారని వివరించారు. దీన్ని తమ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని స్పష్టంచేశారు. దీనిపై ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం సహా మరికొందరు ముఖ్యమంత్రులతో మాట్లాడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలోని మేధావులు కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించాలని సూచించారు. పద్మ అవార్డుల్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందనీ, గద్దర్, జయధీర్, గోరెటి వెంకన్న, అందెశ్రీ వంటి ప్రముఖుల పేర్లను తెలంగాణ ప్రభుత్వం పంపినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అంబేద్కర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ ఈ ప్రాంగణంలో 30 ఏండ్ల క్రితం అప్పటి సీఎం కోట్ల విజయభాస్కరరెడ్డి అడుగుపెట్టారనీ, ఇప్పుడు అదే హోదాలో రేవంత్‌రెడ్డి వచ్చారని చెప్పారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కార్యకలాపాలను వివరించారు. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేదల పక్షాన పనిచేస్తుందనీ, విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతికుమారి, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ పీ బాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి పాల్గొన్నారు.

'ఘణ'తంత్రం

(మొదటిపేజి తరువాయి)

గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో దేశం తన శక్తిని, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించింది.

ప్రధాన ఆకర్షణ

ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇండోనేషియాకు చెందిన 352 మంది సభ్యుల కవాతు, బ్యాండ్ బృందం కూడా పరేడ్‌లో పాల్గొంది. శకటాల ఇతివృత్తం 'స్వర్ణ భారతదేశం: వారసత్వం, అభివృద్ధి. ఈ పరేడ్‌లో మొత్తం 31 శకటాలు, 18 మార్చింగ్ కంటింజెంట్లు, 15 బ్యాండ్లు పాల్గొన్నాయి. అదనంగా దాదాపు 5 వేల మంది కళాకారులు 45 నృత్యరీతులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఇండోనేషియాకు చెందిన 152 మంది సాయుధ దళాల సభ్యులు ఈ ప్రత్యేక కవాతులో పాల్గొన్నారు.



కూటి కోసం వలసొచ్చి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పొట్టకూటి కోసం వలసొచ్చి పల్లె పల్లె తిరుగుతూ జీవనం సాగిస్తున్న కూలీలు ఆటోలో వెళ్తుండగా ఇనుప స్తంభాల లోడుతో వచ్చిన లారీ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు కూలీలు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన వరంగల్ జిల్లా మామునూరు ప్రధాన రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జిల్లా లలితా నగర్‌లోని పోలార్‌రోడ్డులో ఉండే సంతోష్ చౌహాన్ కుటుంబం పొట్టకూటి కోసం వరంగల్ గవిచర్ల క్రాస్ రోడ్డు వద్ద వచ్చి ఉంటోంది. అక్కడే ఉంటూ పల్లెలు తిరుగుతూ కొద్ది రోజులుంటూ కత్తులు, గొడ్డళ్లు తయారు చేస్తూ జీవనం సాగిస్తోంది. కాగా, ఆదివారం ఉదయం మామునూరు నుంచి ఆటోలో గవిచర్ల క్రాస్ రోడ్డుకు బయలుదేరింది. ఈ క్రమంలో ఖిలా వరంగల్ మండలం మామునూరు వైపుగా ఇనుక స్తంభాల లోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి రెండు ఆటోలను వెనుక నుంచి ఢీకొట్టింది. అనంతరం బోల్తా పడింది. ఈ క్రమంలో లారీలోని ఇనుప విద్యుత్ స్తంభాలు వీరు ప్రయాణిస్తున్న ఆటోపై పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న సంతోష్ (50), అతని కూతురు పూజ (17), చిన్న కుమారుడు కన్నా (7) అక్కడికక్కడే మృతిచెందారు. సంతోష్ భార్య సమత్ (45), పెద్ద కుమారుడు ముఖేష్ తీవ్రంగా గాయపడటంతో వారిని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించి సమత్ మృతి చెందింది. ముఖేష్ చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా ఎస్పీ అంబర్‌ఝా, జిల్లా కలెక్టర్ సత్య శారద, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం పలువురిని కలిచివేసింది.

నల్లగొండ డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌కు అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సకాలంలో స్పందించి సీపీఆర్ చేసిన నల్లగొండ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు. ఆదివారం ఆ జిల్లాలో గణతంత్ర వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో పబ్లిక్ హెల్త్ టెక్నికల్ అసిస్టెంట్ డిప్యూటీ ఇంజనీర్ ఆజం (61 సంవత్సరాలు) అకస్మాత్తుగా కార్డియాక్ స్ట్రోక్‌కు గురయ్యారు. అక్కడే ఉన్న డీఎంహెచ్ఓ వెంటనే స్పందించి సీపీఆర్ చేసి ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సీపీఆర్ నేర్చుకోవడం మంచిదని సూచించారు. కరోనా తర్వాత కాలంలో ఎక్కువ మంది కార్డియాక్ స్ట్రోక్‌కు గురవుతున్నారని చెప్పారు.






బీజేపీ మనుగడ హిందూత్వ.. కార్పొరేట్‌పైనే





(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. పలు దేశాల్లో మితవాద శక్తులు అధికారంలోకి వస్తున్న క్రమంలోనే శ్రీలంకలో అనూర కుమార దిసనాయకే అధికారంలోకి వచ్చారని తెలిపారు. బ్రెజిల్, కొలంబియా, ఈక్వెడార్, మెక్సికోల్లో సైతం వామపక్ష శక్తులు అధికారంలోకి వచ్చాయని గుర్తు చేశారు. ఇదే సమయంలో అమెరికాకు సాగిలబడుతున్న మోడీ ప్రభుత్వ విదేశాంగ విధానం ఆ దేశానికి అనుకూలంగా ఉంటోందని విమర్శించారు.

అంతకుముందుతో పోలిస్తే గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 63 సీట్లు తక్కువగా వచ్చినప్పటికీ మిత్రుల సహకారంతో మోడీ మూడోసారి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని కరత్ ఈ సందర్భంగా వివరించారు. ఆయినప్పటికీ బీజేపీ పరిపాలనలోగానీ, దాని హిందూత్వ ఎజెండాలోగానీ ఎలాంటి మార్పు లేదన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్న ప్రస్తుత తరుణంలో అందులో పేర్కొన్న ప్రజాస్వామ్య, లౌకిక, సమాఖ్య విలువలకు మోడీ సర్కారు తిలోదకాలిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ, అధికార యంత్రాంగాలను ఇందుకోసం పూర్తిగా వినియోగించు కుంటోందని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లవ్ జిహాద్, ఘర్ వాపసీ లాంటి నినాదాలను మైనారిటీలపై ప్రయోగిస్తోందని తెలిపారు. దేశ సంపదలో 20 శాతాన్ని అంబానీ, అదానీ, మిట్టల్ లాంటి ఐదు సంస్థలే కొల్లగొడుతున్నాయని వాపోయారు. గత మూడేండ్లుగా ఉధృత పోరాటాలు, ఆందోళనల ద్వారా తిప్పికొట్టిన వ్యవసాయ నల్లచట్టాలను 'అగ్రికల్చర్ మార్కెట్ చట్టాల' రూపంలో దొడ్డిదారిన తిరిగి తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూత్వ అజెండాగా పని చేస్తోన్న బీజేపీ సనాతన ధర్మం కోసం పాకులాడుతోందనీ, తద్వారా దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను తీవ్ర వివక్ష, అణచివేతకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీని ఒక సాధారణ బూర్జువా పార్టీగా చూడకూడదనీ, అది ఆరెస్సెస్ వెనకుండి నడిపిస్తోన్న మతోన్మాద పార్టీ అని విశదీకరించారు. అందువల్ల బీజేపీపై ఇటు రాజకీయంగానూ, అటు సామాజికంగానూ, సైద్ధాంతికంగానూ పోరాడాలని కరత్ పిలుపునిచ్చారు. ప్రజల దైనందిన సమస్యలతోపాటు కార్మికులు, కర్షకులకు సంబంధించిన వర్గ సమస్యలపైనా దృష్టి కేంద్రీకరించి ఉద్యమాలకు రూపకల్పన చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.





అమరవీరులకు లాల్‌సలామ్

సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, మల్లుస్వరాజ్యం, కాసాని ఐలయ్య సహా పలువురికి నివాళి

సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి




అమరులకు ప్రకాశ్ కరత్ నివాళి



సంగారెడ్డి నుంచి అచ్చిన ప్రశాంత్

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సీతారాం ఏచూరి నగర్‌లోని మల్లుస్వరాజ్యం ప్రాంగణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నది. సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, సుందరయ్య చిత్రపటాలకు సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాశ్‌కరత్, పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, విజయ రాఘవన్ పూల మాలలేసి నివాళలర్పించారు. రెండు రోజుల క్రితం మరణించిన సీనియర్ నేత కాసాని ఐలయ్య చిత్రపటానికి రాఘవులు తోపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సంతాప తీర్మానాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.జ్యోతి ప్రకటించారు. ఆ పార్టీ రాష్ట్ర మూడో సభ నుంచి ఇప్పటి వరకు మరణించిన ఆ పార్టీ నేతలకు, రాజకీయ నాయ కులకు, ప్రముఖులకు సంతాపం తెలుపుతూ మహాసభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది. కొద్ది నెలల క్రితం మరణించిన పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, కేరళ సీపీఐ(ఎం) రాష్ట్ర మాజీ కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యులు కొడయేరి బాలకృష్ణన్, మాజీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎన్.శంకరయ్యల సేవలను మహాసభ స్మరించుకున్నది.

'జోహార్ అమర వీరులకు జోహార్.. జోహార్.. సాధిస్తాం అమర వీరుల ఆశయాలను సాధిస్తాం.. సాధిస్తాం' అని ప్రతినిధులు నినాదాలు చేశారు. అదే సమయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, కేంద్ర కమిటీ మాజీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం, మాజీ ఎంపీ బాసుదేవ ఆచార్యతోపాటు ఏఎల్.తివారీ, జోసఫ్, శివాజీ పట్నాయక్, జతిన్ సోరెన్, సునీల్ చోప్రా, నారాయణ్ రోహిణి, తెలంగాణకు చెందిన కాసాని ఐలయ్య, పెన్నా అనంతరామ శర్మ, దర్యానాయక్, నాగటి నారాయణ, ఎమ్‌కే.దత్తు, రమణ, దుర్గాదేవి, లక్ష్మీదేవమ్మ, ఆయా జిల్లాలకు చెందిన సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలకు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు మహాసభ సంతాపం తెలిపింది.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, ప్రొఫెసర్ సాయిబాబా, భారతరత్న ఎమ్ఎస్. స్వామినాథన్, ప్రజా గాయకుడు గద్దర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలమల్లేశ్, ప్రజాపంథా నాయకులు డీవీ.కృష్ణ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నేత రాయల చంద్రశేఖర్, ఎంసీపీఐయూ నేత తాండ్రకుమార్, జైనిమల్లయ్య గుప్తా, వేములపల్లి సత్యావతి, ప్రముఖ గాయకులు, సినీ ప్రముఖులు లతామంగేష్కర్, శ్యాంబెనగల్, కృష్ణ, జమున, సత్యనారాయణ తదితరులను, ప్రకృతి విపత్తులు, ప్రజా పోరాటాల్లో మరణించిన అమరులను మహాసభ స్మరించుకుంటూ సంతాపం వెలిబుచ్చింది.

మహాసభల నిర్వహణ కమిటీలివే..

ప్రతినిధుల సభ నిర్వహణ కోసం పలు కమిటీలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అధ్యక్షవర్గంగా జి.నాగయ్య, టి.జ్యోతి, పోతినేని సుదర్శన్‌రావు, జాన్‌వెస్లీ, ఎం.అబ్బాస్ వ్యవహరించ నున్నారు. తీర్మానాల కమిటీలో సభ్యులుగా ఎస్.వీరయ్య, ఎస్వీ.రమ, పాలడుగు భాస్కర్, టి.సాగర్, బి.రవికుమార్, జె.వెంకటేశ్, తుమ్మల వీరారెడ్డి, సాధుల శ్రీనివాస్ ఉన్నారు. అర్హతల కమిటీ సభ్యులుగా పి.ప్రభాకర్, ఎం.శ్రీనివాస్, రవి, ఎ.వెంకటేశ్, నూర్జహాన్, జి.జయరాజ్ వ్యవహరించ నున్నారు. మినిట్స్ కమిటీలో మల్లు లక్ష్మి, ఆర్.అరుణజ్యోతి, టి.స్కైలాబ్‌బాబు, బి.ప్రసాద్, ఏజే.రమేశ్, ఎం.అడివయ్య ఉన్నారు.

ప్రశ్న ఉన్నంత కాలం

కమ్యూనిజం ఉంటుంది

సంగారెడ్డి నుంచి అచ్చిన ప్రశాంత్

భగత్‌సింగ్ ఒక్కరే.. చేగువేరా ఒక్కరే...సమాజంలో తమదైన ముద్ర వేశారనీ, ఒక్క కమ్యూనిస్టు లక్ష మందితో సమానమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రశ్న ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని నొక్కిచెప్పారు. ఆదివారం సంగారెడ్డిలోని సీతారాం ఏచూరి నగర్‌లోని మల్లుస్వరాజ్యం ప్రాంగణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో భాగంగా ప్రతినిధుల సభలో ఆయన సౌహార్ద సందేశాన్ని ఇచ్చారు. దేశంలో అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కమ్యూనిస్టు ఉద్యమం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని ఇజాలు వచ్చినా.. ఎన్ని పార్టీలు వచ్చి పోయినా..ఎప్పటికీ సజీవంగా మిగిలి ఉండే ఏకైక సిద్ధాంతం కమ్యూనిజమే అని నొక్కి చెప్పారు. రోజుకోపార్టీ మారేవాళ్లు కమ్యూనిజాన్ని విమర్శిస్తే బాధపడాల్సిన, ధైర్యం కోల్పోవాల్సిన అవసరం లేదన్నారు. జ్యోతిబసుకు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా తృణప్రాయంగా తిరస్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పటిదాకా ఉన్న ప్రధానులు సుందరయ్య, ఏచూరి, సురవరం సుధాకర్‌రెడ్డి కంటే గొప్పవారా? అని ప్రశ్నించారు. ఇప్పుడు మావోయిస్టులను చంపిస్తున్న అమిత్‌షా..తర్వాత పడేది కమ్యూనిస్టు పార్టీల మీదనే అని చెప్పారు. ప్రశ్నించేవాళ్లను చంపడమే అమిత్‌షా పనా? అని నిలదీశారు. దొంగలు, రౌడీలు, మర్డర్లు చేసిన వారిని హోంమంత్రులుగా, ఆర్థిక అవకతవకలకు పాల్పడేవారిని ఆర్థిక మంత్రిగా, విద్యారంగం ద్వారా ఏవిధంగా దోచుకోవాలో తెలిసిన వారికి విద్యాశాఖ మంత్రిగా, వైద్యం ద్వారా ప్రజలను ఏవిధంగా దోపిడీ చేయాలో తెలిసిన వారిని వైద్య శాఖ మంత్రులుగా నియమిస్తున్న కాలంలో మనం ఉన్నామని ఆందోళన వెలిబుచ్చారు. ప్రజల పక్షాన పోరాడేవాళ్లు, నీతినిజాయితీగా ఉండేవాళ్లు నేడు జైళ్లల్లో ఉంటున్నారని వాపోయారు. జైళ్లల్లో ఉండాల్సిన వారు చట్టసభల్లో అడుగుపెట్టి దేశాన్ని ఏలుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందన్నారు. ఏ పోరాటం తీసుకున్నా ప్రాణాలర్పించే వాళ్లు కమ్యూనిస్టులేనన్నారు. దేశంలో కమ్యూనిస్టులంతా ఒక్కటి కావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. అలాగైతేనే ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలుగుతామని స్పష్టం చేశారు. మన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి జొప్పించేందుకు దేశ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యపోరాటాల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. అంతిమంగా అన్ని ఎర్రజెండా పార్టీలు ఒక్క ఎర్రజెండా పార్టీగా మారాలని కూనంనేని ఆకాంక్షించారు.




కార్మికుల విరాళాలతోనే మహాసభ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పారిశ్రామిక కార్మికులు ఇచ్చిన విరాళాలతోనే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ నిర్వహించడం స్ఫూర్తిదాయకంగా ఉందని ఆహ్వాన కమిటీ చైర్మెన్ చుక్కరాములు చెప్పారు. ఆదివారం సంగారెడ్డిలోని సీతారాం ఏచూరి నగర్‌లో గల మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో జరుగుతున్న ప్రతినిధుల సభలో ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. వర్గ శత్రువుల సహాయం ఏమాత్రం తీసుకోలేదన్నారు. మహాసభల జయప్రదం కోసం రెండు నెలలుగా అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్మిక వర్గం, సీపీఐ(ఎం) నాయకులు, సభ్యులు, ఇతర కార్యకర్తలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజుల ప్రతినిధుల సభ నిర్వహణకు సాండ్విక్, చార్మినార్ వీల్, టీఐడీసీ కంపెనీల కార్మికులు పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. తోషిబా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇతర కంపెనీల కార్మికులు కూడా శక్తిమేరకు సహకారం అందిస్తున్నారని వివరించారు. స్కీం వర్కర్లు, అసంఘటిత కార్మికులు ఇచ్చిన, ఇంటింటి నుంచి సేకరించిన విరాళాలను భవిష్యత్ ఉద్యమానికి వినియోగిస్తామని చెప్పారు. పారిశ్రామిక యూనియన్లు, విద్యార్థి రంగం మీద ప్రణాళికాబద్ధంగా పార్టీ చేసిన ప్రత్యేక కేంద్రీకరణ ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతంలో నాయకత్వం అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కాలంలో ట్రేడ్ యునియన్ చేసిన కృషితో అన్ని మండలాలకు ఉద్యమం విస్తరించిందని చెప్పారు. కార్మికుల సమస్యలతో పాటు మెదక్ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పార్టీ ఆధ్వర్యంలో 43 రోజుల పాటు 1,143 కి.మీ మేర మెతుకుసీమ పోరుబాట పాదయాత్ర జరిగిందనీ, మంజీరా జలాలను మెదక్ జిల్లా సాగు, తాగునీటి అవసరాలకు కేటాయించాలని సింగూరు నుంచి అసెంబ్లీ వరకు....దేవాదుల ఎత్తిపోతల ద్వారా సిద్దిపేట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని తపాస్‌పల్లి నుంచి అసెంబ్లీ వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలు, విజయాల గురించి వివరించారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల కోసం సుదీర్ఘ ఉద్యమాలు నడిపి విజయం సాధించామని తెలిపారు. పారిశ్రామిక కార్మికులకు చారిత్రాత్మక వేతన ఒప్పందాలు సాధించటంలో సీపీఐ(ఎం) చేసిన కృషి కార్మికవర్గంపై మంచి ప్రభావం చూపిందని తెలిపారు. భూ సమస్యలు, నిర్వాసితుల సమస్యలపై మల్లన్న సాగర్ పోరాటం, నిమ్జ్ నిర్వాసితుల పోరాటాలు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రభావం కల్గించాయన్నారు. అంటరానితనం. కుల వివక్ష రూపాలపై సీపీఐ(ఎం) చేసిన ప్రతిఘటన ఉద్యమం దళితుల్లో చైతన్యం నింపిందని వివరించారు.

నిజాం కాలంలో పూర్వపు మెదక్ జిల్లాను పాలించిన రాణి శంకరాంబ కుమారుడైన సంఘం పేరు మీద సంగారెడ్డి ఏర్పడిందని చరిత్రకారులు చెబుతున్నారని చెప్పారు. ఇక్రిశాట్, బీడీఎల్, బీహెచ్‌ఈఎల్, ఓడిఎఫ్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలతో పాటు అనేక ప్రముఖ ప్రయివేటు పరిశ్రమలు సంగారెడ్డి ప్రాంతంలో ఉన్నాయని అన్నారు. పటాన్‌చెరు, బొల్లారం, గుమ్మడిదల, బొంతపల్లి, రామచంద్రాపురం, జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లో దేశంలో అన్ని ప్రాంతాలకు చెందిన కార్మికులు పని చేస్తున్నారనీ, అందుకే ఈ ప్రాంతం మినీ ఇండియాగా పేరుగాంచిందని వివరించారు.

ఈ ప్రాంతంలో 1710 పరిశ్రమల్లో లక్షా 80వేల మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని చెప్పారు. అత్యధిక కంపెనీల్లో వలస కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని తెలిపారు.

సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట పట్టణంలో 1922లో మాడపాటి హనుమంతరావు నేతృత్వంలో గ్రంథాలయ ఉద్యమం ప్రారంభమైందని చుక్క రాములు చెప్పారు. ఈ స్ఫూర్తితోనే ఆంధ్ర మహాసభ ఏర్పడిందనీ, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఆంధ్ర మహాసభ చేసిన పోరాటాలు ప్రేరణగా నిలిచాయని వివరించారు. 1945 కంటే ముందే జోగిపేట ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ శాఖ ఏర్పడిందని అన్నారు. పార్టీ దళాలు, పుచ్చలపల్లి సుందరయ్యతో కలిసి కేవల్ కిషన్ మెదక్ ప్రాంతంలో ఉద్యమాలు నిర్మించాయని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1952లోనే పీడీఎఫ్ అభ్యర్థులు విజయం సాధించారని గుర్తు చేశారు.

ఈ మహాసభల స్ఫూర్తితో రాష్ట్రంలో భవిష్యత్ ఉద్యమాలకు పునరంకితమవ్వాలనీ, వామపక్ష ప్రజాస్వామిక ఉద్యమ శక్తులు బలోపేతం కావడానికి అవసరమైన ప్రాతిపదిక ఏర్పడుతుందని చుక్కరాములు ఆకాంక్షించారు.

అరుణపతాకమా.. రెడ్ సెల్యూట్

సంగారెడ్డి నుంచి అచ్చిన ప్రశాంత్

సంగారెడ్డిలోని సీతారాం ఏచూరినగర్‌లో సీపీఐ(ఎం) నాలుగో రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచికగా ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు అరుణపతాకాన్ని ఆవిష్క రించారు. అనంతరం మోహన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులు 'ఓ అరుణ పతాకమా.. మా ఆశయాల నవ చేతనమా.. రెడ్ సెల్యూట్..రెడ్ సెల్యూట్..లాల్ సలాం..లాల్ సలాం' పాటకు శాస్త్రీయ నత్యాన్ని ప్రదర్శించారు. వారి ప్రదర్శన ఆసాంతం ఆకట్టు కున్నది. అనంతరం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ. రాఘవులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా అమరవీరుల స్థూపానికి సీపీఐ(ఎం) కో ఆర్డినేటర్, పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్, బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు కే.హేమలత, అరుణ్ కుమార్, పుణ్యవతి, జి.నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, టి.సాగర్, డీజీ నర్సింహారావు, జాన్‌వెస్లీ, జ్యోతి, చుక్క రాములు, మల్లు లక్ష్మి, పాలడుగు భాస్కర్, పి.ప్రభాకర్, అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు, మహాసభల ప్రతినిధులు నివాళులు అర్పించారు.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886